ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 24 పేజీలు: 10+4 వెల: 6.50


**మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జన్నత్ హుస్సేన్ కన్నుమూత** 2లో

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత కారు ప్రమాదంలో మృతి**








శుక్రవారం ఉద్యోగ సంఘాలతో చర్చల్లో పాల్గొన్న మంత్రి బొత్స,సజ్జల,జవహర్‌రెడ్డి

# ఉద్యోగులకు మార్చి నాటికి ఐఆర్ కాదు..పిఆర్సీ ఇస్తాం

## బకాయిలన్నీ చెల్లిస్తాం: ప్రభుత్వం

### సమస్యలపై ఆందోళనలు కొనసాగుతాయన్న ఉద్యోగుల నేతలు

**విజయవాడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రభుత్వం బాధ్యతగా చేపడుతుందని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు. ఉద్యోగులకు ప్రభుత్వం మధ్యంతర భృతి ఇవ్వడం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు. పీఆర్సీనే మార్చినాటికి ఇస్తామన్నారు.గతంలో కరోనా కారణంగానే పీఆర్సీ ప్రకటించలేక పోయామన్నారు. అందుకే ఐఆర్ >>2

## సిఎం జగన్ ప్రాణాలకు ముప్పు: ఇంటెలిజెన్స్ నివేదిక 2లో

# పేదలకు పక్కా ఇళ్లలో ఏపి అగ్రస్థానం

### చంద్రబాబుకు మద్దతిచ్చేది నాన్‌రెసిడెంట్లు మాత్రమే

### కుప్పంలో బైబై బాబు అంటున్నారు

### పేదలకు పట్టాలివ్వకుండా చంద్రబాబు 1191 కేసులు వేశారు





శుక్రవారం ఒంగోలులో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్, సభకు హాజరైన అశేష జనవాహిని

## ఒంగోలు సభలో సిఎం జగన్

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎన్నికలు జరుగుతున్న ఈ సంగ్రామంలో మనం సిద్ధం అంటుంటే మరోవంక చంద్రబాబు భార్య మా ఆయన సిద్ధంగా లేరు అంటుంది. ఏకంగా కుప్పంలోకి వెళ్లి ఆమె బైబై బాబు అంటూ పంచ్ డైలాగ్‌లు వస్తున్నాయని, ఇలాంటి చంద్రబాబును ఎవరు సమర్థిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నవరత్నాలు– పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ప్రకాశంజిల్లా ఒంగోలు నగరంలోని ఎన్. అగ్రహారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జరిగిన ఇళ్లస్థలాల భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బాబును ఏనాడు లేనివారు, రాష్ట్రానికి రాని వారు, వారి సొంత ఊరు తెలియని వారు, వారికి ఇక్కడ ఓటే లేనివారు మాత్రమే నాన్ రెసిడెన్స్ మాత్రమే చంద్రబాబును సమర్థిస్తున్నారని అన్నారు. నాకు నాన్ రెసిడెన్స్ మద్దతు లేదు. పచ్చ మీడియా మద్దతు లేదు. దత్తపుత్రుడి మద్దతు నాకు లేదు. మీకు, మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే మాత్రం మీ బిడ్డకు మీరే తోడుగా నిలవాలని ఆయన కోరారు. తాను పైనున్న దేవుడిని నమ్మాను, ప్రజలను నమ్మాను అని అన్నారు. మనం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అడుగులు ముందుకు వేస్తే వీలు లేదన్న అక్కసుతో చంద్రబాబు వేయించిన కేసులు ఎన్నో తెలుసా అని ప్రశ్నించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 1191 కేసులు ఈ తెలుగుదేశం దుర్మార్గులు వేశారని అన్నారు. కేవలం మీ బిడ్డ నా అక్కచెల్లెమ్మలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇవ్వకూడదనే దుర్బిద్ధితో కేసులు వేశారని ఆయన పేర్కొన్నారు. ఇవ్వన్ని చూసినప్పుడు అర్థమైంది ఏమిటో తెలుసా.. పేదలకు కన్నీరు ఉండాలని బాబు పన్నిన కుట్ర అని బాబు సృష్టించిన న్యాయపరమైన అడ్డంకులు ఒక్కొక్కటిగా దాటుకుంటూ నేడు ఒంగోలులో 21వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వేల 840 ఇళ్ల స్థలాల రిజిస్టర్డ్ కన్వెన్షన్ డిడ్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. చరిత్రలో తొలిసారి పేదలకు ఇంటి స్థలాలు, రిజిస్టర్డ్ కన్వెన్స్ డిడ్స్ అందజేయడం ఇదే మొదటి సారి అన్నారు. 14ఏళ్ల చంద్రబాబు పరిపాలన చేశారు. మూడు సార్లు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నారు.మీ పేరు చెప్తే రైతుల >>2







శుక్రవారం ఒంగోలు సభలో భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న సీఎం జగన్

# ఎపి అగ్రస్థానం

>> కు గుర్తుకొచ్చే ఒకటైనా పథకం ఉందా, మీ పేరు చెప్తే అక్కచెల్లెమ్మలకు గుర్తుకు వచ్చే పథకం కనీసం ఒకటంటే ఒకటైనా ఉందా, మీ పేరు చెప్తే విద్యార్థులకు గుర్తు వచ్చే పథకం ఏదైనా ఉందా, మీ పేరు చెప్తే కనీసం అవ్వాతాతలకైనా కూడా మమ్మల్ని బాగా చూసుకున్నారు, మా పింఛన్ మా ఇంటికే పంపుతున్నారు అన్న పరిస్థితి ఏనాడైనా ఉందా అని సీఎం జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పలానా మంచి చేశాడని చెప్పుకునేందుకు ఒకటంటే ఒక్క పథకం కూడా గుర్తుకు రాదు. చంద్రబాబు పేరు చెప్తే ఏ ఒక్క గ్రామంలోనైనా ఏర్పాటు చేసిన పరిపాలన వ్యవస్థ ఒకటైనా కనిపిస్తుందా అని నిలదీశారు. బాగుపడిన స్కూళ్లు, ఆసుపత్రులు, ఏ గ్రామంలోనైనా ఉన్నాయా కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామంలోనైనా సరే మా మార్పు ఉందా చంద్రబాబు పదవికాలను పక్కన పెడితే, చంద్రబాబు పేరు చెబితే సామాజిక న్యాయం ఏ ఒక్కరికైనా గుర్తు వస్తుందా, మేనిఫెస్టోకు రంగులు పూసి ప్రతి సామాజిక వర్గాన్ని మోసం చేయడం చంద్రబాబు ఆనవాయితీగా పెట్టుకున్నాడన్నారు. చంద్రబాబు కనీసం పది శాతం హామీలు అమలు చేశారా.. బంగారు కడియం ఇస్తానంటూ ఊబిలోకి దింపి మనుషులను తిన్న పులి మాదిరిగా మరోసారి ఎర వేస్తున్నాడని అన్నారు. అణగారిన వర్గాలను ఆప్యాయంగా హక్కున చేర్చుకుని నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు, నా నిరుపేద వర్గాలు అంటూ చరిత్రలో చూడని విధంగా నామినేషన్ పనులు కాంట్రాక్టర్లు 50శాతం చట్టం చేసి మరీ ఇస్తుంది ఎవరంటే మీ జగన్ అని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి. మీ జగన్ బటన్ నొక్కి నేరుగా ఖాతాల్లో జమ చేసిన రూ.2 కోట్ల 55 లక్షలు 75శాతం నా అని అప్యాయంగా పిలుచుకునే వర్గాలకు ఇచ్చానని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో 4లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే ఈ 58 నెలల పాలనలోనే 2.18 లక్షల ఉద్యోగాలు కొత్తగా ఇచ్చామన్నారు. ఆ ఉద్యోగాల్లో 80శాతం నా ఎస్సీ, ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు, నా నిరుపేద వర్గాలకే దక్కాయని అన్నారు. ఇంతటి సామాజిక న్యాయం మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తరువాతనే కనిపిస్తుంది. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు రాజ్యాధికారంలో సింహభాగం వాటా దక్కింది మీ జగనన్న వచ్చాకే. చంద్రబాబును ఒకేయొకు అంటే సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా ఒకేయేమనేని అన్నారు. దేశ చరిత్రలోనే 31లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. గతంలో పెత్తందారులకు మాత్రమే నామినేటెడ్ పదవులు ఉండేవని, మన ప్రభుత్వంలో బలహీన వర్గాలకు పదవులు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీలు పోతుల సునీత, తూమాటి మాధవరావు, తలశీల రఘురాం, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, చీరాల, మార్కాపురం, కనిగిరి, సంతనూతలపాడు, గిద్దలూరు శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, కే.నాగార్జునరెడ్డి, మధుసూదన్‌యాదవ్, సుధాకర్‌బాబు, అన్నా రాంబాబు, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ లక్ష్మీ, రాష్ట్ర హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఇతర అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఐఆర్ కాదు..పిఆర్సీ ఇస్తాం

>> ఇచ్చామన్నారు.ఆ సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు సహకారం మరువలేనిదన్నారు.ఉద్యోగుల బకాయిలన్నీ చెల్లిస్తామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన డిమాండ్లు ఇతర సర్వీసు అంశాలపై చర్చించేందుకు శుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ డిమాండ్లతో పాటు, నూతన పీఆర్సీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి, ఆర్థిక శాఖ అధికారి చైతన్య, సర్వీసెస్ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా ఉద్యోగ సంఘాల నుండి ఏపిఎన్జీఓ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.వెంకట్రామిరెడ్డి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఏపీజేఏసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. సూర్యనారాయణ, ఏపీఎన్జీఓ అధ్యక్షులు శ్రీనివాస్, పీఆర్టీయు అధ్యక్షులు ఎం. కృష్ణయ్య, యూటీఎఫ్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ అధ్యక్షులు ఎస్. హృదయరాజు, ఏపీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎస్.బాలాజీ, ఏపీ ప్రభుత్వ డ్రైవర్ల సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్, ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, మల్లేశ్వరరావు, ఏపీ వెటర్నరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాఘవరావు తదితర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు తమ వాదనను స్పష్టంగా ప్రభుత్వానికి వివరించారు. తమ డిమాండ్లలో ఏదీ అంగీకారం కాదన్నారు. తాము నిబంధనలను అనుసరించి,హక్కులను బట్టి మాత్రమే ప్రభుత్వాన్ని డిమాండ్లు చేస్తున్నామన్నారు.గతంలో ఏ ప్రభుత్వంతో లేనంత సానుకూలతతో ప్రస్తుత ప్రభుత్వంతో వ్యవహరిస్తూ వచ్చామని తెలిపారు. సంక్లిష్ట పరిస్థితుల్లో సైతం ఉద్యోగులంతా ప్రభుత్వానికి సహకరించిన విషయం గమనించాలన్నారు.ఉద్యోగుల ఆందోళనలకు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వారితో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం మరిచిపోదన్నారు.అన్నింటిని పరిష్కరిస్తామన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై తాము సానుకూలతతో వ్యవహరిస్తున్నందున కార్యాచరణను నిలిపివేయాలని కోరారు.ఈ నెల 27న చలో విజయవాడను ఆపివేయాలని కోరారు.ప్రభుత్వం తమ ఉంచిన ప్రతిపాదనలపై ఉద్యోగులతో ఆలోచించి చెబుతామని ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ విషయంలో మరో సారి చర్చించాలని ఉభయ వర్గాలు నిర్ణయించడంతో నేటి చర్చలు ముగిసాయి.అనంతరం మీడియాతో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరిస్తామని జీవోలు జారీ చేస్తామన్నారు.

**ప్రభుత్వం జారీ చేసే జీవోలను బట్టి ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణ కొనసాగుతుంది.ఆందోళనలు విరమించం :** పీఆర్సీతో పాటు ఇతర డిమాండ్లపై ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల చర్చలు కొనసాగుతూనే ఉంటాయని ఏపీ ఎన్జీవోల నాయకుడు బండి శ్రీనివాసరావు స్పష్టం చేసారు.నేటి చర్చలో 30శాతం ఐఆర్ ప్రకటించమని ప్రభుత్వాన్ని అడిగామన్నారు.అయితే పీఆర్సీనే ఇస్తామని మంత్రులు చెప్పారన్నారు.40 డిమాండ్లు ప్రభుత్వం ముందు పెట్టామన్నారు.తమ డిమాండ్లు అధిక శాతం పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పిందన్నారు.అంతవరకు సంతోషమైనప్పటికి జీవోలు విడుదలయితేనే తాము ఉద్యమ కార్యాచరణపై తమ నిర్ణయం ఉంటుందన్నారు.ఇప్పటికే చేస్తున్న దశల వారి ఆందోళన కొనసాగుతుందన్నారు.ఈ నెల 27వతేదీన తలపెట్టిన చలో విజయవాడలో ప్రస్తుతానికి వెనక్కితగ్గే నిర్ణయం తీసుకోలేదన్నారు.

# మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జన్నత్ హుస్సేన్ కన్నుమూత



జన్నత్ హుస్సేన్(ఫైల్)

**సూళ్లూరుపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ గా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ శుక్రవారం తెల్లవారుజామున స్వగృహంలో కన్నుమూశారు. 1977 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన జన్నత్ హుస్సేన్ ఆంధ్ర రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేసి మెరుగైన పనితీరును కనబరిచారు. 1985-87 సంవత్సరాల్లో నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసి జిల్లా ప్రజల మన్ననలు పొందారు. ఆయన గుర్తుగా నెల్లూరులో జన్నత్ హుస్సేన్ నగర్‌ను ఏర్పాటు చేసి ఇప్పటికీ ఆయన పేరును స్మరించుకుంటున్నారు. పేదల పక్షపాతిగా జన్నత్ హుస్సేన్ పేరొందారు. మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిల హయాంలో వారి వద్ద ప్రిన్సిపల్ సెక్రటరీగా జన్నత్ హుస్సేన్ పనిచేశారు. రాష్ట్రంలో పేద ప్రజలకు అప్పటి ముఖ్యమంత్రులు ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాల్లో జన్నత్ హుస్సేన్ పాత్ర ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్ధనగర్‌లో జన్మించిన జన్నత్ హుస్సేన్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఐఎఎస్ అధికారిగా పదవీ విరమణ చేసిన అనంతరం ఆయన గత కొన్నేళ్లుగా అల్జీమర్ వ్యాధితో బాధపడుతున్నారు. సూళ్లూరుపేటలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటూ కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడవడంతో ఆయన పార్ధి వదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. జన్నత్ హుస్సేన్ పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## టెట్ ,డీఎస్సీ పరీక్ష షెడ్యూల్ మార్పుపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** టెట్,డీఎస్సీ పరీక్షల మధ్య సమయం ఉండేలా చూడాలన్న పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది.షెడ్యూల్ మార్చాలంటూ పిటిషనర్లు తమ న్యాయవాదులు చేసిన వాదనపై ఏపీ హైకోర్టు స్పందించలేదు. టెట్ ,డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ మార్పుపై స్టేకు హైకోర్టు నిరాకరించింది,,ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తుది విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.పరీక్షల మధ్య సమయం ఉండేలా ఆదేశించాలని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ వేసారు.దీనిపై విచారించిన హైకోర్టు షెడ్యూల్ మార్పులు చేసే ఆలోచన ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది,ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వం నుంచి తీసుకుని ఇస్తామని హైకోర్టుకు తెలిపారు.అయితే వివరాలు వెంటనే ఇవ్వాలని ఆదేశించాలని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.ఈ దశలో ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యర్ధనపై ఈ కేసు విచారణకు సంబంధించి పలు అంశాలపై వివరణకు అవకాశం కల్పించింది. కౌంటరు దాఖలు చేయాలని సూచించింది. కేసు విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.



ప్రమాదంలో నుజ్జునజ్జయిన కారు, మృతి చెందిన లాస్యనందిత (ఫైల్)

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత కారు ప్రమాదంలో మృతి

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బీఆర్ఎస్ పార్టీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం రోజు తెల్లవారుజామున సదాశివపేట నుండి పటాన్‌చెరు ప్రమాణిస్తున్న ఆమె కారు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ దగ్గర ఓటర్ రింగ్‌రోడ్డుపై కారు అదుపుతప్పి రేయిలింగ్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఎమ్మెల్యే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఓఆర్ఆర్ సిబ్బంది ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి, ఎమ్మెల్యే మృతదేహాన్ని పటాన్‌చెరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా ఆమె కారు డ్రైవర్ ఆకాష్‌కు తీవ్ర గాయాలు అవ్వడంతో మియాపూర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి హరీష్‌రావు, కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి హుటాహుటిన పటాన్‌చెరు ప్రవేటు హాస్పిటల్‌కు చేరుకొని ఎమ్మెల్యే మృతదేహాన్ని సందర్శించి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు దగ్గర ఉండి ఎమ్మెల్యే మృతదేహాన్ని అంబులెన్స్‌లో చేర్చి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరిగింది.అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

**నిర్లక్ష్యమే కారణం..సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ సంజీవరావు:** నిర్లక్ష్యం కారణంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి కారణమని సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ సంజీవరావు తెలిపారు. పటాన్‌చెరు రామేశ్వరంబండ శివారు ఎల్లంకి కాలేజ్ ఎదురుగా రింగ్‌రోడ్ రహదారిపై జరిగిన ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత వాహనం ముందు వెళ్తున్న వేరే వాహనాన్ని ఢీ కొట్టినట్లుగా ఉందని ఆయన తెలిపారు. దుర్గా పూజల కోసం వెళ్లిన పాపని దిగబెట్టి తిరిగి అల్పాహారం కోసం వెళ్తుండగా ఈ సంఘటన జరిగిందని, సీట్ బెల్ట్ కూడా పెట్టుకున్నట్టే ఉందని డిఎస్పీ తెలిపారు. ఈ ఘటన అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాలు, కాంగ్రెస్ పొత్తు

## విజయవాడలో షర్మిల, వామపక్షాల నాయకులతో భేటీ



**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వామపక్షాలు కాంగ్రెస్ పొత్తులో ముందుకు సాగనున్నాయి.ఆ దిశలో శుక్రవారం స్థానిక ఆంధ్రరత్నభవనంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్,సీపీఎం,సీపీఐ సంయుక్త సమావేశంలో చర్చించారు.త్వరలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యచరణను ప్రకటించాలని ఈ మూడు పార్టీల నాయకులు నిర్ణయించారు.ఈ బేటీ అనంతరంవ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ సీఎం జగన్ తన అనాలోచిత విధానాలతో మనకు రాజధాని లేకుండా చేసారన్నారు. ఉమ్మడిగా ప్రజా పోరాటాలు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం అన్నారు.తాము ప్రత్యేక హోదా తెస్తామన్నారు. అధికారం ఇవ్వండని జగన్ అన్నారు. భారతీయ జనతాపార్టీ మెడలు వంచుతామన్న సీఎం జగన్ ఒక్క పోరాటం కుడా చేయలేదన్నారు. హోదా ఇవ్వకపోవడం వల్లే ఏపీ పరిశ్రమలు రావడం లేదన్నారు. హోదా తెస్తాం అధికారం ఇవ్వండని జగన్ అన్నారు. ఏపీకి హోదా తేవడంలో జగన్ విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే ఏపీకి ఎప్పుడో ప్రత్యేక హోదా వచ్చేదన్నారు.వైసీపీ, టీడీపీలు రెండు బిజెపికి బానిసలు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర హక్కుల కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్ అన్నారు.ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తుపెట్టుకున్నామన్నారు. మేమంతా కలిసికట్టుగా పోరాడే అంశంపై చర్చలు చేసామన్నారు.రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించుతామన్నారు.అనంతపురం సభకు సీపీఐ.సీపీఎంనుల ఆహ్వానించినట్లు తెలిపారు.ఎన్నికల్లో సీట్లుపై చర్చలు జరుగుతున్నాయన్నారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు.బిజెపి,వైసిపి,టిడిపి మీదనే మా పోరాటం అన్నారు.సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ మతతత్వ రాజకీయంతో బిజెపి అధికారంలోకి రావాలని చూస్తోందన్నారు. వాళ్ళు మళ్ళీవస్తే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మారుస్తారన్నారు. చంద్రబాబు, పవన్, జగన్‌కు నైతిక విలువలు లేవన్నారు. బిజెపికి గులాం చేస్తున్నాయన్నారు.సిపిఎం నాయకులు అబ్దుల గఫూర్, వై,వెంకటేశ్వరరావు,సిపిఐ నాయకులు అక్కినేని వనజ, జల్లి విల్సన్, ఎం.నాగేశ్వరరావు, కాంగ్రెస్‌నాయకులు గిడుగు రుద్రరాజు, జెడీశీలం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎపి కేడర్‌కు ముగ్గురు ఐపిఎస్ అధికారులు

**విజయవావ,ఫి బ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు ముగ్గురు ఐపీఎస్ అధికారులను కేంద్ర హోంమంత్రిత్వశాఖ కేటాయించింది.ఆ మేరకు గెజిట్‌ను నోటిఫికేషన్ జారీ చేసింది.2022 బ్యాచ్‌కు చెందిన బొడ్డు హేమంత్( ఆంధ్రప్రదేశ్), ఆర్,సుష్మిత (తమిళనాడు), ఉమేష్‌మీనా(రాజస్థాన్)లను రాష్ట్రానికి కేటాయించారు.ఇందుకు పంబంధించి కేంద్ర హోం మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అంశాన్ని రాష్ట్ర గెజిట్‌లో ప్రచురిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న మేరకు బొడ్డు హేమంత్( ఆంధ్రప్రదేశ్), ఆర్,సుష్మిత(తమిళనాడు), ఉమేష్ మీనా(రాజస్థాన్) వారికి విధుల్లో జారీ చేసేందుకు నిర్దేశించిన తేదీ ల్లోపు బాధ్యతలను స్వీకరించాల్సి ఉంటుంది.

## వారం - వర్జ్యం

తేది : 24-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి సా.6.01, మఖ.రా.10.20
వ.ఉ.8.52-10.40
దు.ఉ.6.39-8.14, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.45-8.20
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితులలో సానుకూలమైన మార్పులు గోచరిస్తున్నాయి.

**వృషభం :** ఎవరినీ లెక్క చేయకుండా మొండి వైఖరిని అవలంబిస్తారు. వివాదాలకు దూరంగా ఉంటారు.

**మిథునం :** వ్యాపారస్తుకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. వ్యాపారస్తులకు అనుకూలం.

**కర్కాటకం :** మీకు దక్కిన అధికార పత్రం ద్వారా పరోక్షంగా లాభపడతారు. ప్రయాణ సూచన.

**సింహం :** గృహావసర ఖర్చులు అధికంగా ఉంటాయి. సంఘంలో మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి.

**కన్య :** మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకోవడానికి అధికంగా శ్రమిస్తారు. నూతన వస్తు కొనుగోలు

**తుల :** సనాతన సాంప్రాదాయ విద్యలపైన మక్కువ చూపుతారు. స్వల్ప ధనలాభ సూచన.

**వృశ్చికం :** నిష్కారణమైన అంతరంగిక భయం నుండి బయటపడతారు.

**ధనుస్సు :** ధనాదాయ మార్గాలు కలిసివస్తాయి. వాగ్వివాదాలకు చోటు కల్పించరు. దైవదర్శనం.

**మకరం :** మీ పై వచ్చిన నిందల బరువును దించుకోగలుగుతారు. బహుమతులు అందుకుంటారు.

**కుంభం :** మనస్సును కదిల్చివేసే విధంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**మీనం :** లాభించదు అనుకున్న ప్రతి విషయాన్ని నిర్మొహమాటంగా త్రోసి పుచ్చుతారు. విదేశీయానం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# సిఎం జగన్ ప్రాణాలకు ముప్పు: ఇంటెలిజెన్స్ నివేదిక

## ముఖ్యమంత్రికి అత్యంత భద్రత కల్పించాలని సిఫారసు

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాణాలకు ముప్పు ఉందంటూ ఇంటెలిజెన్స్ డీజీపీ సీఎంవోకు నివేదికను పంపారు.మావోయిస్టులు,ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల నుంచి సీఎం జగన్ ప్రాణాలకు హాని ఉందని ఇంటెలిజన్ వర్గాలు హెచ్చరించారు.ఇప్పటికే సీఎం జగన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిఘా శక్తులు ఈ విషయంలో ఆయన అధికారం చెపట్టినప్పటి నుంచి హెచ్చరికలు జారీ చేస్తున్నాయి.దాంతో ఆయన అత్యంత భద్రత చర్యల నడుమనే బయటకు వస్తున్నారు. ఆయన భద్రతా చర్యలు వద్దనన్నప్పటికి అంతరంగిక శాఖ అందుకు అంగీకరించడం లేదు.ఈ నేపథ్యం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీఎం జగన్‌కు అత్యంత కట్టుదిట్టమైన భద్రత కల్పించాల్సి ఉందని డీజీపీ స్పష్టం చేసారు. మరి కొన్ని వారాల్లో ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొనేందుకు సిద్ధమవుతున్న క్రమంలో ఈ నివేదికకు ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ దశలో సీఎం జగన్ పర్యటనల కోసం రెండు హెలికాప్టర్లను ఏపీ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.ఒక హెలికాప్టర్‌ను విజయవాడలో, మరో హెలికాప్టర్‌ను విశాఖలో అందుబాటులో ఉంచనున్నారు.మెస్సర్స్ గ్లోబర్ వెక్టా సంస్థ ఈ హెలికాప్టర్లను లీజుకు తీసుకోనున్నారు.ఇవి రెండు ఇంజన్లు కలిగిన బెల్ తయారీ హెలికాప్టర్లు. ఒక్కో హెలికాప్టర్‌కు నెలకు రూ.1,91 కోట్లు లీజు రూపేణా చెల్లించనున్నట్లు తెలుస్తోంది. ఇతర ఖర్చులను కుడా ప్రభుత్వమే చెల్లించనుంది.ఈ మేరకు మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం సీఎం జగన్ వినియోగిస్తున్న హెలికాప్టర్ పాతదైపోయిందని ఏపీ ఏవీయేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వెల్లడించింది. ప్రస్తుతం సీఎం జగన్ వినియోగిస్తున్న హెలికాప్టర్ 2010 నుంచి వాడకలో ఉన్నందు దాన్ని మార్చాల్సి ఉందని ఇంటిలిజెన్స్ డీజీపీ నివేదికలో స్పష్టంచేసారు. సీఎంకార్యాలయం సమీపంలో ప్రతికారును,బృందాలను తనిఖీ చేస్తున్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:23/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 522147
2nd Prize Rs.7000/- 50911
3rd Prize Rs.3500/-
24641 36847 49302 60957 74720
88825 91416 96051 96770 98198
4th Prize Rs.200/-
1159 3054 6049 6833 7160 7370 7539
7711 7986 8083
5th Prize Rs.100/-
2239 3698 4088 4602 5984 6613 6683
8081 9556 9879
6th Prize Rs.50/-
0035 1575 2639 4074 6268 7371 9448
0112 1595 2701 4322 6301 7378 9547
0124 1601 3114 4363 6302 7493 9569
0158 1636 3137 4368 6401 7597 9611
0330 1694 3326 4425 6424 7661 9649
0438 1699 3390 4650 6439 7667 9727
0549 1801 3510 4875 6448 7744 9775
0919 1993 3754 5075 6522 7761 9896
0936 2029 3756 5305 6658 8082 9919
1005 2080 3770 5590 6710 8122 9960
1060 2166 3893 5608 6911 8132
1169 2171 3908 5618 6987 8638
1370 2237 3999 5995 7142 8833
1464 2284 4033 6078 7222 8904
1476 2372 4065 6083 7292 9284

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 637411
2nd Prize Rs.7000/- 88795
3rd Prize Rs.3500/-
08456 27311 30981 34273 38938
46282 51858 74286 76953 87238
4th Prize Rs.200/-
1307 2354 2717 3432 5757 6295 6773
7102 8128 8431
5th Prize Rs.100/-
1629 2148 2745 4754 4777 4896 5963
6639 6851 8651
6th Prize Rs.50/-
0046 1436 2983 4207 5434 7252 8908
0260 1549 3006 4311 5538 7409 9072
0375 1612 3170 4354 5624 7667 9126
0424 1653 3412 4432 5734 7763 9129
0581 1709 3413 4493 6274 7889 9142
0670 1893 3458 4574 6389 7910 9206
0806 1912 3639 4677 6395 8165 9269
0809 1931 3690 4714 6537 8193 9311
0831 2125 3706 4821 6584 8258 9442
0848 2202 3721 4856 6675 8527 9725
0874 2315 3846 4930 6733 8546
0891 2382 4026 5217 6797 8601
0906 2557 4065 5373 6826 8614
0983 2851 4076 5402 6987 8842
1032 2942 4194 5432 7074 8906

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:23/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 885316
2nd Prize Rs.7000/- 00544
3rd Prize Rs.3500/-
08256 12244 14300 15821 37863
46162 54005 63123 71878 75771
4th Prize Rs.200/-
2118 2632 2813 3054 6005 7013 7499
7873 8143 9939
5th Prize Rs.100/-
0029 0227 0729 1272 2603 4465 4493
7189 8297 9156
6th Prize Rs.50/-
0172 1881 2960 4419 6692 8190 9325
0202 1952 3031 4442 6726 8213 9388
0253 1964 3088 4464 6751 8363 9430
0298 2009 3147 4572 6765 8431 9507
0407 2047 3383 4887 6789 8496 9543
0435 2052 3389 4915 6960 8531 9705
0450 2212 3398 4967 7093 8594 9755
0894 2394 3405 5384 7116 8684 9821
1292 2449 3420 5419 7336 8793 9824
1300 2485 3693 6028 7354 8812 9912
1351 2670 4101 6106 7559 8814
1542 2739 4186 6120 7561 8829
1729 2808 4298 6166 7583 8901
1841 2866 4307 6510 7922 9172
1879 2922 4413 6611 8109 9283

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 977949
2nd Prize Rs.7000/- 84630
3rd Prize Rs.3500/-
02575 31785 42931 48493 71594
74471 83101 85432 93201 93905
4th Prize Rs.200/-
0948 1224 1407 1669 2558 2990 5581
6920 7023 9323
5th Prize Rs.100/-
2870 2964 3311 3749 5519 7657 8431
8519 9848 9914
6th Prize Rs.50/-
0003 1890 3308 4334 5775 7407 8761
0110 2062 3490 4792 5788 7521 8854
0245 2269 3619 4812 5817 7633 8965
0509 2347 3631 5028 5841 7664 9358
0705 2544 3776 5253 5940 7722 9372
0775 2577 3809 5296 6101 7863 9516
0785 2729 3844 5322 6202 7988 9715
0795 2945 3984 5414 6290 8080 9794
0796 2947 4063 5446 7105 8082 9872
0837 2961 4080 5490 7111 8086 9986
0914 2994 4173 5540 7133 8207
0937 3077 4175 5594 7167 8331
1220 3087 4202 5642 7280 8442
1287 3182 4232 5764 7396 8673
1763 3268 4296 5767 7402 8729

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:23/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 314780
2nd Prize Rs.7000/- 50798
3rd Prize Rs.3500/-
15066 21764 22797 25395 28734
42669 68967 79629 96571 96908
4th Prize Rs.200/-
3060 3168 3466 3991 4103 4255 5549
6315 6934 9339
5th Prize Rs.100/-
0488 0714 2012 3227 5018 5031 5713
6776 6879 7765
6th Prize Rs.50/-
0189 2614 4435 5691 6685 7915 9150
0208 2734 4437 5714 7059 7979 9398
0489 2817 4450 5716 7080 8086 9429
0615 2877 4481 5761 7152 8111 9572
1029 2893 4641 5850 7210 8233 9624
1390 2900 4658 5866 7222 8477 9783
1473 2908 4692 5868 7454 8528 9849
1603 3059 4900 6148 7616 8679 9875
1728 3276 4913 6275 7618 8690 9941
1774 3560 4999 6346 7656 8820 9964
1782 3564 5082 6357 7658 8830
1901 4302 5223 6365 7724 8881
1941 4375 5564 6505 7780 9016
2308 4380 5568 6513 7826 9078
2431 4391 5667 6576 7892 9081

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 153762
2nd Prize Rs.7000/- 38924
3rd Prize Rs.3500/-
09988 10470 16980 24404 32069
34243 46119 52937 84170 85414
4th Prize Rs.200/-
2231 2712 3399 4303 6153 7292 8534
8597 9223 9331
5th Prize Rs.100/-
0503 1755 1772 2523 2578 4916 5558
5810 6891 8707
6th Prize Rs.50/-
0009 1574 2928 5120 6803 8067 9451
0092 1579 3179 5185 6906 8127 9484
0165 1589 3337 5272 7139 8132 9513
0171 1656 3555 5520 7168 8191 9602
0202 1673 3610 5560 7293 8494 9624
0356 1738 3694 5848 7366 8618 9682
0404 2102 3783 5888 7461 8641 9832
0680 2486 4078 5930 7522 8729 9845
0773 2500 4149 5986 7551 8927 9867
0932 2602 4408 6323 7711 8992 9896
0976 2659 4496 6337 7871 9031
1065 2737 4578 6530 7875 9082
1129 2746 4614 6568 7946 9085
1144 2809 4919 6745 7957 9231
1480 2866 5035 6753 7973 9377

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:23/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 271162
2nd Prize Rs.7000/- 51116
3rd Prize Rs.3500/-
05398 12091 20450 31477 32619
33856 63870 77586 79027 94026
4th Prize Rs.200/-
1881 2103 3643 4239 4403 4695 4906
7079 7553 8522
5th Prize Rs.100/-
3966 4974 5165 5834 6468 6575 6623
6961 7421 9035
6th Prize Rs.50/-
0451 1994 3601 5600 6819 7806 9140
0635 2066 3666 5625 6827 7832 9442
0805 2129 3981 5649 6850 7833 9478
1006 2151 4073 5794 6939 8113 9509
1133 2218 4091 5833 6978 8125 9584
1243 2370 4115 5878 7002 8284 9821
1307 2395 4235 6069 7031 8289 9834
1339 2872 4362 6314 7073 8349 9890
1414 2880 4565 6377 7276 8575 9937
1640 3115 4664 6549 7433 8686 9975
1710 3136 4682 6571 7474 8703
1735 3173 4881 6645 7696 8744
1741 3239 4929 6703 7733 8836
1763 3375 5207 6720 7735 8948
1863 3533 5478 6803 7770 9109

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 742737
2nd Prize Rs.7000/- 63464
3rd Prize Rs.3500/-
00922 04595 06704 19055 39424
67659 69404 77119 84619 97000
4th Prize Rs.200/-
0573 0919 3406 3990 4901 5440 6046
7322 8864 9671
5th Prize Rs.100/-
0192 0480 0915 1394 2261 2521 3430
3830 3831 5186
6th Prize Rs.50/-
0109 2089 3326 4770 5663 7691 9316
0142 2113 3328 4776 5730 7752 9349
0265 2207 3370 4839 5768 7797 9470
0437 2274 3454 4939 6237 7813 9612
0512 2753 3547 4948 6552 7872 9706
0563 2763 3556 4992 6628 8006 9791
0630 2781 3628 5052 6698 8157 9814
0680 2904 3725 5118 6771 8421 9927
0856 2922 3977 5120 6920 8598 9942
1103 2956 4002 5140 6930 8763 9998
1499 3032 4082 5209 7033 8852
1558 3053 4095 5264 7188 8915
1613 3092 4249 5269 7324 9174
1787 3127 4548 5439 7596 9290
1841 3284 4688 5450 7598 9305

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:23/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 473819
2nd Prize Rs.7000/- 63464
3rd Prize Rs.3500/-
19032 19087 20578 24354 25304
34455 50873 64913 73841 90383
4th Prize Rs.200/-
0226 1865 2269 4604 5662 6326 6568
7335 9206 9252
5th Prize Rs.100/-
0320 0579 1681 2546 2851 4089 4204
4978 8637 8801
6th Prize Rs.50/-
0006 1656 2752 4366 6094 7981 9232
0119 1858 3192 4393 6126 7992 9283
0218 1927 3265 4606 6268 7997 9369
0463 1928 3403 4865 6595 8164 9414
0467 2006 3469 5178 6670 8203 9445
0562 2105 3525 5242 6733 8280 9480
0616 2115 3551 5470 7121 8431 9677
0859 2159 3626 5481 7170 8481 9740
0885 2166 3820 5504 7213 8524 9752
1133 2227 3827 5558 7238 8616 9979
1140 2302 3946 5599 7353 8778
1332 2410 3964 5748 7503 8958
1400 2504 3978 6015 7508 9200
1401 2545 4115 6019 7873 9209
1598 2618 4116 6080 7889 9223

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 663634
2nd Prize Rs.7000/- 75723
3rd Prize Rs.3500/-
10370 12838 16301 19768 20271
24587 49023 64189 70661 85116
4th Prize Rs.200/-
1187 1353 2542 4205 5015 7640 7747
8107 9803 9921
5th Prize Rs.100/-
0381 3418 3420 3573 4525 5847 5934
5952 8638 9781
6th Prize Rs.50/-
0108 1592 2733 4042 4639 6762 8712
0360 1725 2840 4078 4707 6913 8850
0623 1778 2850 4088 4788 6946 8863
0701 1812 2923 4198 4808 7123 8976
0901 1837 2940 4330 5067 7251 9088
0957 1846 2949 4336 5202 7510 9422
1021 2118 3084 4355 5534 7586 9675
1053 2122 3143 4367 5662 8044 9749
1305 2163 3228 4383 5685 8179 9852
1340 2211 3275 4390 5772 8194 9914
1371 2261 3302 4413 6201 8230
1410 2369 3408 4487 6364 8252
1447 2377 3831 4523 6578 8288
1480 2553 3982 4537 6634 8549
1498 2684 4027 4629 6713 8684

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:23/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 454120
2nd Prize Rs.7000/- 87815
3rd Prize Rs.3500/-
19442 21233 21822 32385 43425
54735 65427 76362 87270 98534
4th Prize Rs.200/-
1009 1117 3652 5079 7776 8186 8608
8802 9314 9998
5th Prize Rs.100/-
0332 2449 4066 4440 5277 5820 7569
8025 8516 9248
6th Prize Rs.50/-
0065 1682 3005 4441 5866 7777 8850
0077 1806 3073 4510 6022 7782 9132
0320 1856 3076 4556 6138 7829 9303
0542 1957 3144 4713 6147 7994 9373
0629 2062 3384 4878 6447 7996 9599
1008 2141 3402 4909 6566 8051 9664
1021 2205 3470 4936 6616 8103 9738
1247 2228 3494 5156 6650 8331 9752
1307 2350 3597 5321 6705 8338 9788
1310 2422 3724 5350 7263 8348 9980
1371 2433 3754 5409 7288 8350
1477 2445 3994 5570 7607 8415
1503 2465 4015 5603 7659 8527
1541 2868 4312 5624 7701 8567
1628 2982 4424 5794 7725 8782

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 564360
2nd Prize Rs.7000/- 29926
3rd Prize Rs.3500/-
18833 29162 31217 31949 42723
53649 64959 75595 86371 97385
4th Prize Rs.200/-
1522 3108 5125 5804 5854 6084 6182
7566 9481 9817
5th Prize Rs.100/-
1847 2772 2910 3615 4092 4993 6162
6587 7394 7843
6th Prize Rs.50/-
0107 1385 3282 4798 6531 7570 9050
0195 1506 3283 4881 6548 7737 9177
0235 1798 3403 4974 6567 7916 9182
0242 1820 3412 4976 6690 8016 9353
0347 1827 3427 5085 6781 8040 9445
0369 2018 3492 5582 6803 8325 9483
0488 2081 3633 5650 6837 8442 9498
0599 2230 3814 5690 6850 8454 9523
0653 2405 3851 5780 6864 8498 9838
0668 2570 4037 5998 6902 8516 9863
0820 2684 4217 6125 7237 8604
0871 2794 4269 6134 7273 8740
1164 2886 4271 6226 7311 8768
1311 3009 4518 6348 7502 8955
1314 3204 4689 6529 7524 8999



## ఇసుక మాఫియాతో కలిసి జగన్‌రెడ్డి రూ.50వేల కోట్లు లూటీ

### రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక తవ్వకాల రీచ్‌ల్లో టిడిపి-జనసేన ఆందోళనలు

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధికారంలోకి రాగానే టిడిపి ఇచ్చిన ఉచిత ఇసుకను రద్దుచేసి ఇసుక మాఫియాతో జగన్‌రెడ్డి అయిదేళ్లలో రూ.50 వేల కోట్లు లూటీ చేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు.. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు నిజమేనని, అక్రమ తవ్వకాల ఫొటోలు, నకిలీ బిల్లు పుస్తకాలు, తదితర ఆధారాలతోసహా కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ (ఎంఒఇఎఫ్), ఎన్జీటి నిర్ధారించాయన్నారు. అయినా జగన్‌రెడ్డి ఇసుక దోపిడీ మాత్రం ఆపటం లేదన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా నేతల కనుసన్నల్లో 500కి పైగా రీచ్‌ల్లో అక్రమంగా ఈసీలు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అక్రమ తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో ఈనెల 24న (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో టిడిపి-జనసేన ఆందోళనలు నిర్వహిస్తాయన్నారు.ఇందులోభాగంగా టిడిపి, జనసేన శ్రేణులు రీచ్ వద్ద నిరసనలు తెలపటంతోపాటు వైకాపా అక్రమ ఇసుక దోపిడీని ఫొటోలు, సెల్ఫీల రూపంలో ప్రజల్లో ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

**- పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్**




హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకున్న విద్యార్థినిలతో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ ఏడాది మార్చి 1న జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న 10,52,221 మంది విద్యార్థులకు హాల్ టిక్కెట్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం గౌరవంగా ఉందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వ్యాఖ్యానించారు.ఇంటర్ విద్యార్థుల హాల్ టిక్కెట్ల డౌన్‌లోడ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న విద్యార్థినిలకు ఆయన ఎన్నో సూచనలు చేసారు. విద్యా సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఈ ఏడాది అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రైవేట్ సంస్థలకు దీటుగా మౌలిక వసతుల పునరుద్ధరణ ప్రక్రియ ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ ఏడాది పరీక్షా కేంద్రాలుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఏర్పాటు చేసిన బెంచ్‌లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, త్రాగునీటి వసతి, టాయిలెట్లు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన, అభివృద్ధిని చూసి ప్రైవేట్ జూనియర్ కాలేజీల నుంచి పరీక్షలు రాసే విద్యార్థులు ఆశ్చర్యపోతారన్నారు. 10,52,221 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకుగాను గత ఏడాది ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కాని 93,875 మంది విద్యార్థులు మళ్ళీ ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరయ్యేలా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రోత్సహించారని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ప్రోత్సహించిన సంబంధిత సిబ్బందికి ప్రవీణ్ ప్రకాష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## కరగపాడులో రెండు మేకలను చంపిన పెద్దపులి

### - భయాందోళనలో గ్రామస్థులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** గోపాలపురం మండలంలో కరగపాడు అటవీ ప్రాంతంలో పెద్దపులి ప్రస్తుతం సంచరిస్తుందని, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, రాజమహేంద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎల్.ధనరాజు తెలిపారు. గురువారం సాయంత్రం మేకలపల్లి గ్రామ సమీపాన ఉందని, అంచనా వేయగా శుక్రవారం ఉదయానికి మఠంగమ్మ మెట్ట, నందిగూడెం గ్రామాల మీదుగా కరకపాడు అటవీ ప్రాంతం చేరిందని తెలిపారు. కరకపాడు గ్రామ పంచాయతీ బుచ్చియపాలెం గ్రామస్థుడు బొమ్మిన బాబురావు రైతుకు చెందిన రెండు మేకలు పెద్దపులి మెడ కొరికి చంపింది అని, వాటిని తినలేదు అని



తెలిపారు. రైతు అక్కడి నుండి పారిపోయాడని తెలిపారు. పులి ఆకలి మీద ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం పెద్ద పులి కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, అతి త్వరలో పాపికొండల అభయారణ్యంలోకి చేరవచ్చునని ఒక అంచనా వేస్తున్నామని తెలిపారు. చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఇంటికే పరిమితమవ్వాలని హెచ్చరికలు జారీ చేశారు. పొగాకు తోటలలో పొగాకు ఆకు కొట్లకు వెళ్ళే వారు అతి జాగ్రత్తగా ఉండాలని, కుదిరితే మానుకోవాలని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలవరం రేంజ్ అధికారి దావీదురాజు, డిప్యూటీ ఆర్ఓ వేణుగోపాల్, ఎఫ్‌బిఓ కార్తిక్, శ్రీను, పోలవరం రేంజ్ సిబ్బంది, వన్యప్రాణి సంరక్షణ సిబ్బంది పాల్గొన్నారు. గమనికగా పులి సంచారంపై వాట్సాప్‌లలో అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల చంద్రబాబు సంతాపం

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సంతాపం తెలిపారు.. ప్రమాద ఘటనలో మరణించిన విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు. తన తండ్రి సాయన్న మరణించిన ఒక ఏడాదిలోనే ఆమె మరణించటం దురదృష్టకరమని పేర్కొనానరు. ఆమె కుటుంబ సభ్యులు తన హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నానని చంద్రబాబు శుక్రవారం

## కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్ చమురును కాపాడాలి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కృష్ణా-గోదావరి బేసిన్‌లో లభ్య మవుతున్న గ్యాస్, చమురు నిక్షేపాలను పరుల పరం కాకుండా రక్షించాలని కోరుతూ కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి సభ్యులు పిసిసి అధ్యక్షులు షర్మిలారెడ్డికి వినతి పత్రం అందచేసారు. సమితి చైర్మన్ డాక్టర్ కొల్లు రాజమోహన్, సభ్యులు అవధానం హరి, పి.వి.యం.రావ్‌లు విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో షర్మిలను కలిసి వినతి పత్రం అందచేసారు. సమస్యను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి పోరాటానికి చమురును ప్రయివేటు పరం కాకుండా కాపాడాలని విజ్ఞప్తి చేసారు.

## ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య నేత ఎర్రన్నాయుడు: చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యనేత యర్రన్నాయుడు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.. బిసిల తరపున , పార్టీ తరపున బలమైన గళమై గర్జించిన ప్రజానాయకుడు అని పేర్కొన్నారు.

శుక్రవారం టిడిపి సీనియర్ నేత యర్రన్నాయుడుజయంతి పురస్కరించుకుని చంద్రబాబు ట్వీట్ చేశారు..

యర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన అద్వితీయమైన ప్రజాసేవలను స్మరించుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చి నివాళులర్పించారు.

## రాష్ట్ర ప్రభుత్వ సమాచార హక్కు కమిషనర్ సీనియర్ మహిళా జర్నలిస్టు షేక్ రెహనాబేగం



**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ సమాచార హక్కు కమిషనర్ సీనియర్ మహిళా జర్నలిస్టు షేక్ రెహనాబేగం నియమితుల య్యారు. ఆ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్‌ఐటి కమీషనర్‌గా నియమితురాలై మొదటి మహిళా జర్నలిస్టు రెహనా. ఆమె పాత్రికేయరాలిగా,రచయిత్రిగా ప్రసిద్ధురాలు.20ఏళ్ళ ఒక న్యూస్ చానల్ రిపోర్టురుగా పనిచేస్తూ గుర్తింపు పొందారు.జర్నలిస్టుగా విధి నిర్వహణలో తన అనుభవాలను వివరిస్తూ రెహనా రచించిన " సరిహద్దులు" రచన మంచి ప్రసిద్ధం.ఆమెతో పాటు ఫిజిషిచన్ డాక్టర్ ఎ,.ఉదయభాస్కర్‌రెడ్డి, ఇండియన్ త్రోబాల్ ఆటగావడు చావలి సునీల్‌ను ప్రభుత్వం నియమించింది.ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక కమిటీలో వీరి ఎన్నిక జరిగింది.వీరి నియామకానికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాజముద్రవేసారు.దాంతో వీరి నియామకానికి సబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.


## తల్లిదండ్రులను కడతేర్చిన కొడుకు

**బొండపల్లి (విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** తల్లిదండ్రులను కొడుకే కడతేర్చిన విషాదకర సంఘటన విజయనగరం జిల్లాలోని బొండపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. డోల రాము, రామలక్ష్మి దంపతులు బొండపల్లి ఎసీ్స కాలనీలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. రాము తన మొదటి భార్య వెళ్ళి పోవంతో రామలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె కూడా ఉంది. మొదటి భార్యకి ఇద్దరు కుమారులు కాగా వారిలో చిన్న వాడైన లక్ష్మణరావు శుక్రవారం ఉదయం మొదటి తండ్రిని కత్తితో పొడిచి చంపే ప్రయత్నం చేస్తుండటంతో రామలక్ష్మి అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో లక్ష్మణరావు తన తండ్రితో పాటు రామలక్ష్మిని కూడా కత్తితో పొడవడంతో ఇరువురూ అక్కడికక్కడే మర ణించారు. పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు దారితీసిన కారణాలు తెలియాల్సింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు : నిత్యఉత్సవాలతో సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు.ఇక ఆలయానికి వచ్చే భక్తులు నిత్యసేవలతో అభిషేకాలతో, అలంకరణలతో మంత్రముగ్ధులౌతున్నారు. ఈ ఏడాది మహాశివరాత్రిని భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది బడ్జెట్‌ను ఖరారు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు.ఈ ఏడాదిబడ్జెట్‌తో సంబంధం లేకుండా పనులు సాగుతున్నట్లు అధికారులే చెబుతున్నారు.

**అమ్మవారికిబంగారు పుష్పాలతో అభిషేకం:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిథుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం



ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించ బడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**ఎనలేని మధురానుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు ఖాతరు చేయని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

**- ఫీజులు కట్టని పిల్లల బట్టలు ఇప్పించి ఎండలో నిలబెట్టిన వైనం**

**విజయవాడ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న పాత్రికేయుల పిల్లలకు 2023-2024 విద్యా సంవత్సరానికి ఫీజులో 50% రాయితో కలిపిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.అన్ని జిల్లా కలెక్టర్లు ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రైవేటు,కార్పొరేట్ స్కూళ్ళకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా ఉన్నాయని, వాటిలో పిల్లల్ని చదివిస్తున్న పేద, మధ్య తరగతికి చెందిన జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, జర్నలిస్టుల ఆర్థికస్థితిని పరిగణనలోకి తీసుకొని వారి పిల్లలకు ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలని ఈ ఉత్తర్వులో స్పష్టంగా ఉంది.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఉత్తర్వులు అన్ని స్కూళ్ళకు జారీ చేసారు. ప్రభుత్వం ఈ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేయడమే కాకుండా పత్రికల్లో ప్రకటనలు జారీ చేసింది ప్రైవేట్, కార్పొరేట్ అన్ని స్కూళ్ళలో కలెక్టర్ ఇచ్చినటువంటి ఉత్తర్వులను కూడా బేఖాతరు చేస్తూ, ఫీజుల్లో 50%రాయితీ ఇవ్వకుండా స్కూలు యాజమాన్యం తప్పుకుంటున్నాయి. కొన్ని స్కూళ్ళు 10శాతం రాయితీ ఇచ్చి 50శాతం ఇచ్చినట్లు తల్లిదండ్రులను డిమాండ్ చేస్తున్నాయి

## అధికార పార్టీ అవినీతికి వ్యతిరేకంగా బిజెపి ప్రజా పోరు యాత్ర

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పోరు కార్యక్రమాన్ని పౌరులు స్వచ్ఛంధంగా పాల్గొని కార్యకర్త జయప్రదం చేయాలని భారతీయ జనతాపార్టీ ఎన్టీఆర్ జిల్లా నేత తొర్లికొండ సీతారామయ్య పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ నేతృత్వంలో నందిగామ నియోజకవర్గంలో ప్రజాపోరు యాత్ర సాగింది.భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌కి గత పది సంవత్సరాల్లో ఏం చేసింది అని వివరిస్తూ ఈ యాత్ర సాగింది.. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలను తన పథకాలుగా వైసీపీ ప్రభుత్వం చెప్పుకుంటూ ప్రజలను పచ్చిగా మోసం చేస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. వైసీపీ చేస్తున్న దురాక్రమాలను ప్రజలకు వివరించడం కోసం ఈ ప్రజా పోరు యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధిఇ శ్రీ కేదార్నాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో రకాల పథకాల ద్వారా కేంద్రం నిధులు వెచ్చించడం జరిగిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియనివ్వకుండా నేటి ప్రభుత్వం తనదంటూ స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేయడం వారికి తగదని అన్నారు. నందిగామ నియోజకవర్గంలో నాలుగు మండలాలు, నందిగామ మున్సిపాలిటీలో సహా వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఇళ్ళు, మంచినీళ్ళు, రైతులకు సబ్సిడీ, పంట రుణాలు, వ్యాపారస్తులకు చిన్న రుణాలు, పెద్ద వ్యాపారస్తులకు ముద్రా రుణాలు, విశ్వకర్మ యోజనలు లాంటి ఎన్నో పథకాల ద్వారా భా.జ.పా ప్రతి గడప తలుపు తట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అర్బన్ హెల్త్ సెంటర్లు కూడా రాష్ట్రంలో పలుచోట ప్రారంభించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇవన్నీ తామే చేసినట్లు వైసీపీ ప్రభుత్వం చెప్పుకోనడం సమంజసం కాదన్నారు.

# తిరుమల సమాచారం

## కల్యాణకట్ట క్షురకులకు వేతనాలు పెంచాలి

**- దశలవారీ ఆందోళనలకు సిద్ధం**





**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పిస్తున్నారని, వీరికి సేవలందిస్తున్న కల్యాణకట్ట పీస్‌రేట్ క్షురకులకు వేతనాలు పెంచాలని కల్యాణకట్ట క్షురకుల యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. చాలాకాలంగా క్షురకుల సమస్యలు పరిష్కారంకాలేదని, దీనికి నిరసనగా వరుసగా మూడురోజులు పలు విధాలుగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు యూనియన్ గౌరవ అధ్యక్షుడు కందారపు మురళి తెలిపారు. దశాబ్ధకాలంగా కల్యాణకట్టలో పనిచేస్తున్న క్షురకులకు వేతనాలు పెంచకుండా టిటిడి యాజమాన్యం ఇబ్బంది పెడుతోందన్నారు. 850మంది పీస్‌రేట్ క్షురకులుగా పనిచేస్తున్నా, 18మందికి మాత్రమే వేతనాలు పెంచారన్నారు. మిగిలిన 800మందికి పైగా క్షురకులు తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నా ,కోర్టుకు వెళ్ళినా పెంచడం లేదన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారన్న కారణంగా కల్యాణకట్టలో యూనియన్ నాయకులు శ్రీహరి, ప్రసాద్‌లను తప్పుడు ఆరోపణలతో తొలగించడం సమంజనం కాదన్నారు. తొలగించిన 9మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నేతలు కోరారు. పీస్‌రేట్ క్షురకుల సమస్యల నిరసనలో భాగంగా నేడు కరపత్రాల ఆవిష్కరణ, రేపు రౌండ్‌టేబుల్ సమావేశం, 26న టిటిడి పరిపాలన భవనం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మురళి తెలిపారు.

## శ్రీవారి సేవలో విద్యాదీశతీర్థస్వామి



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని వ్యాసరాజమఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి దర్శిం చుకున్నారు. శుక్రవారం ఉదయం స్వామి తిరుమలకు చేరుకుని భగవన్నామస్మరణతో వేంకన్నసేవలో పాల్గొన్నారు. ఆలయ మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం వేళ తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశంలో రామరాజ్యం నడుస్తోంది

**- శ్రీవారి అభిషేకసేవలో కేంద్రమంత్రి భగవత్‌కరద్**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో రామరాజ్యం నడుస్తోందని, ఇప్పటికే అయోధ్యలో బాలరాముడి దర్శనానికి భక్తులు భారీగా వెళుతున్నారని కేంద్రమంత్రి భగవత్‌కరద్ తెలిపారు. శుక్రవారం వేకువజామున కుటుంబసభ్యులతో కలసి ఆయన శ్రీవేంకటేశ్వరస్వామిని అభిషేకసేవలో పాల్గొని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలుఅందజేశారు.

## చంద్రబాబు,కాంగ్రెస్ నాటకంలో జగన్‌పై షర్మిల విషం చిమ్ముతోంది

**- వైఎస్సార్ ఎప్పుడో వారిద్దరికీ ఆస్తులు పంచారు :మంత్రి రోజా**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల చంద్రబాబు,కాంగ్రెస్ నాటకంలో పావుగా మారిందని, రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఆమె విషం చిమ్ముతున్నారని రాష్ట్రపర్యాటకశాఖామంత్రి ఆర్‌కె రోజా వ్యాఖ్యానించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన ఇద్దరు పిల్లలు (వైఎస్ జగన్, షర్మిలకు)కు ఎప్పుడో ఆస్తులుపంచారని ఆమె తెలిపారు. పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలకు రాజకీయ అవగాహన లేదని ఎద్దేవా చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు భర్తీచేయని డిఎస్‌సి పోస్టులను జగన్ భర్తీ చేశారని అన్నారు. 6,100పోస్టుల భర్తీకి ఇప్పుడు జగన్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. తెలంగాణా బిడ్డఅని, అక్కడి ప్రజలకు అండగా ఉంటానని, నాలుగున్నరేళ్ళ తరువాత షర్మిల ఆంధ్రకు వచ్చి నానాయాగి చేస్తున్నారని రోజా విమర్శించారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తన ఆస్థిలో అన్నాచెల్లెలు, భార్యలకు ఎంత పంచాడో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇంకా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజలు మంచి తీర్పునివ్వబోతున్నారని ఆమె తెలిపారు. శుక్రవారం తిరుమలకు వచ్చిన మంత్రి రోజా ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'కుల' సర్వేతో బిసిల చిరకాల డిమాండ్ నెరవేరుతుంది

**- తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రభుత్వం త్వరితగతిన విధివిధానాలు ఖరారుచేసి ,"కులసర్వే"ఆరంభించి పూర్తిచేస్తే బలహీనవర్గాలకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని తెలంగాణారాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు వివరించారు. తెలంగాణా ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణన ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కులగణనతో ప్రధానంగా రాష్ట్రంలో బిసిలు చాలా కాలంగా తమ లెక్కలు తీసి ,అందుకు అనుగుణంగా అన్ని రంగాలలో సమాన ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, కుల సర్వే బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. గతంలో తిరుమలకు వచ్చి ఈ కుల సర్వే అంశంపై తాను స్వామివారిని వేడుకున్నానని, ప్రస్తుతం తమ ప్రభుత్వం ఆ దిశగా చర్యలకు ఉపక్రమించడం పట్ల తాను ఆనందంతో తిరిగి స్వామివారి దర్శనానికి వచ్చానన్నారు. చట్టబద్ధమైన బిసికమిషన్ ఛైర్మన్‌గా తాను వ్యవహరిస్తున్న ఈ సందర్భంలో ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ చారిత్రాతక ఘట్టంలో తమ ప్రభుత్వం ఎలాంటి బాధ్యతలు అప్పగించినా అంకితభావంతో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అన్నారు. ప్రభుత్వం కుల సర్వేనిమిత్తమై విధివిధానాలను రూపొందించే ప్రాథమిక పనిలో ఉందని, ఈ ప్రక్రియను ఎలా చేపట్టనుందో ఇంకా స్పష్టత రావలసి వుందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**- మాజీమంత్రి సునీతాలక్ష్మారెడ్డి**



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతి నిధి :** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు మాజీమంత్రి సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలకు విచ్చేసిన ఆమె విఐపి బ్రేక్ దర్శనంలో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

ధైర్యం ఒక ఆయుధం, దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలవుతాయి.

-రోజర్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం


ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. పాలకుల అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం దేశవ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసినవారు, కాంట్రాక్టులు, మరికొందరు రాజకీయ నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాలుపంచుకుంటున్నారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపార ధోరణులు కన్పించేవి కాదు. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. ప్రభుత్వ విద్యకూడా అంతోఇంతో పటిష్టంగానే నడిచింది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి నేతలు ఎన్ని నీతులు వల్లిస్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన కూడా వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. మరొకపక్క దేశంలో అందరికి నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. దేశవ్యాప్తంగా ఇటీవల ఇరవైఆరు రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది జిల్లాల్లో పాఠశాల విద్యపై జాతీయ విద్యపరిశోధన, శిక్షణా మండలి (ఎన్‌సిఈఆర్టీ), ప్రథమ్ సంస్థలు సర్వే నిర్వహించాయి. ఆ సంస్థలు తాజాగా వెల్లడించిన నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ఈ సర్వేలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే పధ్నాలుగు యేళ్ల నుంచి పద్దెనిమిది యేళ్ల వయస్సు ఉన్న ముప్పైఐదువేల మంది విద్యార్థినీవిద్యార్థులతో సర్వే నిర్వహించారు. దాదాపు ఇరవైఐదు శాతం ప్రాంతీయ భాషల్లో రెండో తరగతి పాఠ్యపుస్తకాల్లోని పదాలు, వ్యాఖ్యాలను చదవలేకపోయారు. ఐదేళ్ల క్రితం నిర్వహించిన సర్వేలో కూడా ఇదే పరిస్థితి వెల్లడయింది. చదువుల విషయంలో ఒత్తిడి, భయాలు, పాఠశాలల్లో ఉత్సాహపూరిత వాతావరణం లోపించడం వల్ల విద్యార్థులు ఆసక్తి చూపకుండా వెనుకబడిపోతున్నారు. ఒకపక్క ప్రైవేట్ పాఠశాలలు పెరిగిపోతుండడం, ఇంకొక ప్రభుత్వ విద్యావిధానంలో నాణ్యత ప్రమాణాలు తగ్గుతుండడంతో ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులెవరు? కారణాలు ఏమిటి?అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ విద్యావ్యాపారానికి అడ్డుకట్టవేయలేకపోతున్నాయి. ప్రతి యేడాది విద్యాసంవత్సరానికి ఎంతో ముందుగానే ప్రవేశాల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి జనవరి నుంచే ప్రవేశాల పేరుతో వసూళ్లు ఆరంభమయ్యాయి. దీనిని అడ్డుకునేందుకు ప్రభుత్వాలు ఏమీచేయడం లేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా యేటా వేలాది కోట్ల రూపాయలు ఈ విద్యావ్యాపారంలో చేతులు మారుతున్నాయి. అన్ని పాఠశాలలకు కలిపిఒకటో తరగతిలో దాదాపు నలభైలక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభైశాతం కూడా ఉన్నత విద్యకు చేరుకోవడంలేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువులకు స్వస్తిచెప్తున్న లక్షలాది మంది బాలబాలికలున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నం చేస్తున్నా వారు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్ల వంటి వసతులు లేకపోవడంతో ముఖ్యంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పధ్నాలుగు యేళ్ల వరకు బాలబాలికలందరికి ఉచిత విద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని ప్రకటించాలి. చట్టాలు తయారు చేయడమే కాదు. వాటి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.

మనకున్న దానితో సంతృప్తి పడడం సబబే అయినా, మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



మహాత్మాగాంధీ

బాధ్యతని ఇతరులపై మోపడం కన్నా పంచుకోవడంలోనే ఉపశమనం ఉంటుంది.



జార్జి ఎలియట్

# ప్రజావాక్కు



### పాఠశాలల్లో మొబైల్స్ నిషేధం

ఇంగ్లాండ్‌లోని రిషి సునాక్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మొబైల్ ఫోన్లపై నిషేధం విధించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు ఇచ్చినట్లు యూకే విద్యాశాఖ సెక్రటరీ గిలియన్ కీగన్ పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలకు రాగానే పాఠశాల సిబ్బంది తనిఖీ చేసి వారివద్ద ఉన్న మొబైల్స్‌ను తీసుకొని భద్రపరిచి పాఠశాల వదిలి వెళ్లేటప్పుడు ఇచ్చే అవకాశం కల్పించారు. పాఠశాలలు పిల్లలు చదువుకునే ప్రదేశాలు. పాఠశాలల్లో పిల్లలకు మొబైల్స్ అవసరం లేదు. వారి చేతుల్లో మొబైల్స్ ఉంటే ఏకాగ్రత దెబ్బతిని విద్యకు ఆటంకం కలుగుతుంది. ఉపాధ్యాయులకుసమస్యలు తెచ్చిపెడతాయి. ఇప్పటికే ఫ్రాన్స్, ఇటలీ, పోర్చుగల్ వంటిదేశాలుపాఠశాలల్లో మొబైల్స్ వాడకంపై ఆంక్షలువిధించి ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి కూడా తరగతి గదిలో మొబైల్స్ ఉండరాదని పేర్కొని ఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వయసు పెంచాలి

తెలంగాణ రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీకి టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువరించింది. ఈ విషయం నిరుద్యోగులకు సంతోషం కలిగించేదే అయినప్పటికీ చాలా మందికి వయోపరిమితి సమస్య వచ్చిపడింది. నోటిఫికేషన్‌లో సుమారు 30 శాతం పోస్టులు యూనిఫాం సర్వీస్ పోస్టులే ఉండడం, ఈపోస్టులకు గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాలుగా నిర్ణయించడంతో చాలామంది అవకాశం కోల్పోతున్నారు. తెలంగాణ ఉద్యమకాలం నుండి గ్రూప్-1 నోటిఫికేషన్‌రాలేదు. స్వరాష్ట్రంలోవచ్చిన నోటిఫికేషన్‌లో వయసు మీరిన దృష్ట్యా 150పోస్టులకు అవకాశం లేకుండాపోతుంది. కావున ప్రభుత్వం అన్ని పోస్టులలాగే యూనిఫాం పోస్టులకు కూడాగరిష్ట వయోపరిమితిని 46 సం॥రాలకు పెంచాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామజిల్లా

### ఆరు గ్యారెంటీలు అమలు జరగాలంటే..

బి.ఆర్‌ఎస్ ప్రభుత్వ ఖజానాలో డబ్బులు మిగిల్చి ఉంటే ఇప్పటికిప్పుడు నాలుగు గ్యారెంటీలు అమలు చేసి ఉందురు. అయితే బి.ఆర్.ఎస్‌అధికారంలో ఉన్న వాళ్లు దుబారా ఖర్చులు బాగాచేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖాళీఅయిన ఖజానాను అప్పులను అప్పగించి అధికారం నుంచి తప్పుకున్నారు.

-మిథునం, హైదరాబాద్

### కఠిన శిక్షలు విధించాలి

తెలంగాణరాష్ట్రంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఇటీవలి కాలంలో లంచాలు తీసుకుంటూ పట్టుబడడం పరిపాటిగా మారింది. ఇటువంటి పద్ధతి ఇలానే కొనసాగితే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోఇటువంటి ఘటనలే చోటుచేసుకుంటాయి. ప్రతి నెల చేసిన పనికి తగిన జీతం తీసుకుంటూ, ప్రభుత్వ పరంగా ఇతర సౌకర్యాలు అన్ని పొందుతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ కూడా ఇటువంటి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటు. లంచాలు తీసుకొని పట్టుబడి జైలుకి వెళ్లిన కొద్ది రోజుల్లోనే రాజకీయ నాయకుల అండదండలతో మళ్లీ బెయిల్ మీద బయటికి వచ్చి అదేపనితీరును పనుల్లో ప్రదర్శిస్తున్నారు. కాబట్టి ఇటువంటి వారికి కోర్టులు కఠినమైన శిక్షలు విధించాలి. ఇందుకోసం చట్టాల్లో సమూల మార్పులు తీసుకురావాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### షోకాజు నోటీసులు ఇవ్వడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లాలో స్కూళ్లలో టాయిలెట్ ఫొటోలు, మిడ్ డే ఫొటోలు, అప్లోడ్ చేయలేదని, మధ్యాహ్న భోజనాన్ని కొంతమంది విద్యార్థులు తీసుకోవడం లేదని తదితరపలు చిన్నకారణాలతో ఇటీవల కాలంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు షోకాజు నోటీసులుజిల్లా విద్యాశాఖ జారీ చేసింది. నెల్లూరు జిల్లాలో ప్రతి చిన్న కారణాన్ని ఉపాధ్యాయులు తప్పిదంగా చూపుతూ, నెట్‌వర్క్ సమస్యలు, విద్యార్థుల వ్యక్తిగత సమస్యలు దృష్టిలో పెట్టుకోకుండా ప్రతి దానికి ప్రధానోపాధ్యాయులను బాధ్యులనుచేయడం, వారికి నోటీసులు ఇవ్వడం సమంజసంకాదు. నెల్లూరుజిల్లాలో 163మంది ప్రధానోపాధ్యాయులకు, ఇచ్చిన నోటీసులు తక్షణం ఉపసంహరించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### రైతు సమస్యలను పట్టించుకోండి

ప్రపంచవ్యాప్తంగా రైతులు ఎందుకు రోడ్డు ఎక్కుతున్నారు అని ఆలోచించుకోవాల్సిన సందర్భంఇది. ఐరోపాలో ఒకప్పుడు కూరగాయల సంక్షోభంఒకవైపు, యుద్ధమేఘాలు మరోవైపు, ఎర్ర సముద్రం వ్యాప్తంగా వీస్తున్న వ్యతిరేక పవనాలు మరొకవైపు భారతదేశవ్యాప్తంగా 30 నెలలపాటు సాగిన మహారైతు ఆందోళన తెలియపరిచేది ఏమిటి? ఆర్థిక అభివృద్ధి నమూనా అని మాత్రమేకదా. 2024లో నమోదు అయిన అతి తక్కువ జాతీయ ఆదాయం మరోవైపు ప్రాథమిక రంగంపైన దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని తెలియచేస్తున్నాయి.

-భారత అవినాష్ భవాని, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆధ్యాత్మిక ముసుగులో నకి'లీలలు'

**ఒక నకిలీ బాబాపై ఒక ప్రాంతంలో చర్యలు తీసుకుంటే శిక్షలు అనుభవించి కూడా కొన్ని సందర్భాల్లో తిరిగి మరో ప్రాంతానికి వెళ్లి తమ స్థావరాలను ఏర్పర్చుకుంటున్నారు. ఏదిఏమైనా కులమత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర, విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమైన, అట్టుడికిపోతున్న మానవ హృదయ ఊహారాల్లో నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామీజీల, బాబాల వ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.**

సర్వమానవులు నిత్యంజీవన పోరాటంలో ఏదో విధమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉంటాడో కోరికలు లేని మనిషి లేడనే చెప్పొచ్చు. కోరికలు పెరిగే కొద్దీ మనశ్శాంతి కరవుకాక తప్పదు. వారి వారి స్థాయిని బట్టి అవసరాలను బట్టి కోరికలు పెరుగుతూ ఉంటాయి. అందుకే అంటారు 'ధనము కలిగిన వానికి ధనము దాచుట రంధి (వ్యధ), ధనములేకున్ననూ పొట్టరంధి, సంతుకలిగిన వానికి సాకలేకను రంధి, సంతులేకున్ననూ చాలరంధి...'అలా పలురకరకాల సమస్యలతో, కోరికలతో, వ్యధలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం, భక్తి ముఖ్యంగా స్వామీజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమతమ సమస్యలకు పరిష్కారం దొరికి కొంతమేరకైనా ప్రశాంతత లభిస్తుందన్న ఆశతో స్వామీజీలను, బాబాలను ఆశ్రయిస్తుంటారు. భారతీయ ఆధ్యాత్మిక వాహినిలో స్వామీజీలు, గురువుల పాత్ర మహోన్నతమైంది. రాముడి పదసన్నిధి వైభవాన్ని కీర్తనలుగా పాడి తాను తరించి కోట్లాది ఆధ్యాత్మిక హృదయాల్లో త్యాగయ్య చిరంజీవిగా నిలిచారు. అలాగే తిరుమల వెంకటేశ్వరున్ని అనితర సాధ్యంగా కొలిచి అన్నమయ్య చరిత్రాత్ముడయ్యాడు. ఎందరో స్వామీజీల, పీఠాధిపతుల చరిత్ర చూసినా మనల్ని తరింప చేసేందుకు అవతరించిన మానవ మూర్తులుగా సాక్షాత్కరిస్తారు. ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలుకూడా మొలకెత్తడం అత్యంత దురదృష్టకరం. ప్రజల తపనను, ఆరాటాన్ని కొందరుస్వార్థపరులు స్వామీజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు కూడా చేస్తున్నారు. అందరు స్వామీజీలు, బాబాలు అలా చేస్తున్నారని చెప్పడంలేదు. ఇప్పటికీ త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసేవారు అనేక మందిఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాములు, బాబాల సంఖ్య అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇదికూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెద్దగా పెట్టుబడి లేకుండా కుబేరులుగా మారడానికి ఇది దగ్గర దారిగా కొందరు ఎంచుకుంటున్నారు. దీనికి కావాల్సిందల్లా ప్రజల నమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీనతల నాడిని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే. దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీలేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కాషాయ వస్త్రాలు ధరించి తెల్లవారేసరికి స్వామీజీలుగా, బాబాలుగా అవతరించవచ్చు. చిన్న పరిశ్రమ పెట్టాలన్నా, మరేచిన్న దుకాణం పెట్టాలన్నా ఎన్నో లైసెన్సులు, మరెందరో అధికారులచుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. దీనికి అలాంటి ఇబ్బందులు ఏమీ లేవు. అనుమతులు కానీ, లైసెన్సులు కానీ అవసరం లేదు. నాయకులనో, అధికారులనో తమ దారికిమళ్లించుకోగలిగితే ప్రభుత్వపరంగా రాయితీలపై భూములు పొందవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే కనీసం తమ పేరు కూడా తాము రాసుకోలేనివారు కాషాయ వేషధారణతో ఏవేవో చెప్పి ప్రజలను

దామెర్ల సాయిబాబ

నమ్మిస్తున్నారు. దక్షిణతాంబూలాలతోపాటు పాద పూజలు చేయించుకుంటున్నారు. అలాంటి వారుచేసే కొన్ని వికృత చేష్టలు అమాయక ప్రజల ప్రాణంమీదకు తెస్తున్నాయి. తమ మంత్రాలతో రోగాలను నయం చేస్తామంటూ కింద పడేసి తొక్కడం, వాతలు పెట్టడం, ఇష్టానుసారంగా కొట్టడం, ఒకటేమిటి వారికితోచిన అటవీక చర్యలన్నీ చేస్తున్నారు. ఇదంతా చిన్న, చిన్న చోటస్వాముల లీలలు. ఏదైనా సంఘటన జరిగి ఫిర్యాదు అందితే పోలీసులు రంగప్రవేశం చేసి కేసులు పెట్టి వారిని అరెస్టు చేయడం, ఆతర్వాత మరచిపోవడం సర్వసాధారణమైపోతున్నది. ఇక బడాస్వాముల సంగతి వేరు. వారి కార్యకలాపాలు, సంపాదన కూడబెట్టిన కోట్లాది

### ఒక్క మాట

రూపాయల ఆస్తులుచూస్తుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. వారు సల్పుతున్న రాసలీలు, అమ్మాయిల ఎగుమతులు, గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాల వ్యాపారం తదితరాలు బయటపడుతుంటే 'ఛీ' వీరా మన స్వాములు, వీరికా ఇంతకాలం మనం పూజలు చేశామని భక్తులే చీదరించుకుంటున్నారు. కొందరు దేశాన్ని విడిచి పలాయనమంత్రం పఠిస్తున్నారు. అలా వెళ్లిన వారిలో ఒకరు ఏకంగా ఒకద్వీపానికి రారాజుగా ప్రకటించుకున్నారు. కిడ్నాప్, అత్యాచారంలాంటి అభియోగాలతో 2019లో భారత్ నుంచి పారిపోయిన నిత్యానంద స్వామి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్‌కైలాస్ (యుఎస్‌కె) అంటూ ఒక దేశాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. చివరకు ఐక్యరాజ్యసమితిలో జరిగిన కీలక సమావేశంలో ఈ కైలాస్ దేశ ప్రతినిధిగా ఒక మహిళ హాజరుకావడమే కాదు ప్రసంగించడం ఆశ్చర్యం కలిగించింది. ఇంజినీరింగ్ డిప్లామా కోర్సును మధ్యలో వదిలేసి ఆధ్యాత్మిక గురువుగా అవతారం ఎత్తారు. దేశంలోని అతిపెద్ద రాజకీయ నాయకులతో ఆయన సంబంధాలు ఏర్పడ్డాయి. ఇన్ని లక్షలాది మంది ఆరాధించే గురువు ఒక సినీనటితో చేసిన రాసలీలలు టీవీల్లో ప్రసారం కావడంతో కొంతవరకు ఆయన ఏమిటో బయటకువచ్చింది. అయితే ఆయనను అప్రతిష్టపాలు చేసేందుకు బ్లాక్‌మెయిల్ చేసేందుకు ఇది సృష్టించారన్నది మరికొందరి వాదన. ఇదేదో ఆయన ఒక్కడే కొత్తగా చేయలేదు. ఎంతోమంది స్వామీజీల ముసుగులో ఇలాంటి కార్యక్రమాలు చేస్తూపట్టుబడి, జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో పేరొందిన ఒక స్వామీజీని ఆరుగురు యువతులతో రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులు పట్టుకున్నారు. ఆ ముసుగులో ఆయన దాదాపు రెండువందల మందికిపైగా యువతులను విలాసవంతమైన హోటళ్లకు సరఫరా చేసేవారని పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఆయన చరిత్రను ఒకసారి పరిశీలిస్తే స్వామీజీ వేషంలో ఎంత సులభంగా మోసం చేసి కోట్లు ఆర్జించవచ్చో ఆచరణలో చేసి చూపెట్టాడు. ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకూట్‌మి ప్రాంతం నుండి కట్టుబట్టలతో ఢిల్లీకి వచ్చి చాలా సంవత్సరాలపాటు ఒక హోటల్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేశారు. ఆ తర్వాత కొంతకాలం మసాజ్ సెంటర్‌లో పనిచేసి అదేమీ లాభదాయకంగా లేకపోవడంతో స్వామీజీ అవతారంఎత్తాడు. అంతే ఆయన స్టార్ ఒక్కసారిగా తిరిగిపోయింది. పదేళ్ల తిరగకుండానే వందల కోట్లకు అధిపతి అయ్యాడు. ఒకటి, రెండుసార్లు పట్టుబడినా తన పలుకుబడి, డబ్బును ఉపయోగించి బయటపడ్డాడు. తమిళనాడులో ఒక స్వామీజీ అనేక మానభంగాలు, హత్యానేరం కింద జైలుపాలయ్యాడు. అవశేష ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక స్వామీ నకిలీ నోట్లు, నీలిచిత్రాలతోపట్టుబడ్డాడు. ఇలా రాసుకుంటూపోతే ఎన్నో సంఘటనలు ఎందరో నకిలీ బాబాలను, స్వామీజీలను ఉదహరించవచ్చు. ఇవన్నీ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసి వెలుగులోకి వచ్చిన సంఘటనలు మాత్రమే. మూడో కంటికి తెలియకుండా, తెలిసినా బయటపడకుండా నిరాటంకంగా కొనసాగుతున్న దొంగబాబాలు, స్వామీజీలు ఎందరో ఉండొచ్చు. కానీ ఆయాప్రాంత ప్రజలకుమాత్రం వీరి గురించి కొద్దోగొప్పో తెలిసే ఉంటుంది. అన్నింటికంటే దురదృష్టకరమైన విషయం ఏమిటంటే కొందరునాయకులు, అధికారులు, ముఖ్యంగా పోలీసు అధికారులు, విఐపిలు ఇలాంటి వారికి భక్తులుగా మారి పాదపూజలు చేయడంతో సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. నమ్మకం, విశ్వాసం, భక్తిశ్రద్ధలనేవి వారివారి వ్యక్తిగతం. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. వారికి ఎలాంటి ఉద్దేశ్యాలు ఉండకపోవచ్చు. కానీ విఐపిల రాకను, వారు చేసే పూజా కార్యక్రమాలను ముందుగానే మీడియా ప్రతినిధులకు తెలిపివిస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. సామాన్యుల్లో విశ్వాసం పెంచేందుకు వీటిని ఎంతగానో ఉపయోగించుకుంటున్నారు. పెద్ద పెద్ద అధికారులు, నేతలే కాళ్లమీదపడి మొక్కుతుంటే మనమెంతఅని సామాన్యులు క్యూలు కడుతున్నారు. దీంతో ఈ నకిలీ బాబాలకు ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఇది రాను రాను విస్తరిస్తున్నది. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు అరికట్టేందుకు ఎలాంటి చట్టాల్లేవు. మోసం చేసినప్పుడు బాధితులు పోలీసులదృష్టికి తీసుకు వెళ్లినప్పుడు చీటింగ్‌కేసుపెట్టి చేతులు దులుపుకుంటున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఒక నకిలీ బాబాపై ఒక ప్రాంతంలో చర్యలు తీసుకుంటే శిక్షలు అనుభవించి కూడా కొన్నిసందర్భాల్లో తిరిగి మరో ప్రాంతానికివెళ్లి తమ స్థావరాలను ఏర్పర్చుకుంటున్నారు. ఏదిఏమైనా కులమత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర, విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమైన, అట్టుడికిపోతున్న మానవ హృదయ కుహారాల్లోనుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామీజీల, బాబాలవ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. •

# పార్టీల ఉనికిని శాసిస్తున్న ఉచిత పథకాలు!

దేశంలో పేదరికం, అసమానతలు తొలగడం కోసం రిజర్వేషన్ల పేరుతో మొదలై పార్టీలకు ఓటు బ్యాంకులుగా అంచెలంచెలుగా రచించిన వినూత్న ఉచిత పథకాలు విశ్వరూపం దాల్చి, కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు లక్షలకోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, ఆర్థిక మాంద్యంతో అల్లాడిపోతున్నా, రూపాయి విలువ పడిపోతున్నా, అధికారి అందలాన్ని కాపాడుకోవడం కోసం అమలు చేయక తప్పనిసరి పరిస్థితి. ఎవరు అధికారంలోకి రావాలన్నా, అంతకుమించి అనాల్సి వస్తోంది. పదిసంవత్సరాల పాటు రిజర్వేషన్లు కొనసాగిస్తే పేదరికం పోతుందన్న ఆనాటి పెద్దల ఆలోచనలు క్రియాశూన్యతతో ఈ దేశంలో నలభైశాతం జనాభా ఇంకా కటిక పేదరికంలోనే మగ్గుతున్నారు. నాణ్యతలేని సరుకులు అరకొరగా చౌకడిపోల ద్వారా దేశవ్యాప్తంగా పంపిణీ జరుగుతున్నా అది పేదరికాన్ని రూపుమాపలేదు. చౌక డిపోల ద్వారా కొన్ని ఉచితంగాను, కొన్ని అతి తక్కువ ధరల్లోను నాణ్యమైన సరుకులు నిబద్ధతతో పంపిణీ జరిగి ఉన్నట్లయితే ప్రజలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడి నేడు ఉచితాలకు ఎగబడే పరిస్థితి ఉండేది కాదు. స్వాతంత్ర్యానంతర 75 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ 'గరీబీ హటావో' 20 సూత్రాల లాంటి నినాదాలు కాగితాలకు పరిమితమైన దేవతావస్త్రాలే. ఉపాధి, ఉద్యోగాల కల్పనపై ఏ ప్రభుత్వాలు సరైన దృష్టి సారించలేదు. సుదీర్ఘకాలం తర్వాత కేంద్రంలో బిజెపి

జోస్యుల వేణుగోపాల్

ప్రభుత్వం అనేక రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ విధి విధానాలు, ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు, అధికారపు



అలసత్వాలు, ప్రచారార్భాటాలు ప్రజలందరికీ పూర్తిగా అవగాహన అవుతున్నాయి. ప్రభుత్వాలకు జవాబుదారీతనం తప్పనిసరి అయింది. జాతీయ స్థాయిలో కూడా కేంద్ర ప్రభుత్వ మనుగడకు కూడా ఉచితాలు తప్పనిసరైనాయి. ప్రభుత్వాల నుంచి ఎంతో ఆశిస్తున్న ప్రజలకు ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత కొత్త ఆలోచనలతో ఉచిత పథకాలనేవి చాలావరకు చేరువ చేశారు. ప్రభుత్వం పూనుకుంటే ప్రజలు ఏమేరకు లబ్ధిపొందగలరో అందరికీ అర్థమయింది. కానీ ఉచిత పథకాలకు అలవాటు పడ్డ ప్రజలు ఉపాధి కల్పనను ప్రశ్నించడం మానేశారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం అర్రులు చాస్తున్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబాల వారంతా కుటుంబ పోషణకు దాదాపు ఉచితాల మీదనే ఆశపెట్టుకుని బతుకుతున్నారు. కాబట్టి ఏ ప్రభుత్వం ఏర్పడితే తమకు ఉచిత పథకాల లబ్ధి చేకూరుతుందో అని మాత్రమే ప్రజలు ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో రెండు లక్షల యాభైవేల కోట్ల రూపాయల పైన పేదల ఖాతాల్లో నేరుగా జమ అయి బిలోప్రావర్టీ వర్గాల వారు బాగా లబ్ధిపొందారు. ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణా, తమిళనాడు ఇలా ఇంకా దేశంలోని చాలా రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లోని పథకాలను అధ్యయనం చేసి వాటిని అమలు చేసి అధికార పీఠాన్ని సుస్థిరం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల మనసుల్లో నాటుకుపోయిన ఈ అనుచిత లబ్ధి ఆలోచనను ఒడిసిపట్టిన రాజకీయపార్టీలు ఉచిత వరాల జల్లులకు గ్యారంటీ పత్రాలు ముద్రించి మరీ ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఒకరికి మించి మరొకరు ఇస్తున్న హామీలు సహేతుకమైనవేనా, ఆచరణ సాధ్యమైనవేనా, వీటిని ప్రోత్సహించాల్సిన అవసరముందా అన్నప్రశ్నలు పక్కనబెడితే ఏ పార్టీ అయినా 'అంతకు మించి' అనే హామీ ఇవ్వగలిగితేనే మనుగడ సాగిస్తుందనే విషయం అందరు రాజకీయ నాయకులు గ్రహించారు. •

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అవసరం

మన రాజ్యాంగం భారత్‌ను రాష్ట్ర యూనియన్‌గా స్పష్టంగా నిర్వచించింది. కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన చేస్తూ కేంద్రానికి కీలకమైన ఎక్కువ ఆదాయం వచ్చేశాఖలను కేంద్ర జాబితాలో చేర్చింది. ఖర్చుతో కూడిన పరిమిత అధికారాలనే రాష్ట్రాలకుఇచ్చింది. ఉమ్మడి జాబితాలోని అంశాలలో కూడా కేంద్రానికి, రాష్ట్రాలకు చట్టాలను చేసుకొనే అధికారాలను సమంగా ఇస్తూ ఒకవేళ వాటి మధ్య ఘర్షణ వస్తే మాత్రం కేంద్రంమాటే చెల్లుబాటు అయ్యేలా పెత్తనం అప్పగించింది. వీటితోపాటుపై మూడు జాబితాలలో చేర్చని అధికారాలను అవశిష్ట అధికారాల పేరుతో కేంద్రానికే అధికారాలను ఇచ్చింది. అనేక ఆదాయ వనరులను, విశేష పరిపాలనా అధికారాలనూ అనుభవిస్తూ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని పాలించే రాజకీయ పార్టీలకు సంతృప్తి ఉండటం లేదు. వాటి అధికార దాహం చల్లారటం లేదు. కేంద్రానికి ఆదాయం ప్రధానంగా రాష్ట్రాల నుండే వస్తుంది. చట్టప్రకారం కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో నుండి రాష్ట్రాలకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు రాష్ట్రాలకు పంపిణీ చేసే బాధ్యతను రాజ్యాంగం కల్పించింది. అయినా కేంద్ర ప్రభుత్వాలు విపక్షాలు పాలించే రాష్ట్ర ప్రభుత్వాలను తమకు గల విశేష అధికారాలతో, అన్యాయాలతో తమ గుప్పిటలో ఉంచుకోవటానికి కృషి చేస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను తమ ఏజెంట్లుగా ఉపయోగించుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను పరోక్షంగా వేధిస్తున్నాయి. విపక్ష రాష్ట్రాలకు వచ్చే ఆదాయానికి గండికొడుతూ కేంద్రమే వసూలు చేసుకుంటుంది. అందుకు విపక్ష ముఖ్యమంత్రులు ఆందోళన బాటపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధినేతల నినాదాలతో మొన్న ఢిల్లీలోని జంతర్ మంతర్ దద్దరిల్లింది. మొన్న విపక్ష ముఖ్యమంత్రులు నిరసన దీక్షలతో దేశరాజధాని హోరెత్తింది. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ ధర్నాచేశారు. తమిళనాడుకు చెందిన డీఎంకే, దాని మిత్ర పక్షాలు, ఎంపీలు సంఘీభావం తెలిపారు. ఆ తర్వాత

డాక్టర్. కోలాహలం రామ్ కిషోర్

కొద్దిసేపటికి కేరళ సీఎం విజయన్ కేంద్రం తీరుపై చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు జత కట్టారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ, విపక్షాల సమరోత్సాహం కూడా ఈ నిరసనలకు ఒక ప్రధాన కారణం. అయితే, కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న ఆదాయ పంపిణీపై ఏర్పడిన తగాదాలు ఈ నిరసనకు మూల కారణం అయిందనే విషయం తెలిసిందే. ఈపోరు అంతిమంగా ఉత్తర-దక్షిణ భారతదేశం సమస్యలుగా పరిణమించే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఇప్పుడికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. ఇటీవల సంవత్సరాలలో ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత శృతిమించింది. అత్యధిక పన్ను వసూళ్లలో అధిక ఆదాయం సమకూర్చే దక్షిణాది రాష్ట్రాలు తమ వాటాలో అరకొరగా నిధులు పొందుతూ ఉంటే, అంతంత మాత్రమే ఆదాయం కలిగిన ఉత్తరాది బిజెపిరాష్ట్రాలు కేంద్రపక్షపాత పాలనతో అధిక నిధులను కాజేసుకుపోయే అన్యాయ ధోరణి ఇందుకు కారణం. ఒకవైపు జనాభాను అదుపులోఉంచుతూ, అధిక ఉత్పాదకతను సాధించి, బోలెండత పన్ను వసూళ్లు చేయటమే మేము చేసిన నేరమా! అని దక్షిణాది రాష్ట్రాలు వేస్తున్న ప్రశ్నలకు ఏ కేంద్ర ఆర్థికమంత్రి వద్ద సహేతుక సమాధానం లేదు. కేంద్రప్రభుత్వం విపక్షాలను ఉద్దేశపూర్వకంగా అణచివేస్తుంది. అనే భావన దక్షిణాది రాష్ట్రాల్లో పాతుకుపోయింది. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం కావాలి. సీఎంలు ఆందోళన బాట పట్టడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. ఫైనాన్స్ కమిషన్ నిర్ణయం ప్రకారమే అంతాజరుగుతుందని అందులో తమప్రమేయం ఉండదని ఆమె చెప్పుకొచ్చారు. అయితే ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌ను, ఇతర సభ్యులను తమ పార్టీ అనుచరగణంతో నియమించేది ఎవరు? కేంద్రమే కదా! ఇక ఆ గూటి చిలక వేరే పాట పాడుతుందా? ఇదంతా వేర్పాట్లు ఆలోచన ధోరణి వల్ల జరుగుతుందని బిజెపి కేంద్ర నాయకులు అంటున్నారు. ఈ నిధులు పంపిణీ ప్రస్తుతం 15వ ఆర్థిక కమిషన్ సిఫారసుల పరిధిలో జరుగుతున్నది. అయితే కమిషన్ ఉపయోగించిన సూత్రంపైన సంపన్నరాష్ట్రాలకు ఏకాభిప్రాయంలేదు. రాష్ట్రాలలో ఆదాయాన్ని బట్టి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ పంపిణీ మాత్రం జనాభా ప్రాతిపదికన జరుగుతూఉండడం ప్రస్తుతం వివాదానికి అసలుకారణం. తక్కువ జనాభా కారణంగా, సంపన్న దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఆదాయాలు పెద్దగా లేని ఉత్తరాది రాష్ట్రాలోలని జనాభాపెరుగుతూ ఉండటం అవికేంద్రంలో నిధులు అధిక వాటాను పొందగలుగుతున్నాయి. రేపు 'డిలిమిటేషన్' వల్ల తక్కువ జనాభా వల్ల తక్కువ ఎంపీ సీట్లు దక్షిణాది రాష్ట్రాలకు వస్తాయి. ఫ్యామిలీ ప్లానింగ్ అనే గత ప్రభుత్వ పథకాలను దక్షిణాది రాష్ట్రాల వలే అమలు పరచకపోవటం వల్ల ఉత్తరాది రాష్ట్రాల అధికఓటర్లతో ఎంపీలు ఎన్నిక అవుతారు. కేవలం ఉత్తరాది ఎంపీలతో దేశపాలన సాగుతుంది. అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింత నష్టపోతాయి. ఇకనైనా కేంద్ర-రాష్ట్ర సంబంధాలను తెగేదాక లాగకూడదు. 16వ ఫైనాన్స్ కమిషన్ అయినా ఏ మేరకు దిద్దుబాటు చర్యలను సూచిస్తుందో వేచిచూడాల్సి ఉంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేవలం రాజకీయ కారణాలతో, మొత్తం దక్షిణాది రాష్ట్రాలపట్ల వివక్షత చూపుతుందనేఆరోపణలున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న నిరసన దక్షిణాదికి చెందిన తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. కేంద్రం నిధులు విషయంలో అన్యాయానికి గురవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉంది. నిధుల విషయమై ఇప్పటికి వరకు గత ప్రభుత్వం కేంద్రంపై అలుపులేని పోరాటం చేసింది. నిపుణులు చెప్పినట్లు కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు సహకారసమాఖ్యా దిశగా ప్రయాణించాలి. ఉత్తర -దక్షిణ ధృవాలుగా కాకుండా ప్రజలంతా భారతీయులే అనేభావంతోముందుకు సాగాలి. •


# నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు ఖరారు

## థాకరే శివసేన, ఎస్పీ, ఆప్ పార్టీలతో ముగిసిన చర్చలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** లోక్‌సభ ఎన్నికలకోసం కాంగ్రెస్ ఆమ్ ఆద్మీపార్టీలు నాలుగు రాష్ట్రాల్లో అవగాహనకు వచ్చాయి. ఇందుకు సంబంధించిన ఒప్పందాన్ని కూడా ఖరారుచేసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మొత్తం వివరాలను మీడియాకు తర్వాత వెల్లడించాలని నిర్ణయించాయి. ఢిల్లీలోని ఏడుస్థానాల్లో నాలుగుస్థానాలు ఆప్, మూడు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కేటాయింపులు జరిగాయి. ఆప్ తమ అభ్యర్థులను, తూర్పు, పశ్చిమం, దక్షిణ ఢిల్లీల్లో పోటీకి దించుతుంది. వీటికితోడు న్యూఢిల్లీ స్థానంలో కూడా ఆప్ పోటీలో ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ వాయవ్య, ఈశాన్యఢిల్లీ, చాందిచౌక్ స్థానాలనుంచి పోటీ చేసేందుకు నిర్ణయించాయి. 2019 ఎన్నికల్లో బిజెపి అన్నిస్థానాల్లోను పోటీచేసి గెలిచింది. అలాగే గోవా, ఛండీఘర్, గుజరాత్; హర్యానాల్లోకూడా సీట్లసర్దుబాటు జరిగిందని తెలుస్తోంది. గుజరాత్‌లో రెండుస్థానాలు, హర్యానా, ఛండీఘర్‌లలో చెరొక స్థానంలోపోటీ చేయాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్రమోడీ స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ రెండుస్థానాల్లో పోటీచేస్తుంది. ఛండీగర్ స్థానం మాత్రం కాంగ్రెస్‌కు వెళుతుంది. అలాగే దక్షిణగోవాస్థానం కూడా కాంగ్రెస్‌కే పోతున్నది. ఇక ఆప్ హర్యానాలు ఒకస్థానంలో పోటీకి నిలబడుతుందని చెపుతున్నారు. మోడీ పార్టీకూడా ఛండీఘర్‌స్థానం గత ఎన్నికల్లో నిలబెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ గడచిన మూడు సార్లు ఈస్థానంలో గెలిచింది. 1999, 2004, 2009 సంవత్సరం ఎన్నికల్లో పవన్‌కుమార్ బన్సాల్ ఈస్థానంనుంచే గెలిచారు. ఇక కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి ఈవారంలో సీట్ల కేటాయింపు సర్దుబాట్లతో బిజీగా ఉంది. లోక్‌షభ తేదీల ఎన్నికలకు తేదీలు వెలువడుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో కూడా సీట్లసర్దుబాటును ఖరారుచేసుకుంటున్నది. అలాగే బెంగాల్‌లోక ఊడా మరోసారి చర్చలుజరుపుతోంది. ఇక పంజాబ్‌లో అయితే మొత్తం 13స్థానాల్లో ఆమ్ ఆద్మీపార్టీయే పోటీ చేస్తుందని గతంలోనే కేజ్రీవాల్‌ప్రకటించారు. యుపి డీల్‌పరంగాచూస్తే కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లోపోటీచేస్తుంది. మొత్తం 80 స్థానాల్లో అఖిలేష్‌యాదవ్ సమాజ్‌వాదిపార్టీ ఇతరప్రాంతీయ పార్టీలు 63స్థానాల్లో పోటీచేస్తాయి. భార్‌జోడో న్యాయ్‌యాత్రలో పాల్గొంటున్నట్లు ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా దేశంలోని అతిపెద్ద రాష్ట్రంలో సీట్ల సర్దుబాటు జరిగింది. ఇండియాకూటమినుంచి మిత్రపక్షంగా నితీష్‌కుమార్‌తోపాటు ఆపార్టీకూడా వైదొలిగిన సంగతి తెలిసిందే. ఇండియా కూటమి ఆవిర్భావనేతగా నిలిచిన నితీష్ తిరిగి కూటమికే ఝలక్ ఇచ్చారు. ఇక జయంత్‌చౌదరి ఆర్ఎల్‌డీ కూడా ఇండియా కూటమినుంచి వైదొలిగింది. ఈ రెండుపార్టీలు కూడా ఇపుడు బిజెపి, ఆరెల్‌డీ, జెడియు ఒక్కటిగా మారాయి. సీట్ల సర్దుబాటులో జాప్యం నివారించేందుకే ఇపుడు కాంగ్రెస్ సీనియర్లు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, సోనియా గాంధీలు రంగంలోకి దిగికీలకంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే శివసేన యుబిటి బాస్ ఉద్ధవ్‌థాకరేతో చర్చలుఏజరిపారు. ఇక ప్రియాంకగాంధీ వాద్రా కూడా అఖిలేష్‌యాదవ్‌తో డీల్‌ను ఖరారు చేసారు. సోనియాగాంధీ సాయంతో బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీతో మరోసారి సంప్రదింపులు జరిపి డీల్ ఖరారు చేస్తారని అంచనా. మమతతో సోనియాకు మంచి సంబంధాలున్నాయి. అందువల్లనే బెంగాల్ సమస్యను సోనియాకే పార్టీ నేతలు అప్పగించారు.

## పవార్ ఎన్సీపీకి ట్రంఫెట్ గుర్తు కేటాయింపు

### కొత్తగుర్తుతోనే పోటీ చేస్తామంటున్న శరద్‌పవార్ ఎన్సీపి



**ముంబయి, ఫిబ్రవరి 23:** అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీనే అసలైన ఎన్సీపీగా గుర్తిస్తున్నట్లు ప్రకటించిన ఎన్నికల సంఘం పాత ఎన్సీపీ గుర్తు, పేరును అజిత్ వర్గానికే కేటాయించిన తర్వాత పవార్ వర్గం ఎన్సీపీఎస్పీ పేరుతోపాటు కొత్త గుర్తును కూడా తెచ్చుకుంది. ఎన్నికల సంఘం సాంప్రదాయబద్ధమైన ట్రంఫెట్ ఊదుతున్న వ్యక్తి గుర్తును పవార్ వర్గానికి కేటాయించింది. ఎన్నికలసంఘం పూర్తిగా అజిత్‌పవార్ వర్గానికే కొమ్ముకాసిందని పేర్కొంటూ శరద్‌పవార్ శిబిరం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీం తాజాగా సోమవారం తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకూ శరద్‌పవార్‌వర్గానికి కేటాయించిన పేరు కొనసాగుతుందని అన్నారు. ఈనెల ఏడో తేదీ ఎన్నికల సంఘం జారీచేసిన ఉత్తర్వులపై పవార్ వర్గం సుప్రీంకోర్టులో సవాల్‌చేసిన సంగతి తెలిసిందే. శరద్‌పవార్ వర్గానికి కూడా కొత్త గుర్తును ఇవ్వాలని సూచించిన సుప్రీం ఉత్తర్వులకు అనుగుణంగానే సాంప్రదాయకంగా వినియోగించే ట్రంఫెట్ గుర్తును కేటాయించింది. ఈ గుర్తునే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పవార్‌పార్టీ అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులకు కేటాయించుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. పార్టీ ప్రతినిధి క్లూడ్ క్రాస్టో కూడా ఇదే అంశాన్ని ధృవీకరిస్తూ తమ పార్టీ ఇదే గుర్తుతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తుందని అన్నారు.

## పంటరుణాలపై వడ్డీమాఫీని ప్రకటించిన హర్యానా సిఎం

### 1.89 లక్షలకోట్లతో కొత్త సంవత్సరం బడ్జెట్




**ఛండీఘర్,ఫిబ్రవరి 23:** రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హర్యానాలోని మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం రైతులను బుజ్జగించే పనిలో పడింది. సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, పంజాబ్, హర్యానా సరిహద్దులతోపాటు ఢిల్లీ సరిహద్దుల్లో కూడా రైతుల నిరసనలను దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకున్న పంటరుణాలకు వడ్డీ మాఫీనీ ప్రకటించింది. ఇందుకోసం బడ్జెట్‌లోనే నిధుల కేటాయింపులు జరిపింది. హర్యానా ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి 1.89 లక్షలకోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లో రైతులు, వ్యవసాయ రంగానికి ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చింది. వడ్డీ రాయితీతోపాటు, కొన్ని రకాల పంటరుణాలపై పెనాల్టీలను కూడా రద్దు చేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికే 14 పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించిన హర్యానా ప్రభుత్వం రాష్ట్రం పరంగా రైతులు ఎవ్వరూ నిరసనల్లో పాల్గొన కుండా ఉండే విధంగా వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. పంటరుణాల అసలు మొత్తాన్ని వచ్చే మే 31వ తేదీలోపు చెల్లించిన పక్షంలో రైతులకు వడ్డీరాయితీ అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దీనిపై ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు మాజీ సిఎం భూపేంద్ర సింగ్ హూడా స్పందించారు. రైతులపట్ల అంత ప్రేమే ఉంటే వారిపై ఎన్ఎస్ఎ చట్టాన్ని ఎందుకు ప్రయోగించారని, హర్యానా సరిహద్దుల్లో రైతులపై ఎందుకు దాడులుచేసారని ప్రశ్నలు కుమ్మరించారు. నేను ఒక రైతు బిడ్డనని, రైతుల కష్టాలు తనకు ఆసాంతం తెలుసునని మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా రైతు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని హూడా వ్యాఖ్యలకు హర్యానా సీఎం ఘాటుగా స్పందించారు. రైతు బిడ్డగా తనకు రైతు కష్టాలు మొత్తం తెలుసునని, రైతు సంక్షేమపథకాల అమలు తీరుపట్ల కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకుండా ఉందని అన్నారు.

## ప్రధాని మోడీపై ప్రశ్న.. గూగుల్ జెమినీ వివాదాస్పద సమాధానం.. కేంద్రం సీరియస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** ఇప్పుడు ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హవా నడుస్తోంది. ఈ క్రమంలోనే అన్ని టెక్ దిగ్గజాలు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాట పడుతున్నాయి. అయితే టెక్నాలజీలో చిన్న చిన్న పొరపాట్లు పెద్ద తప్పులకు కారణం అవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఉన్న సమాచారం అంతా నిజమైందో కాదో తెలియక నెటిజన్లు తీవ్ర అయోమయానికి చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలె టెక్ దిగ్గజం గూగుల్ కూడా జెమినీ అనే ఏఐ టూల్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది అత్యంత అడ్వాన్స్‌డ్ వర్షన్ ఎఐ టూల్‌అని చాలా ఖచ్చితత్వంతో సమాధానాలు ఇస్తుందని గూగుల్ ప్రకటించింది. అయితే ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురించి గూగుల్ జెమినీ ఎఐ టూల్‌లో అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ సమాధానం పట్ల కేంద్రప్రభుత్వం చాలా సీరియస్ అయింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫాసిస్టా అంటూ ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు గూగుల్ జెమిని ఎఐ ఇచ్చిన సమాధానం ప్రస్తుతం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇదే ప్రశ్నను అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ గురించి అడిగితే మాత్రం ఖచ్చితంగా, స్పష్టంగా సమాధానం చెప్పలేం అంటూ జెమినీ ఎఐ టూల్ జవాబు ఇవ్వడం గమనార్హం. అయితే ప్రధాని నరేంద్రమోడీ గురించి అడిగిన ప్రశ్న, దానికి గూగుల్ జెమినీ ఎఐ టూల్ ఇచ్చిన సమాధానికి సంబంధించిన స్క్రీన్‌షాట్లను ఓ నెటిజన్ సోషల్ మీడియాలో షేర్ చేయగా అవి తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో గూగుల్ జెమిని ఎఐ టూల్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ ఎఐ టూల్ పక్షపాతంగా వ్యవహరిస్తోందంటూ నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ విషయం కాస్తా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో కేంద్రం దీన్ని తీవ్ర విషయంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై కేంద్ర ఐటిశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. ఇది ఐటిచట్టం నిబంధనలను ఉల్లంఘించడం కిందకి వస్తుందని పేర్కొన్నారు. క్రిమినల్ కోడ్ నిబంధనలను కూడా ఉల్లంఘించినట్లేనని తీవ్ర హెచ్చరికలు చేశారు. గూగుల్ గతేడాది డిసెంబర్‌లో ఈ అడ్వాన్స్‌డ్ వెర్షన్‌జెమినీ ఎఐ టూల్‌ను పరి చయం చేసింది. ఇది టెక్స్ట్, ఫొటో, ఆడియో, వీడియో, కోడింగ్ వంటి వివిధ రకాల సమా చారాన్ని 90 శాతం ఖచ్చితత్వంతో అందిస్తుం దని తెలిపింది. అయితే ఇటీవల జెమినీ వాడ కంపై గూగుల్ తమ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది. ఈ ఎఐ టూల్ ద్వారా సందే హాలు నివృత్తి చేసుకునే క్రమంలో లేదా సమా చారం తెలుసుకునే సమయంలో వ్యక్తిగత, సున్నితమైన డేటాని షేర్ చేయవద్దని సూచించింది.

## చంద్రుడి ఉపరితలం చేరిన తొలి ప్రైవేట్ ల్యాండర్




**కేప్‌కెనవెరాల్, ఫిబ్రవరి 23:** అమెరికాకు చెందిన ప్రైవేటు ల్యాండర్ ఒడిస్సస్ గురువారం చంద్రుడిపై దిగింది. 1972లో అపోలో మిషన్ తర్వాత నాసా చేపట్టిన చంద్రమండల యాత్ర ఇదే కావడం గమనార్హం. తాజా ప్రయోగంతో ఒక ప్రైవేటు సంస్థ చంద్ర మండల యాత్రను తొలిసారిగా దిగ్విజయంగా చేపట్టినట్టయింది. గతవారమే ఇంట్యూటివ్ మెషీన్స్ ఈ ల్యాండర్‌తో కూడిన రాకెట్‌ను ప్రయోగించింది. ల్యాండర్ నుంచి వచ్చే సంకేతాలు బలహీనంగా ఉన్నాయని ఇంట్యూటివ్ మెషీన్స్ వెల్లడించింది. అయితే, చంద్రుడి ఉపరితలంపై దిగిందని మాత్రం ధ్రువీకరణ అయినట్లు తెలిపింది. ప్రస్తుతం దాని పరిస్థితి ఏమిటి? ఏ ప్రాంతంలో ల్యాండ్ అయ్యిందనే విషయాలు మాత్రం వెల్లడించలేదు. చంద్రుడిపై దిగినట్లు ప్రకటించిన వెంటనే లైవ్ వెబ్‌క్యాస్ట్‌ను నిలిపివేశారు. ల్యాండర్ నుంచి వస్తున్న బలహీన సిగ్నల్స్‌ను ఎలా మెరుగుపర్చాలో విశ్లేషిస్తున్నామని ఈ ప్రాజెక్టు డైరెక్టర్ టిమ్ క్రెయిన్ ప్రకటించారు.
ఈ ప్రయోగంతో దాదాపు 50 యేళ్ల తర్వాత అమెరికా చంద్రమండల యాత్ర చేపట్టినట్టయింది. మరోవైపు చంద్రుడి ఉపరితలంపైకి చేరిన తొలి ప్రైవేట్ కంపెనీగా ఇంట్యూటివ్ మెషీన్స్ నిలిచింది. గత నెలలో ఆస్ట్రోబోటిక్ ఆ దిశగా అడుగులు వేసినప్పటికీ అది విఫలమైంది. ఒడిస్సస్ ప్రయోగం కోసం ఇంట్యూటివ్‌కు నాసా 118 మిలియన్ డాలర్ల నిధులను అందజేసింది. రోదసీ యాత్రలను వాణిజ్యీకరించడంలో భాగంగా దీన్ని చేపట్టింది.
దక్షిణ ధ్రువానికి 300 కిలోమీటర్ల దూరంలో ల్యాండర్‌ను దింపాలని ఇంట్యూటివ్ మెషీన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. 'మాలాపెర్ట్ ఏ' అనే బిలానికి సమీపంలో అనువైన ప్రాంతాన్ని ఎంచుకొని ల్యాండ్ అయ్యేలలా ప్రోగ్రామ్ చేశారు. వారంపాటు పనిచేసేలా దీన్ని రూపొందించారు.




## మహారాష్ట్ర మాజీ సిఎం మనోహర్ జోషి కన్నుమూత

**ముంబయి, ఫిబ్రవరి 23:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మనోహర్ జోషి (86) కన్నుమూశారు. రెండు రోజుల క్రితం గుండెపోటుతో ముంబయిలోని పిడి హిందుజీ ఆస్పత్రిలో చేరిన ఆయన శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు గురువారం సాయంత్రమే ఆస్పత్రివర్గాలు ప్రకటించాయి. గత యేడాది మే నెలలోనూ మెదడులో రక్తస్రావం కారణంగా ఆస్పత్రిలో చేశారు. శివసేన పార్టీలో కీలక నేతగా ఎదిగిన మనోహర్ జోషి 1995 నుంచి 1999 మధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో 2002–2004 మధ్య లోక్‌సభ స్పీకర్‌గానూ వ్యవహరించారు. 1937 డిసెంబరు 2న నాంద్వేలో జోషి జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం ముంబయిలో సాగింది. సతీమణి అనఘ మనోహర్ జోషి 2020లో మరణించారు. ఆయనకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తొలినాళ్లలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన మనోహర్ జోషి 1967లో రాజకీయల్లోకి ప్రవేశించారు. 1968–70 మధ్య మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గానూ వ్యవహరించారు. 1967–77 మధ్య ముంబయి మేయర్‌గా పనిచేశారు. 1972లో మహారాష్ట్ర శాసనమండలికి ఎన్నికయ్యారు. మూడుసార్లు ఎమ్మెల్సీగా పనిచేసిన తర్వాత 1990లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 1990–91 మధ్య అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లో శివసేన తరఫున ముంబయి నార్త్–సెంట్రల్ నియోజకవర్గం నుంచి ఎంపిగా విజయం సాధించారు.

## సూర్య పరిశోధనలో మరో మైలురాయి

### ఆదిత్య ఎల్1 మిషన్‌లో కీలక పరిణామం ప్రకటించిన ఇస్రో



**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సూర్య పరిశోధనల కోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్రో శాస్త్రవేత్తలు శుక్రవారం ఈ మేరకు పరిశోధనను సగర్వంగా ప్రకటించారు. ఆదిత్య ఎల్1లోని ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజి (పాపా) పేలోడ్ విజయవంతంగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. దీని అధునాతన సెన్సార్లు ఈ నెల 10, 11వ తేదీలలో సంభవించిన పరిణామాలతో పాటు కరోనల్ మాస్ ఎజెక్షన్ల (సిఎంఇ) సౌర గాలి ప్రభావాన్ని విజయవంతంగా గుర్తించినట్లు ఇస్రో ట్వీట్ చేసింది. ఇది సూర్య పరిశోధనలో ఒక కీలక ఘట్టంగా, మైలురాయిగా భావిస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి–57 రాకెట్ ద్వారా భారతీయ తొలి సూర్య పరిశోధన ఉపగ్రహం ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్–1 పాయింట్‌కు 127 రోజుల వ్యవధిలో ఈ ఆదిత్య ఎల్1 చేరి పరిశోధనలు ప్రారంభించింది. ఇప్పటికే మాగ్నెటో మీటర్ పనితీరును విజయవంతంగా ముగించినట్లు ఇస్రో గతంలోనే ప్రకటించింది.
ప్రస్తుతం పాపా పరిశోధన కూడా సక్రమంగా జరుగుతున్నట్లు గుర్తించి ఇస్రో వర్గాలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి.



## కుటుంబ పాలనవల్లే దశాబ్దాలుగా యుపిలో కుంటుపడిన అభివృద్ధి

### వారణాసిలో ప్రధాని మోడీ

**వారణాసి, ఫిబ్రవరి 24:** కుటుంబరాజకీయాలు, వారసత్వ రాజకీయాలు, అవినీతి, ఆశ్రితపక్షపాతం వల్లనే ఉత్తరప్రదేశ్ గడచిన కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధిలో వెనకబడిపోయిందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. వారణాసి రోడ్లపై మద్యంసేవించి యువత పడిపోతున్నారని రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. స్పృహలో లేనివారే ఇలాంటి వ్యాఖ్యలుచేస్తారని, యువత మత్తులో ఉందని అర్థరహిత విమర్శలుచేస్తారని తిప్పికొట్టారు. తన సొంత నియోజకవర్గం వారణాసిలో 13 వేల కోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేసిన తర్వాత ప్రధానిమోడీ మాట్లాడుతూ దశాబ్దాలుగా వారణాసిలో కుటుంబ వాదం నడిచిందని బుజ్జగింపు రాజకీయాలు నడపడంలో సిద్ధహస్తులుగా మారిపోయారని వాదించారు. కాంగ్రెస్ సభ్యులు, షాహి పరివార్ మొత్తం ఇపుడు వారణాసి యువతను మత్తులో జోగుతున్నారన్న అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గడచిన పదేళ్ల కాలంలోనే వారణాసిలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని అన్నారు. పదేళ్లుగా వారణాసి తనను బనారసీబాబుగా మార్చిందని, కాశీలోని ప్రజల జీవనశైలిని ఆసాంతం మార్చివేసేందుకు తాను కృషిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు, నిరుపేదలకు తమ ప్రభుత్వంచేసిన మంచి పనులను చెపుతూనే పశుసంవర్ధకశాఖ సాయంతో మహిళలు స్వయం సమృద్ధి దిశగా వెళ్లేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సన్నకారు, చిన్నకారు రైతులతోపాటు భూమిలేని నిరుపేదలు సైతం పశుపోషణతో లబ్దిపొందుతున్నట్లు తెలిపారు. చేతివృత్తులను ప్రోత్సహించేందుకు స్థానిక నినాదం మరింతగా పుంజుకోవాలని అన్నారు.
చిన్నరైతులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నేనే అంబాసిడర్‌నని మోడీ చెప్పారు. ఈసందర్భంగానే గాడ్గే మహరాజ్ శత జయంతి సందర్భంగా ప్రధానిమోడీ నివాళు లర్పించారు. సంత్ రవిదాస్ 647వ జయంతి సందర్భంగా మోడీ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మాదిరే గాడ్గే బాబా కూడా దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసారని తెలిపారు. దళితు అభ్యున్నతి సంక్షేమంపరంగా తనకు బాబాసాహెబ్ స్ఫూర్తి అని గాడ్గే బాబా కూడా అంబేద్కర్ ఆశయాలను గౌరవించేవారని అన్నారు. మహారాష్ట్రలో సామాజిక పరివర్తనానికి విశేషకృషిచేసారని గాడ్గేబాబాను గుర్తుచేసారు. ఆయన అసలు పేరు దేబుజీ ఝింగ్రాజీ జనోర్కార్ అని అమ్రావతి జిల్లాలోని అంజన్‌గాంవ్ సూర్జితాలాకూలోని షెండ్‌గాంవ్‌లో జన్మించిన గాడ్గేబాబా దళితులు, పీడిత వర్గాల మేలుకోసం అహర్నిశలు తపించారని అన్నారు.

## అర్ధరాత్రి వేళ వారణాసి రోడ్డును తనిఖీ చేసిన మోడీ



**వారణాసి, ఫిబ్రవరి 23:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. తన సొంత నియోజకవర్గం వారణాసి చేరుకున్న ఆయన వచ్చి రాగానే స్థానికంగా ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన శివ్‌పుర్, ఫుల్‌వరియా, లహ్‌రతారా మార్గ్‌ను అర్ధరాత్రివేళ తనిఖీ చేశారు. ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ప్రధాని సోషల్ మీడియాలో పంచుకున్నారు. రూ.360 కోట్లతో నిర్మించిన ఈ మార్గ్‌ను ఇటీవలే ప్రారంభించారు. దీని వల్ల దక్షిణ వారణాసి ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయని మోడీ తెలిపారు. ఈ రహదారి మార్గంతో బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి వారణాసి ఎయిర్‌పోర్టుకు వెళ్లే సమయం దాదాపు సగం తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ తనిఖీలకు ముందు వారణాసి వీధుల్లో మోడీ రోడ్‌షోలో పాల్గొన్నారు. రాత్రివేళ అయినప్పటికీ, ఆయనను చూసేందుకు ప్రజలు రహదారుల వెంట బారులు తీరారు. ప్రధానిపై పూలవర్షం కురిపించారు. పర్యటనలో భాగంగా వారణాసిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. సంత్ గురు రవిదాస్ జన్మస్థలిని దర్శించుకున్నారు.

## బెంగాల్‌పైనే బిజెపి ఫోకస్

### రెండుసార్లు మోడీ పర్యటనకు ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** లోక్‌సభకు వచ్చే ఏప్రిల్, మేనెలల్లో ఎన్నికలు జరగనున్న తరుణంల ప్రధానమంత్రి నరేంద్రమోడీ రెండురోజుపాటు పశ్చిమబెంగాల్‌లోపర్యటించనున్నారు. మార్చి 1,2 తేదీల్లో ఆయన బెంగాల్‌లోని రెండు కీలక లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటిస్తారని బెంగాల్ బీజేపీ చెపుతోంది. ఆరాంబాగ్, కృష్ణనగర్‌లలో ప్రధాని పర్యటన ఉంటుందని పేర్కొంటున్నారు. 2019లో బీజేపీ టిఎంసిల మధ్య హోరాహోరీ పోరుసాగింది. సందేశ్‌ఖాలీ ఘటనతో బెంగాల్‌ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో మోడీ పర్యటించడం తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే మార్చి ఆరో తేదీ మరోసారి బెంగాల్‌లోని బరసాత్‌లో ప్రధాని మోడీ పర్యటిస్తారని చెపుతున్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సుకాంత మజుందార్ మాట్లాడుతూ ఆరోజు జరిగే మహిళా ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారని చెపుతున్నారు.
సందేశ్‌ఖాలీబాధిత మహిళలతో కూడా మోడీ ముచ్చటిస్తారని చెపుతున్నారు. బాధిత మహిళలు కోరితే ప్రధానితో మాట్లాడే ఏర్పాట్లు చేస్తామని సుకాంత మజుందార్ చెప్పి నప్పటికీ వాస్తవానికి ఏ చిన్న సంఘటన జరి గినా తమకు అనువుగా మలుచుకునేందుకు బీజేపీ ఉత్సాహంతో ఉన్న సంగతి తెలిసిందే.


### అమిత్‌షాపై చేసిన వ్యాఖ్యల కేసులో

## రాహుల్‌గాంధీకి జార్ఖండ్‌హైకోర్టు షాక్




**రాంచి, ఫిబ్రవరి 23:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై 2018లో ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలయిన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి షాక్ తగిలింది. ఈకేసు విచారిస్తున్న జార్ఖండ్ హైకోర్టు ఈకేసును కొట్టివేసేందుకు నిరాకరించింది. ఈనెల 16వ తేదీ రాహుల్‌గాంధీ లిఖితపూర్వక నివేదికను కోర్టులో అందించారు. అయితే ఆనాడు జస్టిస్ అంబుజ్‌నాథ్ తన నిర్ణయాన్ని రిజర్వులో ఉంచుకున్నారు. ఎన్నికల ర్యాలీల్లో 2018లో రాహుల్ గాంధీ చాయిబాసాలో జరిగిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బిజెపి నాయకుడు నవీన్‌ఝా క్రిమినల్ పరువునష్టం కేసు దాఖలుచేసారు. రాహుల్‌గాంధీకి ఈనెల 20వ తేదీన ఇదే తరహా మరోకేసులో బెయిల్ మంజూరయింది. సుల్తాన్‌పూర్‌లో బిజెపి నాయకుడు విజయ్‌మిశ్రా దాఖలుచేసిన కేసులో ట్రయల్‌కోర్టు బెయిల్ ఇచ్చింది. అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని బిజెపి నాయకుడు చెప్పారు. బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసారని, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అమిత్‌షాపై అవమానకర వ్యాఖ్యలు చేసారని బిజెపి నాయకుడు వాదించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడే అయినా కూడా అమిత్‌షా ఒక హత్య కేసులో నిందితుడని పేర్కొన్నారు. అయితే అంతకు ముందే సిబిఐ 2005లో బోగస్ ఎన్‌కౌంటర్ కేసుకు సంబంధించి ఆయనపై పెట్టిన కేసును ఎత్తివేసింది. భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఇపుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గత 18వ తేదీ విచారణకు కూడా రాలేదు. దీనితో రాహుల్‌పై నమోదు చేసిన కేసుపరంగా విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. అలాగే హైకోర్టు సైతం రాహుల్ దాఖలుచేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

## మహువాకు ఢిల్లీ హైకోర్టు ఝలక్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ మాజీ ఎంపీ మహువా మెయిత్రాకు ఢిల్లీ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. విదేశీ మారక ద్రవ్యనిర్వహణ చట్టం ఉల్లంఘన కేసులో మహువా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం ఢిల్లీ హౌకోర్టు కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించి ఈడీ తనకు సంబంధించిన సమాచారాన్ని లీక్ చేస్తోందని.. దాన్ని నిరోధించాలని మహువా ఈడీకి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ జడ్జి జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్ తీర్పును రిజర్వులో పెట్టి నేడు విడుదల చేశారు. మహువా మెయిత్రి చేసిన ఆరోపణలను ఈడీ తరఫు న్యాయవాది ఖండించారు. ఈ కేసు సంబంధించి మహువా సమాచారాన్ని ప్రెస్ రిలీజ్ లేదా మీడియాకు వెల్లడించడంలేదని తెలిపారు.

# చిరుధాన్యాల వినియోగం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలి : మంత్రి కాకాణి




చిరుధాన్యాలతో రుచికరమైన వంటలు చేసుకునే విధానం పై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆరోగ్యానికి ఎంతో ఉపయుక్తమైన చిరుధాన్యాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యావసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 సందర్భంగా చిరుధాన్యాలతో రుచికరమైన 100 రకాల వంటలు చేసే విధానంపై వ్యవసాయశాఖ రూపొందించిన పుస్తకాన్ని శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు మంత్రి ఈసందర్భంగా తెలిపారు. గతంలో చిరుధాన్యాలు విరివిగా వాడేవారని మళ్ళీ ఇప్పుడు ప్రజలు చిరుధాన్యాల వినియోగం వైపు దృష్టిసారిస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యసంరక్షణకు చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతిఒక్కరూ చిరుధాన్యాలను వినియోగించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా తెలుగు, ఇంగ్లీషులో రూపొందించిన ఈపుస్తకం ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని పుస్తకం రూపొందించిన వ్యవసాయశాఖ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంఒ వ్యవసాయశాక ప్రత్యేక కమీషనర్ చేవూరు హరికిరణ్, డాక్టర్ శారదాజయలక్ష్మీ, సిహెచ్.బాలూనాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నేడు సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానానికి ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** నేడు సద్యోముక్తి ఉత్సవం. ఈ ఉత్సవంతో శివయ్యసన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం అని చెప్పవచ్చు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరౌతారు. ఈ ఉత్సవాలను గతంలో స్వర్ణముఖి నది ప్రకృతి వాతావరణంలో నిర్వహించే వారు. కానీ నేడు ఇక్కడంతా ఫ్లోరింగ్ చేసారు. గత ఏడాది నుంచి ఇక్కడ ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లను పరిశీలించారు.



త్రిశూల స్నాన ఘట్టాలను పరిశీలిస్తు్న చైర్మెన్ శ్రీనివాసులు

**బ్రహ్మోత్సవాలకు ముస్తాబులు:**

దక్షిణ కైలాసం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమౌతుంది. ఈ మేరకు అధికారులు చక చకా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాలను జనరంజకంగా నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నారు. మార్చి 3 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తారని భావించి చర్యలు తీసుకుంటున్నారు. వేలాది మంది చక్రస్నానానికి హాజరౌతారనే అంచనాలతో శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టారు. ఇక నదిలో ప్రతి ఏడాది సద్యోముక్తి ఉత్సవంలో మహిళా భక్తులు ఉత్సవాల్లో తోసులాట చోటు చేసుకుంటుంది. ఈ సమస్యపై అవగాహన ఉన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. సద్యోముక్తి కి ఏర్పాట్లు ఇఇ నూకారత్నమ్మ, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానం అని పిలుస్తారు. ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంకేతం. ఈ రోజు పంచమూర్తుల ఉరేగింపు కన్నుల పండువగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో జరిగే 'త్రిశూల స్నానానికి' భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం ఆలయం నుంచి పంచమూర్తుల్ని జీవనది స్వర్ణముఖి నదిలోకి తరలిస్తారు. ఇక్కడ వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తూ సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తూ స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తారు. త్రిశూలాన్ని జీవనది పవిత్ర నీటిలో స్నానమాచరింపజేస్తారు. ఇందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. శుద్దనీటిని ఏర్పాటు చేశారు. గతానుభవాల దృష్ట్యా ఇక్కడ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏర్పాటు చేశారు. తోసులాట తొక్కిసలాట జరగకుండా వచ్చే మహిళా భక్తులు ప్రశాంతంగా కూర్చొని ఉత్సవాల్ని తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా వేదికలను రూపొందించారు. కాగా చలమలో భక్తులు మునిగి మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. ఇందుకు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. చలమ చుట్టూబారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి పది రోజుల ముందు వచ్చే ఈ కార్యక్రమాల్ని మాఘపౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేయటం ఆనవాయితి. ఇందుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. త్రిశూల స్నామాచరించే స్వర్ణముఖి నదిలో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించే చోట సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చి దిద్దుతున్నారు. త్రిశూల స్నానంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారని భావిస్తున్నారు. దాంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పరిపాలనా భవనంలో ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు నిర్వహించిన సమీక్షల్లో డెప్యూటీ ఇఓ ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, సూర్యప్రసాద్, సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి, టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరి యాదవ్, సుదర్శనం, రాజేశ్వరి, వెంకటస్వామి, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్‌గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి స్వామి, శానిటరీ ఇన్సెపెక్టర్ రఘునాథ్‌రెడ్డి వర్క్ ఇన్సెపెక్టర్ ప్రతాప్, సూర్య ప్రసాద్ పాల్గొన్నారు.



# ఒంగోలులో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలే

**- గతంలో చంద్రబాబు 2 సెంట్లు ఇస్తే.. దాన్ని సెంటుకు కుదించిన వైఎస్సార్సీ**

**-టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్ రెడ్డి, ఆయన ముఠా సభ్యులు గత 57 నెలల పాలనలో 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేయటం పేదల ద్రోహులు కాదా? అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి నిలదీశారు. సిఎం జగన్ తాజాగా ఒంగోలులో తిరిగి అవే అబద్ధాలు చెప్పారన్నారు.. చంద్రబాబు 2 సెట్లు ఇంటి పట్టా ఇస్తే. దాన్ని సెంటుకు జగన్ కుదించారన్నారు. గృహనిర్మాణానికి కేంద్ర నిధులకు తోడు రాష్ట్ర నిధుల నుంచి రూ,లక్ష చంద్రబాబు ఇచ్చారన్నారు. గృహనిర్మాణానికి కేంద్ర నిధులతోనే సరిపెట్టి రాష్ట్ర నిధుల నుంచి ఒక్క రూపాయి ఇవ్వకుండా జగన్‌రెడ్డి పేదలను అప్పులపాలు చేశారన్నారు. 57 నెలల పాలనలో 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేసిన జగన్‌రెడ్డి ముటా పేదల ద్రోహులు అని అన్నారు.. దళిత, బడుగు, బలహీనవర్గాల కోసం చంద్రబాబు భూమి కొనుగోలు పథకం పెట్టి 5 వేల ఎకరాలు పేదలకు ఇస్తే,. జగన్ ఈ పథకాన్ని రద్దుచేశారన్నారు. చంద్రబాబు విలువైన 2.60 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, వాటిని లబ్దిదారులకు ఇవ్వకుండా ఎన్నికలు వచ్చేసరికి పేదల్ని మోసం చేయటానికి ఇళ్లపట్టాల పేరుతో మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.. రాబోయే చంద్రబాబు ప్రభుత్వం ప్రతి పేదవారిక 2 సెంట్ల ఇంటి పట్టాల ఇస్తారన్నారు. టిడిపి 5 ఏళ్ల పాలనలో 12 లక్షల ఇల్లు నిర్మించి పేదలకు ఇచ్చారన్న జగన్‌రెడ్డి 25 లక్షల ఇళ్ల నిర్మించి పేదలకు ఉచితంగా ఇస్తామని హామీ మాట తప్పారనానరు.

కేవలం 5 లక్షల ఇళ్లే నిర్మించారని అన్నారు.. గృహనిర్మాణం పేరుతో పేదల్ని అప్పులపాటు చేశారన్నారు.. ఇంత 'కాకుండా ఎన్టీఆర్, చంద్రబాబు ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు ఓటిఎస్ పేరుతో బలవంతంగా రూ.10 వేల నుంచి రూ.30వేలు వసూలు చేశారని అన్నారు.. ప్రజారాజధాని అమరావతి 29గ్రామాల్లో దళితులు, బిసీలు, మైనారిటీలు 80శాతంపైగా ఉన్నారన్నారన్నారు.

# సైకో పాలన అంతం కోసం కష్టపడండి : నారా భువనేశ్వరి

**బాధిత కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం**




తుంబూరులో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న నారా భువనేశ్వరీ

**నారాయణవనం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలన అంతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలుగుదేశంఅధినేత నారా చంద్రబాబునాయుడు సతీ మణి నారా భువనేశ్వరి కోరారు. శుక్రవారం తిరుపతి జిల్లా నారాయణవనం మండలపరిధిలోని తుంబూరులో చంద్రబాబుఅరెస్టు సమయంలో మృతి చెందిన కుమ్మరి మునివేలు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సైకో జగన్ పాలనలో ప్రతి ఒక్కరు కష్టాలు పడుతున్నారన్నారు. మరో 50రోజులపాటు టిడిపి, జనసేన కార్యకర్తలు సమిష్టిగా పని చేసి జగన్ పాలనను అంతం చేయడానికి కృషి చేయాలన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సిఎం జగన్ రిగ్గింగ్‌లు చేసి గెలుచుకోవాలని చూస్తున్నట్టు గుర్తు చేశారు. కానీ ఎక్కడ గానీరిగ్గింగ్‌లకు తావులేకుండా ఎవరి ఓటును వారే వేసుకొనే విధంగా ఎదిరించి నిలబడాలన్నారు. అనంతరం మునివేలు కుటుంబాన్ని ఓదార్చి 3లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు టిడిపి ఇంచార్జ్ హెలెన్ హేమలత, మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు, నాయకులు టి షణ్ముగం, కెవిస్‌రవి, సుబ్రమణ్యం, బిట్ర బాలసుబ్రమణ్యం, ప్రేమ్‌కుమార్, పురుషోత్తం, రాజశేఖర్‌యాదవ్, కె.వాసుదేవన్, పొన్నుస్వామియాదవ్, మునివేలు, గోపి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేరికల జోరుతో హోరెత్తిన గొలకోటివారిపాలెం

## వైస్సార్సీకి 150 మంది రాజీనామా, తెలుగుదేశం పార్టీలో చేరిక

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన బండారు సత్యానందరావు**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కొత్తపేట మండలం గోలకోటివారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీలో చేరికలతో జోరు సాగిస్తుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం గోలకోటివారిపాలెం గ్రామంలో సుమారు 150 మంది వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సత్యానందరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, కొత్తపేట నియోజకవర్గంలోనూ వైసీపీని ఇంటికి సాగనంపడమే కార్యకర్తల లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించవచ్చని తెలిపారు. పార్టీలో చేరిన అందరికీ సాదరంగా స్వాగతం పలుకుతూ అందరికీ పార్టీలో ప్రాముఖ్యత కల్పిస్తామని అన్నారు. గోలకోటివారిపాలెం గ్రామం నుండి వందలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారంటే గ్రామం నుండి గతంలో కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ఏ విధమైన సందేహం లేదని,

గెలిచిన తర్వాత నా బాధ్యత నేను నిర్వర్తిస్తానని, మోడేకుర్రు గ్రామాన్ని అభివృద్ధి వైపు పరుగు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, మోడేకుర్రు గ్రామంలోని అన్ని శివారు పాలాల నాయకులు, గోలకోటివారిపాలెం నాయకులు పాల్గొన్నారు.



ధర్మపథంలో నృత్యనీరాజనమందిస్తున్న కళాకారిణులు

# తెలుగు, సంస్కృత భాషల ప్రత్యేకత శతావధానం

## భాషా పరిరక్షణ దేవాలయాల బాధ్యత

## 26నుండి 5రోజులు శతావధానం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 23, ప్రభాత'వార్త' :** తెలుగు మరియు దేవభాష సంస్కృతంలో మాత్రమే ప్రత్యేకంగా వుండే శతాశధానం నేటి విద్యార్ధులకు, ప్రజలకు పరిచయం చేసే దిశగా విజయవాడలో శతావధానం నిర్వహించబోతున్నారు. సంస్కృతం, తెలుగు భాషా పరిరక్షణ దేవాలయాల బాధ్యతగా స్వీకరించి

బెజవాడ దుర్గమ్మ ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు లు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని వంటి బిరుదాంకితులు బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణిశర్మ నేతృత్వంలో ఈనెల 26 నుండ మార్చి 1 వరకు ప్రతిష్టాత్మకంగా శతావధానం నిర్వహించాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆదేశం మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. వందమందికి పైగా పృచ్ఛకుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ఈ బృహత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని భవిష్యత్‌తరాలకు భాషను, సాహిత్యాన్ని, సంస్కృతిని అందించేందుకు నిర్వహిస్తున్నామన్నారు. భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు, అటల్‌బీహారీ వాజ్‌పేయి, మాజీ రాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ వంటి ప్రముఖుల సమక్షంలో అవధానములు నిర్వహించిన బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ చేత ఈనెల 26 నుండ మార్చి 1 వరకు శ్రీ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటవరకు, తిరిగి మధ్యాహ్నాం 3 నుండి సాయంత్రం 8 వరకు నిర్వహిస్తామన్నారు. శ్రీ కనకదుర్గమ్మ వారి వైభవం, కీర్తి, మహిమలు గురించి విశేషరీతిలో వివరిస్తూ, సంస్కృతాంధ్ర భాషలో 126 మంది పండితులు పాల్గొనే ఈ కార్యక్రమం విజయవాడలోనే మొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్ధులకు విద్యాభాషా వికాసం, విజ్ఞన వికాసం కలిగించే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

**- దుర్గమ్మ సేవలో జస్టిస్ సివి నాగార్జున రెడ్డి:**

దుర్గమ్మను శుక్రవారం ఏపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఇఓ కె ఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- నిత్యాన్నదానపథకానికి లక్ష విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన నవీన్‌కుమార్, ఆయన కుటుంబసభ్యులతో కలిసి రు.1,16,150ల విరాళాన్ని శుక్రవారం ఆలయ అధికారులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, అనంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మకు నృత్యనీరాజనం:**


శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో దుర్గమ్మను కీర్తిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా పలువురు కళాకారులు నృత్యమందించి దుర్గమ్మను సేవించుకున్నారు. శ్రీ వాగ్దేవి నృత్యాలయ కు చెందిన నాట్యాచార్య శివకుమార్ నేతృత్వంలో భవ్య, చరిష్మ, హాసిని, సాధన, మోక్షిత, లాస్య శ్రావ్య, జ్యోతి, ఇషా, హిత, సహస్ర, సంగీత తదితర కళాకారిణులు అదిగో అల్లదివో, జయజనార్ధన, గరుడగమన, నమశ్శివాయ, భోశంభో, జతీశ్వరి, మహాదేవశివశంభో, రాముడు రాఘవుడు, కొండలలో నెలకొన్న తదితర కీర్తనలకు నర్తించి వీక్షకుల మన్ననలందుకున్నారు.

**- నేడు గిరి ప్రదక్షిణ:**

ప్రతి మాసంలోను పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరప్రదక్షిణను శనివారం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ అమ్మవారి పాత గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి ఉదయం 5.55గంటలకు ప్రారంభమయ్యే ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అదివోఅల్లదివోతో జనబాహుళ్యంలోకి వెంగమాంబ కీర్తనలు



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తరిగొండ వెంగమాంబ రచించిన కీర్తనలను జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళడానికి ఎస్వీబిసి భక్తిఛానెల్ ఆధ్వర్యంలో "అదివోఅల్లదివో" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్వేత డైరెక్టర్ భూమన్ తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో మూడురోజులుజరిగిన అదివో అల్లదివో కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా తరిగొండ వెంగమాంబ రచనలతో స్వరపరిచిన సంకీర్తనల ఆడియో సిడిని శ్వేత డైరెక్టర్ భూమన్, ఎస్వీబిసి ఛైర్మన్ డాక్టర్ సాయికృష్ణయాచేంద్ర ఆవిష్కరించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీవేంకటేశ్వరస్వామి తన రచనలతో సేవించి తరించిన పరమభక్తురాలు వెంగమాంబ అని, ఆ భక్తాగ్రేసురాలికి ఛిహ్నంగా తిరుమల శ్రీవారికి ముత్యాలహారతిని సమర్పించే కార్యక్రమాన్ని నేటికీ టిటిడి ఆచరిస్తున్నారన్నారు. మూడురోజులు జరిగిన అదివో అల్లదివో కార్యక్రమంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి 17మంది గాయనీగాయకులు పాల్గొని తరిగొండ వెంగమాంబ కీర్తనలను ఆలపించి తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం గాయనీగాయకులు పవన్‌చరణ్, సాయిచరణ్, లోకేశ్వర్, హారిణితోబాటు ఆర్థిక సహాకారం అందించిన రామును టిటిడి ఘనంగా సత్కరించింది.

# హస్తకళలకు ఆదరణ పెరుగుతుంది : మార్కెటింగ్‌శాఖ కమిషనర్ పి.ప్రశాంతి


**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** హస్తకళలకు ఆదరణ రోజురోజుకీ పెరుగు తుందని మార్కెటింగ్‌శాఖ కమీషనర్ పి.ప్రశాంతి అన్నారు. విజయవాడలోని స్దిద్దార్ధ ఇన్సిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజి కళాశాల ప్రాంగణంలో క్రాఫ్ట్‌కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన దస్తకార్ క్రాఫ్ట్ బజార్‌ను శుక్రవారం ప్రశాంతి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈక్రాఫ్ట్ బజార్‌లో దేశంలోని 20రాష్ట్రాలకు చెందిన చేతి వృత్తుల కళారూపాలు విక్రయానికి ఉంచారని ఇవి నగరవాసులను విశేషంగా ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. ఈ బజర్ సందర్శకులకు మంచి అనుభతిని ఇవ్వటమే కాకుండా విభిన్నమైన సంస్కృతులకు చెందిన కళారూపాలు కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. గృహాలంకరణ సామాగ్రితోపాటు, చిన్నపిల్లలకు ఆటవస్తువులు, విభిన్న ప్రాంతాల వస్త్రాలు,

మట్టి, వెండి, మెటల్, చెక్క, గాజు, తోలు, వెదురుతో చేసిన అద్భుతమైన వస్తువులు సందర్శకులను ఆకట్టు కుంటాయన్నారు. హస్తకళలను ప్రోత్సహించి చేతివృత్తుల వారికి ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు.

# ఇసుక దోపిడీపై నిజమైన చంద్రబాబు మాటలు

**- అక్రమ తవ్వకాలను కప్పిపెడుతూ, అవాస్తవాలతో కేంద్ర సంస్థలకు లేఖలు**

**- మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికారి ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదల సొంటింటి కలను నెరవేర్చటానికి , భవననిర్మాణ అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి లభించేలా నాడు చంద్రబాబునాయుడు ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తే, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చింది మొదలు వేలటన్నుల ఇసుక దోచేసి, వేల కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నాడు.. 6 నెలల క్రితం చంద్రబాబునాయుడు స్వయంగా జగన్‌రెడ్డి రూ.40వేల కోట్లు ఏవిధంగా ఇసుకలో దోచేశారో ప్రజంటేషన్ ద్వారా వాస్తవాలను వివరించారని, నాడు ఆయన చెప్పినవన్నీ అక్షరసత్యాలే అని, స్వయంగా నేడు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఉమ్మడి కమిటీ ఒక నివేదిక ద్వారా నిర్ధారించిందని అయన అన్నారు. శుక్రవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు. నాడు చంద్రబాబు చెప్పిదానిపై సిఎం సహా, వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు ఇష్టానుసారంగా మాట్లాడారని అన్నారు.. టిడిపిపై ఎదురుదాడి చేశారని అన్నారు. మరి ఇపుడు జగన్‌రెడినడ ఇసుక దోపిడి నిజమేనని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖన నేతృత్వంలోని ఉమ్మడి కమిటీ నిర్ధారించటంపై జగన్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. అలానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇప్పటి వరకు ఎందుకు నోరు మెదపలేదని అన్నారు.. కేంద్ర కమిటీ ఇచ్చిన నివేదికలోని అంశాలు చూశాక, పెద్దిరెడ్డి నోరు పడిపోయిందా అని అన్నారు.. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీ తమ దృష్టికి వెళ్లటంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నిబంధనలకు విరుద్ధంగా ఏపిలో జరుగుతున్న ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించిందన్నారు. కానీ, ఎన్జీటీ ఆదేశాలను బేఖాతరుచేస్తూ, జగన్‌రెడినడ తన ఇసుకదోపిడీని కొనసాగించారని అన్నారు.

దీంతో ఎన్జీజీ ఆదేశాలతో ఏపీలోని ఇసుక రీచ్‌లను పరిశీలించిన ఉమ్మడి కమిటీ తుది నివేదికను ఎన్జీటీకి సమర్పించిందని పట్టాభి పేర్కొంటూ, కేంద్ర బృందం నివేదికలోని అంశాలను ఈసందర్భంగా ప్రస్తావించారు.

# టిడిపిలో వేమిరెడ్డికి పదవి, వైఎస్సార్సీలో అవమానానికి ప్రతీకారం



**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్నా రాజ్యసభసభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తగిన గుర్తింపు, పదవి ఇచ్చేందుకు హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. నెల్లూరుజిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉంటూ అన్ని అసెంబ్లీ స్థానాల పరిధిలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తనసొంత నిధులు దారాణంగా ఖర్చుచేసేవారు. పలు సామాజిక కార్యక్రమాలను సైతం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత నమ్మకమైనవ్యక్తిగా కొనసాగాడు. అలాంటి వేమిరెడ్డి వైసీపీ జిల్లా అధ్యక్షుడి పదవితోపాటు, రాజ్యసభ పదవికి రాజీనామా చేయడం సంచలనం రేకెత్తించింది. ఇది వైసీపీకి పెద్దషాక్. తను పార్టీ అధ్యక్షుడుగా ఉన్నప్పటికీ కనీసం మాటమాత్రమైనా చెప్పకుండా నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సీఎం జగన్ ఇన్‌చార్జ్‌ని ప్రకటించడం వేమిరెడ్డిని తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మరోవైపు తన భార్య ప్రశాంత్‌రెడ్డికి సిటీ ఎమ్మెల్యే టిక్కెట్టు ఇప్పించుకోవాలన్న ఆశపై సీఎం నిళ్ళు చల్లాడు. దీంతో తనకు జరుగుతున్న అవమానాన్ని గుర్తించిన వేమిరెడ్డి వైసీపీని వీడారు. ఆయనతోపాటు ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు వైసీపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ఆ సామాజికవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు వేమిరెడ్డి బాటలోనే పయనించేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మొత్తం వ్యవహారం జిల్లా రాజకీయాల్లో పెద్దఎత్తున రాజకీయ మార్పులకు కారణం కానుంది. వివాదాలు, అవినీతి, పదవి దుర్వినియోగం చేయకుండా ఉండే మనిషి వైసీపీని వీడడంతో ఆపార్టీలో నిరాశ, నిస్పృహాలు ఏర్పడ్డాయి, పనిచేయని బుజ్జగింపులు వేమిరెడ్డి పార్టీని వీడుతున్న సమాచారంతో ఎంపీ విజయసాయిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నెల్లూరు నుంచి మంత్రి కాకాణి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి లాంటి వైసీపీ అగ్రనాయకులను ముఖ్యమంత్రి వేమిరెడ్డి వద్దకు పంపించారు. వీరు పార్టీని వీడకుండా ఎంతో నచ్చచెప్పారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అయితే ఏకంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంట్లోనే తిష్టవేసి ఎంతో బుజ్జగింపు ప్రయత్నాలు మొదలుపెట్టినప్పటికి ఫలితం లేకుండాపోయింది. టీడీపీ నుంచి స్పష్టమైన హామీ టీడీపీలో తగిన గుర్తింపుతోపాటు స్పష్టమైన పార్టీ పదవి, అధికారంలోకి వచ్చాక మంత్రిపదవి ఇచ్చేందుకు ఆపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతిరెడ్డికి నామినేటెడ్ పదవిని ఇచ్చేందుకు కూడా టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా మాజీమంత్రి పొంగూరు నారాయణ సైతం వేమిరెడ్డికి తగిన పదవులు ఇచ్చేలా చంద్రబాబునాయుడుతో ఇప్పటికే మాట్లాడినట్లు సమాచారం.

వేమిరెడ్డికి మద్దతుగా క్యూకడుతున్న నేతలు వేమిరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ పార్టీలకి అతీతంగా టీడీపీ, జనసేన, వైసీపీ, బీజేపీ, సీమాంధ్ర ఎమ్మార్పిఎస్ తదితర పార్టీలకి చెందిన నాయకులు తమ అనుచరులతో మాగుంటలే అవుట్‌లోని వేమిరెడ్డి నివాసానికి వెళ్ళి మద్దతు తెలిపారు.

# జగన్ చేసే పనులు, చెప్పే మాటలు ఎన్నికల స్టంట్‌లో భాగమే

### -ఆయన్ని నమ్మే స్థితిలో ప్రజలు లేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి: టిడిపిపొలిట్ బ్యూరోసభ్యుడు కొల్లు రవీంద్ర



**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ముందు జగన్‌రెడ్డి చేసే పనులు, చెప్పే మాటలన్నీ ఎన్నికల స్టంట్‌లో భాగమే అని ఎన్నికల్లో పోటీకి వైకాపా అభ్యర్థుల్ని వెతుక్కునే దుస్థితికి దిగజారిన జగన్‌ను ప్రజలు నమ్ముతారా? అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.. నోటిఫికేషన్ వచ్చేముందు జగన్ చేసే ప్రసంగాలు, చేపడుతున్న కార్యక్రమాలపై ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టాలన్నారు. శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు.. అధికారుల సంతకాలు, ప్రభుత్వ ముద్రలు లేకుండా ఇచ్చే ఇంటి పట్టాలు దేనికి పనికొస్తాయో వైకాపా నేతలు చెప్పాలన్నారు. నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు నా మైనారిటీలు అంటూ ఆయా వర్గాలకు తీరని ద్రోహం చేశారనానరు. ఎన్నికల కోసం జగన్ వేస్తున్న వేషాలను, ఇస్తున్న తాయిలాలను ప్రజలు బాగానే గమనిస్తున్నారని రవీంద్ర పేర్కొన్నారు. తాను తీసుకొచ్చిన ప్రతి పథకంలో జగన్ తనకు పనికొచ్చే అవినీతినే వెతుకున్నారని ఎద్దేవా చేశారు. వైకాపా తరపున పోటీకి అభ్యర్థులు దొరక్క జగన్‌రెడ్డి, ప్రజల్ని నమ్మించటానికి నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఒంగోలు సభలో బాలినేని సహా, వైకాపా ఎమ్మెల్యేలు కీలక నేతలందరూ, జగన్‌రెడ్డితో అంటీముట్టనట్టే ఉన్నారని అన్నారు. టిడిపి హయాంలో మచిలీపట్నం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ సజీవసాక్ష్యాలుగా కన్పిస్తున్నాయని తెలిపారు. పేర్ని నాని, అతని కుమారుడు చెప్పే అబద్ధాలలను మచిలీపట్నం నియోజకవర్గప్రజలు నమ్మేస్థితిలో లేరని అనానరు. ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి తను సిఎంననే విషయం మర్చిపోయి మాట్లాడుతన్నారని రవీంద్ర వ్యాఖ్యానించారు. ఆయనపై వైకాపా నేతలే నమ్మకం ఉంచటం లేదని, మా నమ్మకం నువ్వే జగన్ అనే బోర్డులకు బదులు మాకు నీపై నమ్మకం లేదు.. జగన్ అని పెడితే బాగుంటుందని , నియోజకవర్గాల్లో తనపార్టీ తరపున పోటీకి అభ్యర్థుల్ని వెతుక్కునే దుస్థితికి జగన్ దిగజారారని అన్నారు. ఎన్నికలకు 6నెలల ముందు ఏనాయకుడు, ప్రభుత్వం చేసే పనులైనా కేవలం, ఎన్నికల స్టంట్‌లో భాగమేనని గతంలోచెప్పిన జగన్‌రెడ్డి, నేడు ఒంగోలులో ఇళ్లపట్టాలు ఇవ్వటం ఎలాంటి చర్యో చెప్పాలన్నారు.



# జీవుల మనుగడకు జీవశాస్త్ర పరిశోధనలు విస్తృతం కావాలి

### - ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ - బోటనీ మైక్రో బయాలజీ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** భవిష్యత్తులో జీవుల మనుగడకు జీవశాస్త్రంపై మరింత లోతైన అధ్యాయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు.వర్సిటీలోని వృక్ష,సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నావల్ ప్రాసెసస్ అండ్ అప్లికేషన్స్ ఇన్ బయాలజీ" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది.ప్రారంభానికి ముఖ్యఅతిధిగా ఆచార్య రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరిస్థితులను బట్టి లైఫ్ సైన్స్ విద్యార్థులు,పరిశోధకులు వారి ఆలోచనల్లోని సృజనాత్మకతను పెట్టుబడి పెట్టేలా మానసికంగా సన్నద్ధమవ్వాలని సూచించారు.వివిధ జాతీయ,అంతర్జాతీయ సమాజం ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితుల్లో జీవశాస్త్ర విప్లవ విధానాలు సమాజ పురోభివృద్ధికి ప్రధానపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.సైన్స్ విద్యార్థులు సైన్స్‌తో పాటు మానవతా విలువలు,మతసామరస్యం కలిగి హేతుబద్ధమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.శాస్త్ర సాంకేతిక ప్రపంచాన్ని ఏకీకృతం చేస్తున్న సమయంలో విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం అలవర్చుకోవాలన్నారు.అలాగే శాస్త్రీయ దృక్పథాన్ని మనసా వాచా ఆచరించాలని పేర్కొన్నారు.సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.గంగాధర్ మాట్లాడుతూ కోవిడ్ 19తర్వాత ప్రపంచ శాస్త్ర సాంకేతిక సమాజం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొందని అయినప్పటికీ జీవశాస్త్రం అధునాతన విధానాలతో అనుసంధానమై వాటిని అధిగమించడం జరిగిందన్నారు.ప్రధాన వక్తలుగా పాల్గొన్న హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య రాజగోపాల్,ఆచార్య వై.శ్రీనివాసులు,డాక్టర్ ఎస్.సిద్ధార్థలు వివిధ అధునాతన అంశాలైన ఫోటో సింథసిస్,ఎపోమిక్స్,మాలిక్యూలర్,ఫైల్లో జెనెటిక్స్ వంటి అంశాలపై పరిశోధన సారాంశాన్ని తెలియజేశారు.యోగివేమన విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ టి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జీవవ్యర్థాల నుంచి జీవ ఇంధనం తయారీ వాటి నిర్వహణ పద్ధతులపై కీలకోపాన్యాసం చేశారు.అలాగే డాక్టర్ రాహుల్ కుమార్ ఫ్లాంట్ ఫంక్షనల్ జీనోమిక్స్ అనే అంశం గురించి,డాక్టర్ మహదేవ్ డయాబెటిస్ అంశంపై ఉపన్యసించారు.ఈ సదస్సుకు 450మంది విద్యార్థులు, పరిశోధకులు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,ఒరిస్సా,తమిళనాడు రాష్ట్రాలనుంచి శాస్త్రవేత్తలు హాజరయ్యారని సదస్సు డైరెక్టర్ విభాగాధిపతి ఆచార్య కె.మల్లికార్జున తెలియజేశారు.సదస్సు లక్ష్యాలను ఉద్దేశాలను మల్లికార్జున వివరించారు.సదస్సుకు కోశాధికారిగా ఆచార్య వి.ఉమామహేశ్వరరావు వ్యవహరించారు.సదస్సులో విభాగం అధ్యాపకులు ఆచార్య ఎస్ఎం ఖాశీం,డాక్టర్ అమృతవల్లి,డాక్టర్ జై మాధవి,డాక్టర్ పి.రాజు,డాక్టర్ తిరుపతిరావు,డాక్టర్ బాబు,డాక్టర్ కె.నాగరాజు,డాక్టర్ జ్యోతి ఆదిత్య దాస్,డాక్టర్ విజయ్‌కుమార్,డాక్టర్ చిరంజీవి, విశ్వవిద్యాలయంలోని ఇతర విభాగ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల కురుక్షేత్రానికి సిద్ధమైన తెలుగుదేశం

## - నేడే టిడిపి మొదటి జాబితా విడుదల

### - 9 అసెంబ్లీ స్థానాల్లో క్లారిటీ

### - మొదటి జాబితాలో నలుగురికి పైగా అవకాశం

**అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో** ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ తరపున రాబోయే ఎన్నికల్లో శాసనసభ స్థానాలకు బరిలో దిగే అభ్యర్థులను ప్రకటించేందుకు సిద్ధమైంది. ఇందులో మొదటి జాబితాను శనివారం ప్రకటించేందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా టిడిపి ముఖ్య నాయకులను శనివారం ఉదయమే పార్టీ కార్యాలయానికి రావాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి దాదాపు 10 స్థానాలకు తెలుగుదేశం పార్టీ తరపున పలు సర్వేనివేదికల ఆధారంగా కసరత్తు చేసి కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ఇక నాలుగు స్థానాలకు మాత్రమే పూర్తిస్థాయిలో పెండింగ్ పెట్టినట్లు తెలుస్తోంది. శనివారం రాష్ట్రస్థాయిలో దాదాపు 60 మంది అభ్యర్థుల జాబితాను తెలుగుదేశం విడుదల చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ ఆయా స్థానాలకు క్లారిటీ అయిన అభ్యర్థులను పరిశీలిస్తే హిందూపురానికి నందమూరి బాలకృష్ణ, ఉరవకొండకు పయ్యావుల కేశవ్, తాడిపత్రికి జెసి అస్మిత్‌రెడ్డి, రాయదుర్గం స్థానానికి కాలవ శ్రీ నివాసులు, కళ్యాణదుర్గం స్థానానికి అలిమినేని సురేంద్రబాబు, పెనుకొండ శాసనసభ స్థానానికి సవిత, రాప్తాడు శాసనసభ స్థానానికి మాజీ మంత్రి పరిటాల సునీత, శింగనమల స్థానానికి బండారు శ్రావణిశ్రీ, పుట్టపర్తికి పల్లె రఘునాథరెడ్డి కుమారుడు పల్లె వెంకట కిషోర్‌రెడ్డి లేదా కోడలు సిందూర, మడకశిర శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్ పేర్లను టిడిపి అధిష్టాన వర్గం ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అనంతపురం అర్బన్, ధర్మవరం, కదిరి, గుంతకల్లు శాసనసభ స్థానాకలు సంబంధించి అభ్యర్థుల ఎంపిక కొల్లిక్కి రాలేదని సమాచారం. బిజెపి, జనసేనతో తెలుగుదేశం పొత్తులు పెట్టుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ధర్మవరం, కదిరి శాసనసభ స్థానాలను భారతీయ జనతా పార్టీ, అనంతపురం అర్బన్ శాసనసభ స్థానాన్ని జనసేన గట్టిగా అడుగుతున్నట్లు తెలుస్తోంది. బిజెపి అడుగుతున్న స్థానాల్లో తెలుగుదేశం పార్టీ కూడా గట్టిగా చెబుతోంది. కదిరి శాసనసభ స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లేదా ఆయన సతీమణి కందికుంట యశోధమ్మకు టికెట్ ఇవ్వాలని అధిష్టాన వర్గం సూచన ప్రాయంగా నిర్ణయించింది. అనంతపురం అర్బన్ స్థానానికి కూడా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేరు ప్రముఖంగానే వినిపిస్తోంది. చౌదరి పేరునే ఖరారు చేస్తారని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. అయితే అనంతపురం అర్బన్ స్థానాన్ని జనసేన పార్టీకి, ధర్మవరం శాసనసభ స్థానాన్ని బిజెపి వారికే కేటాయించే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. దీంతో పొత్తుల్లో భాగంగా అడిగే సీట్లకు సంబంధించి చివర్లో నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. శనివారం ప్రకటించే తెలుగుదేశం అధిష్టానం ప్రకటించే మొదటి జాబితాలో హిందూపురం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, తాడిపత్రి నుంచి జెసి అస్మిత్‌రెడ్డి, రాయదుర్గం నుంచి కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం నుంచి అలిమినేని సురేంద్రబాబు, పెనుకొండ నుంచి సవిత పేరు ఉంటే అవకాశం కినిపిస్తోంది.

# ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి షాక్!

## సొంత గ్రామం గడప గడపలో దళితుల నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి ఆయన స్వగ్రామం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామం దళితులకు మధ్య మరోసారి వివాదం తలెత్తింది. గ్రామంలోని ఎస్సీ ఏరియా (సిద్దార్థ నగర్)లో ఇటీవల స్థానిక అవంతి ఫీడ్స్ సంస్థ సమకూర్చిన రూ.60 లక్షల నిధులతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మించారు. శుక్రవారం తన సొంత గ్రామమైన గోపాలపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ఈ పాఠశాల భవనం ప్రారంభించేందుకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఏర్పాట్లు చేశారు. అయితే ఈ పాఠశాల భవనానికి ఎమ్మెల్యే తండ్రి, మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి పేరుతో బోర్డు పెట్టేందుకు సిద్ధం కావడంతో గురువారం సాయంత్రం దళితులు అభ్యంతర వ్యక్తం చేశారు. పెడితే అంబేద్కర్ పేరు పెట్టాలని, లేని పక్షంలో గత నలభై ఏళ్లుగా ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరునే కొనసాగించాలని స్పష్టం చేశారు. దీంతో అధికారులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భవనంపై పేరు ఏర్పాటు చేసే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత ఏర్పడింది. దళితులు ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏ సంబంధం లేని ఎమ్మెల్యే తండ్రి పేరు పెట్టడాన్ని గతంలో కూడా పలుమార్లు అడ్డుకున్నా ఎమ్మెల్యే మొండిగా వ్యవహరించడంమ సమంజసం కాదన్నారు. ఉద్రిక్తత నేపథ్యంలో బోర్డు ఏర్పాటును నిలిపివేశారు. అయితే శుక్రవారం ఉదయం పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించే క్రమంలో సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించగా ఆయన వెళ్ళిన మరుక్షణం ఆదండ తొలగించి దళితులు పాలాభిషేకం చేయడం మరింత ఉద్రిక్తతను రెకెత్తించింది.

గతంలో ఎమ్మెల్యే అనుచరుడు నిర్వహిస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో ఎంగిలి ప్లేట్లలో అంబేద్కర్ చిత్రపటం ఉన్న ఘటనలో ప్రశ్నించిన దళితులపై కేసులు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్‌కు తరలించారు.

ఈ ఘటనలో ఉన్న దళితులతో పాటు నియోజకవర్గ దళితులు ఆయనపై గుర్రుగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో

మరోసారి గ్రామంలో ఇలాంటి ఉద్రిక్తతలు పెంచే విధంగా ఎమ్మెల్యే వ్యవహరించడం సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# రాజకీయ ప్రాధాన్యత ఇచ్చే పార్టీకే మా మద్దతు

## - ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు మద్దతు, మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చే పార్టీకే త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ప్రకటించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఎంఆర్పీఎస్ సమావేశంలో పాల్గొన్న ఆయన భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మద్దతుగా ఉండేవారని, ఆయన నేడు జీవించి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వర్గీకరణ అమలు చేసి ఉండేవారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. వర్గీకరణ అమలు కాకపోయినా ఇచ్చిన మాటకు కట్టుబడి 1996 నుంచి 2009 వరకు వైఎస్ రాజశేఖరరెడ్డి వర్గీకరణ అమలు కోసం చేయాల్సిందంతా చేశారన్నారు. మాట తప్పని నాయకుడిగా ఆయనంటే తమకు ఎంతో గౌరవం ఉందన్నారు. అయితే ఆయన కుమారుడు జగన్ మోహనరెడ్డికి ఆ లక్షణాలు లేవని గత ఐదేళ్ల పాలనలో రుజువైందన్నారు. ఆనాడు కాంగ్రెస్ ఎంపీగా, అనంతరం వైసీపీ అధ్యక్షుడిగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చిన జగన్ మోహన్‌రెడ్డి నేడు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ ప్రధానమంత్రి, ఇతర మంత్రులను గత ఐదేళ్లలో పలుమార్లు కలిసినా ఎస్సీ వర్గీకరణ కోసం అడగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో ఈనెల 25వ తేదీ వరకు పర్యటిస్తానని, మార్చి మొదటి వారంలో తమ మద్దతు ఎవరకో స్పష్టం చేస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో ఎస్సీలకు కేటాయించిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యుల స్థానాల్లో సగం మాదిగ, మాదిగ ఉప కులాలకు కేటాయించాలని అన్ని పార్టీలను కోరారు. ఏ పార్టీ తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే వచ్చే ఎన్నికల్లో వారి వెంట నడుస్తానని స్పష్టం చేశారు.

# ఇష్టపడిన యువకుడి కోసం తెగింపు!

## టివి యాంకర్‌ను కిడ్నాప్‌చేసి జైలు పాలైన యువతి



కిడ్నాప్ కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి పురుషోత్తమ్‌రెడ్డి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తదితరులు, టివి యాంకర్ ప్రణవ్‌శిస్టా(ఫైల్), నిందితురాలు బోగిరెడ్డి తృష్ణ(ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎప్పుడో చెప్పేను బ్రహ్మంగారు అన్నట్లు.. మొన్నటివరకు అమ్మాయిలను కిడ్నాప్ చేయడం చూశాం. ఇప్పుడు అమ్మాయిలు అబ్బాయిలను కిడ్నాప్ చేయడం చూస్తున్నాం.. నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న యువతి, టివిఛానల్‌లో యాంకర్‌గా పనిచేస్తున్న యువకుడిని కిడ్నాప్‌చేసి జైలు పాలైన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మల్కాజిగిరి ఎసిపి పురుషోత్తమ్‌రెడ్డి, సిఐ ఎన్.ఎలక్షన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో నివసించే బోగిరెడ్డి తృష్ణది డిజిటల్ మార్కెటింగ్ వ్యాపారం. రెండేళ్ల క్రితం భారత్ మ్యాట్రిమోనీ వైబ్‌సైట్‌లో చైతన్యరెడ్డి అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆమె అతనితో చాట్ చేసేది. ఆ సమయంలో అతను వ్యాపారంలో పెట్టుబడి కోసం ఆమెను డబ్బులు అడిగగా ఆమె రూ.40 లక్షలు ఇచ్చినట్లు చెబుతున్నారు. కొంతకాలం తర్వాత ఆమె తన డబ్బులు ఇవ్వాలని చైతన్యరెడ్డిపై ఒత్తిడి తెచ్చింది. దీంతో చైతన్యరెడ్డి ఆమెను దూరం చేసేందుకు ప్రయత్నించాడు. చివరికి మ్యాట్రిమోనీలోని ప్రొఫైల్ ఆధారంగా ఫోన్‌నంబర్ వెతకగా ఆ నెంబర్ టివి యాంకర్ ప్రణవ్‌శిస్టాగా తేలింది. ఈ విషయమై అతనిని సంప్రదించగా తన ఫొటోలు ఎవరో ఉద్దేశపూర్వకంగా వాడుకుంటున్నారని అంటూ వెంటనే దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఖంగుతిన్న యువతి ప్రవణ్ నుంచి డబ్బులు రాబట్టేందుకు అతనిని కిడ్నాప్ చేయాలని పథకం వేసి అతనిని వెంబడించి ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లో ఉంటున్నట్లు తెలుసుకుంది. ఈ నెల 11వ తేదీ రాత్రి 1.25లకు ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాల వద్ద నుంచి వెళుతున్న ప్రణవ్‌ను కారులో కిడ్నాప్‌చేసి మాదాపూర్‌లో తన ఆఫీసుకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా అదేరోజు తప్పించుకున్న ప్రణవ్ పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు కేసు నమోదుచేసి నిందితురాలు తృష్ణను అరెస్ట్‌చేసి రిమాండ్ చేయగా, మరో నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. కాగా యువతికి అప్పటికే వివాహంజరిగి విడాకులు కూడా తీసుకున్నట్లు సమాచారం. రాచకొండ సిపి తరుణ్‌జోషి, ఎసిపి కె.పురుషోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో అరెస్ట్‌లు చేసినట్లు తెలిపారు. ఉప్పల్ సిఐ ఎన్.ఎలక్షన్‌రెడ్డి, ఎస్ఐ నెహ్రూ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శైలజా రామయ్యర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శైలజా రామయ్యర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు బోధిస్తున్న స్పెషల్ టీచర్లను క్రమబద్ధీకరించాలి

### ఐఇఆర్‌పి ఉపాధ్యాయులుగా ఉన్న 996 మందికి న్యాయం చేయాలి

### మంత్రి శ్రీధర్‌బాబుకు యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తూ.. అని అర్హతలు కలిగి కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలందిస్తున్న ఐఈఆర్‌పి లను క్రమబద్ధీకరణ చేయాలని ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ టీచర్స్‌యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశం సిలివేరి, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకి వినతిపత్రం సమర్పించారు. తాము గత 20 సంవత్సరాలుగా ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్యాబోధన చేస్తున్నామని.. తమకు అన్ని అర్హతలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో తమను జీవో నంబర్ 97 ప్రకారం ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 1523లో విలీనం చేస్తూ క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీలో కలుపుకోవడం వల్ల 996 మంది ప్రస్తుతం కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఐఈఆర్‌పి ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 996 మంది ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులు గత 20 సంవత్సరాలుగా విద్యాబోధన చేస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఈ ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులు స్పెషల్ బీఈడీ, డీఎడీ కలిగి ఉండి నోటిఫికేషన్ ద్వారా పరీక్ష రాసి రోస్టర్ కమ్ రిజర్వేషన్ పద్ధతిలో నియామకం కావడం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దాంతోపాటు దివ్యాంగ పిల్లల విద్యా బోధనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆమోదం పొందిన రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేత గుర్తించబడిన సర్టిఫికెట్‌ను సైతం కలిగి ఉన్నారని గుర్తు చేశారు. తమకు అన్ని రకాల అర్హతలు ఉన్నా కూడా క్రమబద్ధీకరణ గురించి ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రేపు నిర్వహించబోయే స్పెషలన టీచర్స్ నియామకంలో తాము ఇప్పటికే పనిచేస్తున్న 996 పోస్టులను 1523లో నుంచి తొలగించి నియామకాలు చేపట్టాలని.. తమను రెగ్యులరైజ్ చేయాలని వారు మంత్రి శ్రీధర్‌బాబుని కోరారు.

# ఘనంగా పోలీసు జాగిలాల పాసింగ్‌ఔట్ పెరేడ్



పోలీసు జాగిలాల పాసింగ్‌ఔట్ పెరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న డిజిపి రవిగుప్తా. చిత్రంలో నిఘా విభాగం అధిపతి శివధర్‌రెడ్డి, డిఐజి తఫ్సీర్ ఇక్బాల్, పెరేడ్‌లో పాల్గొన్న జాగిలాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ఎంతో కీలకంగా వున్న జాగిలాల విభాగంలో దాదాపు ఏడాది పాటు శిక్షణ పొందిన జాగిలాల పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం ఘనంగా జరిగింది. శివార్లలోని మొయినాబాద్‌లోని ఇంటెలిజెన్స్ సమీకృత శిక్షణా అకాడమిలో జరిగిన ఈ పాసింగ్ అవుట్ పరేడ్ 23వది కావడం గమనార్హం. డిజిపి రవి గుప్తా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో జాగిలాలది ఎంతో కీలకపాత్రగా వుందని అన్నారు. కేసుల విచారణ, మాదక ద్రవ్యాల గుర్తింపు తదితర అంశాలలో జాగిలాలు పోలీసులకు ఎంతగానో సహాయం చేస్తున్నాయని కొనియాడారు. ఇప్పుడు జరుగుతున్నది 23వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ అని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు చెందిన జాగిలాలు ఇక్కడ శిక్షణ పొందుతుండడం రాష్ట్ర పోలీసు శాఖకు గర్వకారణమని డిజిపి తెలిపారు. నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి మాట్లాడుతూ జాగిలాలు పోలీసులకు ఎంతో నమ్మకంగా వుంటూ తమ ప్రాణాలకు తెగించి మరీ విధులు నిర్వర్తిస్తున్నాయని అన్నారు. టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యాతోపాటు పోలీసు హౌసింగ్ బోర్డు ఐజి ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పోలీసు జాగిలాలు పాసింగ్ అవుట్ పరేడ్ ఆహుతులను అలరించింది.

# ఉపాధ్యాయుల ప్రమోషన్లకు టెట్ నిర్వహిస్తాం

### నాలుగు వారాలు వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ప్రమోషన్ల కోసం టెట్ పరీక్షను నిర్వహిస్తామని.. పరీక్షను నిర్వహించిన అనంతరమే పదోన్నతులను చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకి తెలిపింది. శుక్రవారం టెట్‌కి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపున లాయర్ వాదనలు వినిపిస్తూ తాము కోర్టు ఆర్డర్‌ని అనుసరిస్తామని స్పష్టం చేశారు. ఎన్‌సీటీఈ గైడెన్స్ ప్రకారం స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోసం టెట్ తప్పనిసరి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లాయర్ వాదనలు వినిపిస్తూ టెట్ అర్హత కలిగిన ఎస్‌జీటీ మరియు తత్సమాన ఉపాధ్యాయులు రాష్ట్రం మొత్తంలో అన్ని జిల్లాల్లో సబ్జెక్టుల వారీగా సరిపడా ఉపాధ్యాయులు లేని కారణంగా ప్రస్తుతం టెట్ నిర్వహిస్తామని .. ఆ తరువాతనే ప్రమోషన్స్ చేపడతామని కోర్టుకు తెలియజేశారు. వాదనలు విన్న హైకోర్టు కేసును నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# విశ్వంభరుడి విశ్వరూపం



మెగాస్టార్ చిరంజీవి వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొన్ని కీలక షెడ్యూల్స్‌ను పూర్తిచేశారు.. మారుడుమిల్లి, హైదరాబాద్‌సహా పలు ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.. హైదరాబాద్‌లో ఏకంగా 13 ప్రత్యేక సెట్స్ నిర్మించి , అక్కడా కొంత భాగం షూటింగ్‌చేశారు.. ఈ సెట్ల కోసం కోట్ల రూపాయాలను ఖర్చు చేశారు. సోషియో ఫాంటసీ చిత్రం కావటంతో మాయావనం లాంటి సెట్లు నిర్మించి అక్కడే ప్రత్యేకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. ఇంకా చాలా సెట్స్‌లో షూటింగ్ చేయాల్సి ఉందని తెలిసింది.. ఈ నేపథ్యలో చిత్రం యూనిట్ విరామం ప్రకటించిన సంగతి విదితమే.. దీంతో చిరంజీవి అమెరికాకు వెకేషన్‌కు వెళ్లి తిరిగొచ్చారు.. దీంతో కొత్త షెడ్యూల్‌కు యూనిట్ న్నాహాలు చేస్తోంది.. ఈనెల 26న నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం ఉంటుంది.. ఇందులో చిరంజీవితోపాటు కీలక నటులంతా పాల్గొంటారని తెలిసింది.. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.




# కవ్వించే అందాల శ్రీలీల

శ్రీలీల...దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు'పెళ్లిసంద-డి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది.. ఈ భామ తెలుగు మూలాలు ఉన్న ముద్దుగుమ్మ అయినా కూడా స్టార్ హీరోల దృష్టిని ఆకర్షిస్తోంది.. హీరోయిన్‌గా టాలీవుడ్‌లో ధమాకాతో మంచి కమర్షియల్ హిట్ అందుకుంది.. దీంతో వెంటనే మూడు, నాలుగు సినిమాల్లో చేసే ఆఫర్లు అందుకుంది.. రికార్డుస్థాయి పారితోషికం కూడ అందుకుంటూ కెరీర్‌లో దూసుకెళ్తోంది.. కాగా ఈమధ్య షూటింగ్‌లతో బిజీగా ఉన్నా కూడా మరోవైపు ఫొటో షూట్స్‌తో అలరిస్తోంది.. అందాల ముద్దుగుమ్మ శ్రీలీల తాజాగా ఇలా లాంగ్ షాట్‌లో కనులవిందు చేసింది.. కలర్‌ఫుల్ డ్రెస్‌లో డిమ్‌లైట్‌లో శ్రీలీల కెమెరాకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

# విజయ్ ఆంటోనీ 'లవ్ గురు'

వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్‌లో హీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ అంటోనీ.. తన ప్రతి సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. . ఈ టాలెంటెడ్ హీరో విజయ్ అంటోనీ తొలిసారి రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జానర్‌లో నటిస్తున్నారు. రోమియో మూవీ తెలుగులో లవ్ గురు పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది..



ఈసినిమాలో మృణాళినిరవి హీరోయిన్‌గా నటిస్తోంది.. లవ్ గురు సినిమాను విజయ్ అంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ అంటోనీసమర్పణలో విజయ్ అంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈచిత్రం నుంచి 'చెల్లెమ్మవే.. ' అనే సిస్టర్ సెంటిమెంట్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు.. భరత్ ధనశేఖర్ సంగీతం అందిస్తునాననరు.. ఈచిత్రంలో హార్ట్ టచింగ్ సెంటిమెంట్ కూడా ఉంటుందని ఈ పాట తెలియజేస్తోంది.. ఈసినిమాను సమ్మర్‌లో విడుదల చేయబోతున్నారు. విజయ్ అంటోనీ ఈసినిమాతో మరింతగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.

# 'సైతాన్'..ఆట



చంద్రముఖి, కాంచన వంటి హారర్ థ్రిల్లర్ మూవీలు గొప్ప విజయం సాధించాయి.. ఇవన్నీ దెయ్యాల ఆత్మల చుట్టూ తిరిగే కథ.. ఇవే అంశాలన ఎవరు ఎంపిక చేసుకున్నా కానీ వాటన్నిటి కంటే భిన్నంగా ఒక థ్రిల్లర్ స్టోరీని ఎలా డ్రైవ్ చేయాలి? అనేదానికి ఇదిగో ఇపుడు వస్తున్న సైతానన..ఒక ఉదాయహరణ అంటున్నారు మేకర్స్.. తాజాగా సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ సైతాన్ ట్రైలర్ విడుదలైంది.. ట్రైలర్ ఇన్‌స్టెంట్ హిట్ అజయ్ దేవగన్, జ్యోతిక, మాధవన్ వంటి టాప్ స్టార్స్ నటించిన ఈ చిత్రం మంచి,చెడుల మధ్య జరిగే పోరాటం.. చెడుపై మంచి గెలుపు వంటి అంశాలతో తెరకెక్కింది.. రకరకాల మలుపులతో సాగుతున్న ఈ థ్రిల్లర్ మూవీలో మ్యాడీపాత్ర చాలా ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది.

# వెరైటీ వార్నింగ్‌తో అనన్య నాగళ్ల 'తంత్ర'

తమ సినిమాకి ఎ సర్టిఫికెట్‌రావటంపై తంత్ర టీం డిఫరెంట్‌గా రియాక్ట్ అయ్యింది.. మా సినిమాకు పిల్ల బచ్చాలు రావద్దని హెచ్చరిస్తూ 'ఎ' ని పెద్దగా హైలెట్ చేస్తూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్... నిజానికి ఇదొక సరికొతనత క్రియేటివ్ ప్రమోషనల్ స్ట్రాటజీ... అలాగే తమ సినిమా నుంచి హారర్ ఎలిమెంట్స్ థ్రిల్ చేస్తాయని మేకర్స్ తెలిపారు.. ఈసినిమాకు చిన్నపిల్లలు రావద్దని వారిస్తున్నారు.. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్‌కు మంచి మంచి స్పందన వచ్చింది.. హీరోయిన్ అనన్య నాగళ్ల పల్లెటూరి అమ్మాయిగా, క్షుద్రపూజలలకి గురైన బాధితురాలిగా టీజర్‌లో



కన్పించింది.. ధీరే ధీరే సాంగ్‌లో అందమైన ప్రియురాలిగా కుర్రాళ్ల మనసుని కొల్లగొడుతోంది. అనన్య నాగళ్లకు జోడీగా శ్రీహరి ఫ్యామిలీ నుంచి వచ్చిన ధనుష్ రఘుముద్రి మంచి స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నాడు. వీరే కాకుండా 'మర్యాదరామన్న'ఫేం సలోని,టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ తదితరులు నటిస్తున్నారని దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి తెలిపారు.. శ్రీకాకుళం జిల్లాలోని మార్మ్మాల గ్రామం నుంచి వచ్చిన ఈ దర్శకుడు వాల్ట్ డిస్నీలో పనిచేసే స్థాయికి ఎదిగి, సినిమా తీయాలన్న తన లక్ష్యాన్ని తంత్రతో సాధించారు.. ఫస్ట్ కాపీ మూవీస్, బిదవే ఫిల్మ్స్ బ్యానర్లు కలిసి రూపొందించాయి... ట్రైలర్‌ను త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు నరేష్ బాబు, రవిచైతన్య తెలిపారు.

# ఇండస్ట్రీ గర్వపడేలా దుబాయ్‌లో 'గామా' అవార్డుల వేడుక సన్నాహాలు

దుబాయ్‌లో ఏఎఫ్‌ఎం ప్రాపర్టీస్ ప్రజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డ్స్ 4వ ఎడిషన్ అంగరంగ వైభవంగా జరగనుంది. మార్చి 3న దుబాయ్‌లోని జబీల్ పార్క్‌లో ప్రతిష్టాత్మకంగా ఏఎఫ్‌ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా అవార్డుల వేడుకను నిర్వహించనున్నారు. చైర్మన్ కేసరి త్రిమూర్తులు ఈ వేడుకను నిర్వహించబోతున్నారు.. శుక్రవారంనాడు ఈ వేడుకకు సంబంధించి కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. జ్యూరీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, జ్యూరీ సభ్యులు విఎన్ ఆదత్య, రఘు కుంచె, నిర్మాత డీవీవీ దానయ్య, దర్శకుడు సాయి రాజేష్, ప్రసన్న, హీరోయిన్ డింపుల్ హయతి గామా అవార్డ్స్ సిఇఒ సౌరభ్, ఏఎఫ్‌ఎం ప్రాపర్టీస్ సుశీల్, ఫణిమాధవ్ కలిసి ఈ అవార్డుకు సంబంధించిన ట్రోఫీని లాంచ్ చేశారు. సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ, గతంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన గామా అవార్డ్స్‌కు అదిరిపోయే స్పందన వచ్చిందన్నారు. మధ్యలో మూడేళ్లపాటు కోవిడ్‌తోపాటు ఇతర కారణాలతో కేసరి త్రిమూర్తులు ఈ వేడుకను నిర్వహించలేకపోయారని తెలిపారు. కానీ ఈ సారి టాలీవుడ్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ అవార్డుల వేడుకను నిర్వహించబోతున్నారని తెలిపారు. 2021 నుంచి 2023 మధ్య కాలంలో విడుదలైన చిత్రాల నుంచి బెస్ట్ యాక్టర్, (మేల్, ఫిమేల్), బెస్ట్ మూవీ డైరెక్టర్ బెస్ట్ మ్యూజిక్ డైరరెక్టర్,



బెస్ట్ సింగర్ (మేల్, ఫిమేల్), బెస్ట్ బ్యాగ్రౌండ్ స్కోర్, బెస్ట్ లిరిక్స్, బెస్ట్‌సెలబ్రిటీ సింగర్, వంటి వివిధ కేటగిరీల్లో అవార్డులను అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమలో దర్శకుడు వివిఎన్ ఆదిత్య, నిర్మాత డివివి దానయ్య, రఘు కుంచె, గామా అవార్డుల సిఇఒ, డింపుల్ హయతి పెర్ఫామెన్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా ఉంటుందని తెలిపారు.. ఆస్కార్ పురస్కారం అందుకున్న కీరవాణి, చంద్రబోస్‌లకు ప్రత్యేకంగా గామా గౌరవ్ సత్కార్ అందించనున్నట్టు తెలిపారు.



# అందాల సెగలు!

రాయ్ లక్ష్మి స్టైలిష్ డ్రెస్‌లో అందాల సెగలు రాయ్ లక్ష్మి.. మెగా బ్రదర్స్‌తో ఐటమ్ సాంగ్‌లో చిందులేసి, టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. అంతేకాదు కాంచనమాల కేబుల్ టివి మూవీతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.. తెలుగులో అవకాశాలతోపాటు కోలీవుడ్‌కు వెళ్లింది.. ఇపుడు తమిళ, మలయాళం, బాలీవుడ్ చిత్రాల్లో బిజీగా గడుపుతోంది..మరో వైపు సోషల్‌మీడియాలోఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. అందాల ఆరబోత చేస్తున్న బ్యూటీల జాబితాలో ఈమె టాప్‌లో ఉంటోందఇ.. రకరకాల ఫోజుల్లో అందరగొడుతోంది.. బికినీల్లో దిగిన ఫొటోలతో కుర్రకారుకు మైకం తెప్పిస్తోంది.. తన లుక్స్‌తో నెట్టింగ సెగలు రాజేస్తోంది.. స్టైలిష్‌గా కన్పిస్తూనే వయ్యారాలు ఒలకబోస్తోంది.. ఓ రేంజ్‌లో హీట్ ఎక్కిస్తోంది... తాజాగా మరోసారి గ్లామర్ షో చేసింది.. క్యాండిల్ లైట్ డిన్నర్‌కు వెళ్లి ఫొటోలుషేర్ చేసింది.. గ్రే కలర్‌ఫుల్ డ్రెస్‌లోఅందాలు ఆరబోసింది.. ట్రెండీ హ్యాండ్ బ్యాగ్ పట్టుకుని కొంటెగా చూస్తూ కుర్రాళ్లను మాయ చేసేసింది..దీనికి సంబంధించిన ఫొటోలుఇపుడు వైరల్‌అవుతున్నాయి.

# 'గామి' నుంచి చాందినిచౌదరి ఫస్ట్‌లుక్


మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తాజాచిత్రం 'గామి'.. థియేట్రికల్ ట్రైలర్ మరో వారంలో ఫిబ్రవరి 29న విడుదల కానుంది.. వెరీటాలెంటెడ్ చాందినీ చౌదరి ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. శుక్రవారం పోస్టర్‌ద్వారా చాందిని పాత్రను జాహ్నవిగా పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. చాందిని కళ్లజోడుతో పెక్యులర్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంది.. ఫస్ట్‌లుక్



పోస్టర్‌లో ఆమె వీధుల్లో నడుస్తూ కన్పించింది.. చాందినితోపాటు విశ్వక్‌సేన్ చేసిన సాహస యాత్రను సినిమాలో అద్భుతంగా చూపించనున్నారు. మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడే అఘోరా పాత్రలో విశ్వక్‌సేన్ నటించారు.. విద్యాధర్ కాగిన దర్శకత్వంలో కార్తీక్ కల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రానికి క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. హారిక పెదాడ, మహ్మధన సమద్ నటిస్తున్నారు. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'లైన్ మ్యాన్' ఫస్ట్‌లుక్

తెలుగు, తమిళ సినిమాల్లో విభిన్నమైన సినిమాలు చేస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు హీరో త్రిగుణ్.. ఇపుడు ఆయన కన్నడ ఇండస్ట్రీలోనూ గ్రాండ్‌ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. ఈసినిమా 'లైన్ మ్యాన్'... వి.రఘుశాస్త్రి దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈసినిమాను కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకు సిద్ధంచేస్తున్నారు. మాండ్య ప్రాంతంలోని సమీప గ్రామాల్లోని అక్కడి వాతావరణాన్ని చక్కగా ఆవిష్కరిస్తూ, కామెడీ ప్రధానంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈచిత్రా నికి సంబంధించిన ఫస్ట్‌లుక్, మోషన్‌పోస్టర్‌ను మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా విడుదలచేశారు.. దీనికి ప్రేక్షకుల నుంచిస్పందన వచ్చింది.. ప్రమోషనల్ కంటెంట్ అందరిలోనూ ఆసక్తిని మరింతగా



పెంచింది.. ఓ లైన్‌మ్యాన్ జీవితంలోని ముఖ్యమైన , ఆసక్తికరమైన అంశాలను ఇందులో ఆవిష్కరించే ప్రయత్నం చేశారు.. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ సహా ఇతర ప్రధానాంశాలుఎలా ఉంటాయో? చూడాలనే ఆసక్తి అందరిలోనూపెరిగింది.. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, కన్నడ భాషల్లో మార్చి 15న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు.. కాజల్ కుందెర్,బి.జయశ్రీ, నివిక్ష నాయుడు, హరిణి శ్రీకాంత్, సుజయ్ శాస్త్రి, అపూర్వ శ్రీ తదితరులు నటిస్తున్నారు.

# జడ ఎలా వేస్తున్నారు?



దువ్వితే జుట్టు రాలిపోతుందని.. పైపైన చిక్కులు తీసి జడ అల్లేసేవారు చాలామందే కానీ, మాడుకి మర్దన చేసినట్లు సున్నితంగా దువ్వడమే కాదు.. మరికొన్ని జాగ్రత్తలూ తీసుకున్నప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా, అందంగా ఎదుగుతాయట.

- తల దువ్వితే.. 50-100 వెంట్రుకలు రాలడం సహజమే అంటారు వైద్యులు. అయితే, ఇంతకు మించి ఊడిపోతుంటే మాత్రం అనారోగ్యమో, పోషకాల లోపమో, శ్రద్ధవహించకపోవడమో నిర్ధరించుకోండి. ఇందుకు కారణాలు చాలానే ఉంటాయి. కాబట్టి పైపై పూతలే కాదు.. సమతులాహారం తీసుకోవడదంతో పాటు కురుల్ని శుభ్రంగా, చిక్కులు లేకుండా ఉంచుకోవడమూ తప్పనిసరి.
- కొందరు బలంగా దువ్వి, లాగి బిగుతుగా జడ వేస్తుంటారు. ఇలాంటప్పుడు జుట్టు మరింతగా రాలే అవకాశం ఉంది. అలానే, హడావుడిగానో, బలంగా ఒత్తిపెట్టో అదీ లేదంటే తడి తలమీద దువ్వేయడం చేసునతన్నా ఈ సమస్య తప్పకపోవచ్చు. బదులుగా, కాస్త సమయం తీసుకునైనా సరే. వెడల్పాటి పళ్లున్న దువ్వెనతోనో, వేళ్లతోనో చికునకలి తీశాకే హెయిర్‌స్టైలింగ్ చేసుకోండి. మరీ ఎక్కువ చిక్కు పడితే.. సీరమ్ రాసి విడదీయండి.
- సహజంగా నూనెల్ని విడుదల చేసే సెబేషియస్ గ్రంథులు దువ్వి నప్పుడు ప్రేరేపితమవుతాయి. దాంతో శిరోజాలు ఆరోగ్యంగా పెరుగుతాయి. అందుకే, మాడుపై దుమ్ము చేరకుండా తరచూ తలస్నానం చేయడంతో పాటు వెడల్పాటి దువ్వెనతో సున్నితంగా దువ్వడమూ ముఖ్యమే.
- దువ్వడమంటే నేరుగా మాడు నుంచే మొదలు పెడుతున్నారా? అదెప్పుడూ మంచి పద్ధతి కాదు. కింది నుంచి ఆరంభించి నెమ్మదిగా పైకి రావాలి. అప్పుడు కురులపై ప్రయోగించే బలం తగ్గుతుంది. ఫలితంగా ఊడదు. ఇంకా చిట్లడం, తెగడం లాంటి సమస్యలూ తగ్గుతాయి. □

# ఆశలు.. ఆశయాలకు అంతలోనే దూరమై..



ఆమె పేరు లాస్యనందిత. పిన్నవయసులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఎమ్మెల్యేగా గెలుపొందారు. తండ్రి సాయన్న ప్రోత్సహంతో అంచెలంచెలుగా ఎదుగుతూ, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందారు. అందరి ఆడపిల్లల్లా ఆమె ఎన్నో కలలు కన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, ఉద్యోగంలో స్థిరపడాలని అనుకున్నా, అప్పటకే తండ్రి సాయన్న రాజకీయాల్లో సీనియర్ నేతగా, ఎమ్మెల్యేగా ఉండడంతో తన దృష్టిని రాజకీయాల్లోకి మళ్లించారు. తండ్రి ప్రోద్బలంతో బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా పనిచేసారు. తండ్రి మరణంతో గత సంవత్సరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆపార్టీ ఎమ్మెల్యేగా కంటోన్మెంట్ నుంచి పోటీ చేసి, గెలుపొందారు. అతిపిన్నవయసులోనే ఎమ్మెల్యేగా శాసనసభలో ప్రవేశించి, నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు. ప్రజలకు సేవ చేయాలనే ఆమె ఆశయాలు, తపన తీరకుండానే శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణపాలయ్యారు.

లాస్య నందిత పేరు వినని వారు తెలంగాణలో లేరంటే అతిశయోక్తి లేదు. కంటన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న కూతురుగా, కవాడిగూడ కార్పోరేటర్‌గా ప్రజలందరి మన్ననలు పొందిన లాస్య నందిత గత సంవత్సరం సాయన్న మృతితో కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా బరిలో నిలిచి, గద్దర్ కుమార్తెను సైతం ఓడించి తండ్రికి తగ్గ తనయురాలిగా నిలిచింది. కానీ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఆమెను మృత్యువు వెంటాడుతోందా అన్నట్లు వరుసగా ప్రమాదాలు ఆమెను చుట్టు ముట్టాయి. రెండు నెలల క్రితం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆమె సికింద్రాబాద్‌లో ఒక ప్రైవేట్ కార్య క్రమానికి వెళ్లి, ఆమె లిఫ్ట్‌లో దాదాపూ మూడుగంటల సేపు ఇరుక్కుపోయారు. అక్కడ సిబ్బంది కష్టపడి లిఫ్ట్‌ను పగులకొట్టి ఆమెను రక్షించారు. అదే విధంగా మొన్న నల్లగొండ బీఆర్ఎస్ భారీ బహిరంగసభకు వెళ్లి వస్తున్న క్రమంలో సైతం ఆమె కారు ప్రమాదానికి గురై ఆమె స్వల్పంగా గాయపడిన విషయం తెలిసినదే.



రెండుసార్లు వరస ప్రమాదాల నుండి తప్పించుకున్న ఆమె మూడవ సారి మాత్రం తప్పించుకోలేక పోయారు. లాస్య ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురై ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.

**సాయన్న కూతురిగా:** లాస్య నందిత హైదరాబాద్‌లో జి.సాయన్న, గీత దంపతులకు 1986లో మూడవ కుమార్తెగా జన్మించారు. ఆమె కంప్యూటర్ సైన్స్‌లో బిటెక్ పూర్తి చేసింది. ఆమె కుటుంబ బాధ్యతలు తన భుజస్కంధాలపై వేసుకుని, ఒకవైపు తండ్రి వ్యాపారం, మరోవైపు రాజకీయాలలో సైతం తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నారు. తండ్రి సాయన్న అంటే లాస్య నందితకు ఎంతో ప్రాణం. సాయన్న అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఉన్నప్పటికీ ఏమాత్రం తొణకకుండా, రాత్రనకా, పగలనకా ఒక కొడుకులా తండ్రి దగ్గర ఉండి అన్నీ తానై చూసుకుంది. సాయన్న మూడుసార్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయసాధించటం వెనుక లాస్య నందిత కృషి కూడా ఎంతో ఉంది. రాజకీయాలలో ఎంతో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆమెను పార్టీ గుర్తించి, సాయన్న మరణానంతరం కంటోన్మెంట్ బాధ్యతలు ఆమెకు అప్పగించారు.

**కార్పొరేటర్‌గా :** 2016లో కవాడిగూడ కార్పోరేటర్‌గా పోటీ చేసే అవకాశం పొందిన ఆమె విజయం సాధించి, కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. తండ్రి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, తాను కవాడిగూడ కార్పోరేటర్ అవటంతో స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో కవాడిగూడ దగ్గరలో ఆమె నివసించే వారు. స్థానికంగా ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే వెళ్లి వారిని పరామర్శించి, చేయగలిగిన సాయం చేస్తూ ఉండటం ఆమె ప్రత్యేకత. వయస్సు చిన్నదే అయినప్పటికీ, తండ్రి నుండి రాజకీయాలను అభ్యసించిన ఆమె కార్పొరేటర్‌గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. 2021లో పరిస్థితులు అనుకూలించకపోవటంతో ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఓటమి పాలయిన ఆరు డివిజన్లలో కవాడిగూడ కూడా ఒకటి. కార్పోరేటర్‌గాఓటమి పాలయినప్పటికీ ఏమాత్రం నిరాశ చెందకుండా అనారోగ్యంతో ఉన్న తండ్రికి వెన్నంటే



ఉండి, తండ్రి బాధ్యతలను పూర్తిగా ఆమె భుజాలపై వేసుకుంది. 2023 ఫిబ్రవరిలో సాయన్న మృతి చెందటంతో ఆమెను బాగా కృంగతీసింది.

**ఎమ్మెల్యేగా:** తండ్రి మరణం ఒకవైపు కృంగతీస్తున్నప్పటికీ, తండ్రి ఆశయాల సాధనకై కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పార్టీ అధిష్టానం అవకాశం ఇచ్చిన వెంటనే కాదనకుండా అంగీకరించి బరిలో నిలిచిన ఆమె ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెలపై అఖండ విజయం సాధించారు. చిన్నవయసులో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆమె సాయన్నకు తగ్గ కూతురిగా అందరి మన్ననలు పొందుతూ, ఎమ్మెల్యేగా మూడు నెలలు కూడా గడవక ముందే, తండ్రి చనిపోయిన ఏడాదికే తాను కూడా మృతి చెందటం విచారకరం. లాస్య మృతితో తెలంగాణ రాష్ట్రంతోపాటు అటు కంటోన్మెంట్ ప్రాంతంలో, ఇటు కవాడిగూడ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**- పొన్నపల్లి నాగవాణి**

# అదిరే పట్టుకు కొత్త లుక్కు!

సంప్రదాయ వేడుకలేవైనా పట్టు లంగా, ఓణీలు, చీరల్లో కుందనపు బొమ్మల్లా మెరిసిపోయే అమ్మాయిలదే హవా. ఎంత మోడరన్ అమ్మాయికైనా పట్టు తెచ్చే వన్నే వేరు మరి! అలాగని పాత పద్ధతుల్లోనే ఎందుకు కొనసాగాలి? కొత్తదనం అద్దేద్దామంటోంది యువతరం. అందుకే ఆధునిక హంగులను అద్దేస్తోందిలా. పరికిణీలు పట్టువే! వాటికి పెప్లమ్, రఫెల్ జాకెట్లు, లాంగ్ స్లీవ్ టాపులను జోడిస్తున్నారు. లేదంటారా కాంట్రాస్ట్ బ్లౌజు..

నెట్, జార్జెట్ ఓణీలను జత చేసి స్టైల్ లుక్ తెచ్చేస్తున్నారు. అయితే ఇందుకు వారి ఎంపిక పట్టు చీరలే. కంచి, నారాయణ పేట, ఆరణి, బనారస్..నచ్చిన పట్టు చీరను ఎంచుకొని, ఆ చీర మొత్తాన్నీ పరికిణీ చేసేస్తున్నారు. మెచ్చిన విధంగా చిన్న, పెద్ద కుచ్చిళ్లతో డిజైన్ చేయించు కుంటున్నారు. □



# అందానికి 'టీ'

కొంతమంది తమ రోజును బ్లాక్ లేదా గ్రీన్‌టీతో ప్రారంభిస్తారు. కానీ అదే టీని మన సౌందర్య సంరక్షణ కోసం ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసా..

- చర్మం పొడిబారినప్పుడు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు చల్లని గ్రీన్‌టీతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై మురికి తొలగిపోయి, చర్మం పొడిబారే సమస్య కూడా తగ్గుతుంది. దీంతో చర్మం తాజాగా కనిపిస్తుంది.
- వాడేసిన టీ-బ్యాగులను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి వాటిని కాసేపు కళ్లపై పెట్టుకొని చూడండి. ఇలా చేయడం వల్ల కళ్ల వాపు తగ్గుతుంది. నల్లటి వలయాల సమస్య కూడా దూరం అవుతుంది.
- తలస్నానం చేసే ముందు బ్లాక్ టీని తలంతా రాసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తరువాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే జుట్టు చిట్లడ తగ్గుతుంది. అలాగే జుట్టుబాగా పెరుగుతుంది.
- వ్యాక్సింగ్ చేసుకున్నప్పుడు కొన్నిసార్లు చర్మం ఎర్రగా కందిపోయి దురదగా అనిపించొచ్చు. సమస్య ఉన్నచోట చల్లని టీ-బ్యాగుల్ని కాసేపు ఉంచడం వల్ల ఉపశమనంగా అనిపిస్తుంది. కొందరిలో పాదాలకు ఎక్కువ చెమట పట్టడం వల్ల వాటి నుంచి దుర్వాసన వస్తుంటుంది. ఇలాంఇవారు పెద్ద గిన్నెడు నీళ్లలో రెండు కప్పుల గ్రీన్‌టీ డికాక్షన్ వేసి బాగా వేడి చేయాలి. □

# పిల్లల్లో రుమాటిక్ ఫీవర్ -2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

వ్యాధి లక్షణాలు కొందరిలో ఎటువంటి ప్రభావాన్ని చూపవు. వీటినే మైనర్ వ్యాధి లక్షణాలు అంటారు. మరి కొందరిలో వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. వీటినే మేజర్ వ్యాధి లక్షణాలు లేదా ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్ అని అంటారు. రుమాటిక్ జ్వరం తీవ్రంగా వచ్చినప్పుడు 6 వారాల నుండి 6 నెలల కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు 20-30 సంవత్సరాలకి గుండెకి కాంప్లికేషన్స్ కల్గిస్తాయి. దీన్నే రుమాటిక్ హార్ట్ డిసీజ్ అంటారు. ఈ వ్యాధి యుఎస్‌లో అరుదుగా, ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**రిస్క్:** 5-15 సంవత్సరాల మధ్య పిల్లలు, పేదరికం, అపరిశుభ్రత, మురికి వాడలో గుంపులుగా లేదా జనసమర్థ్యమున్న ప్రాంతాలు, ఇమ్యూనిటీ తక్కువగా వున్న వారిలో, వంశంలో ఎవ్వరికైనా రుమాటిక్ ఫీవర్ ఉన్నప్పుడు, పిల్లల్లో పోషకాహార లోపం ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గుండె కవాటాలు దెబ్బతినడం, ఏట్రియల్ ఫైబ్రిలేషన్, కొరియా, స్ట్రోక్, గుండె కండరాలు దెబ్బతినడం, హార్ట్ ఫెయిల్యూర్, మరణం, న్యూరాలాజికల్ ప్రాబ్లమ్స్, ఆర్థ్రయిటిస్, చర్మవ్యాధులు వంటి కాంప్లికేషన్స్ 50% మందిలో కన్పిస్తాయి.

**వ్యాధి నిర్ధారణ :** స్ట్రెప్‌టెస్ట్, కల్చర్‌టెస్ట్, రక్త పరీక్షలు (ఈఎస్ఆర్,సి రియాక్టివ్ ప్రోటీన్), గుండె పరీక్షలు (ఇసిజి, ఎకో), అల్ట్రా సౌండ్ పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు.

**చికిత్స :** ఆంటిమయాటిక్ థెరపీ 5-10 సంవత్సరాలు వైద్య పర్యవేక్షణలో వ్యాధి నిర్ధారణఐ తర్వాత వాడాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్‌ని కంట్రోల్ చేయడానికి, ఇమ్యూనిటీని పెంపొందించడానికి పోషకాహారం ఇవ్వాలి. అవసరమైన ఇన్‌ఫ్లయేటరీ మెడిసిన్స్, ఇంజెక్షన్స్, కార్టికోస్టీరాయిడ్స్ ఇవ్వాల్సి ఉంటుంది. దగ్గేటప్పుడు, తుమ్ములున్నప్పుడు చేతుల పరిశుభ్రత పాటించాలి. ముఖానికి మాస్క్ ధరించాలి. బెడ్ రెస్ట్ తీసుకోవాలి.1944లో జోన్స్ అనే శాస్త్రవేత్త రూపొందించిన నిర్ధారణ ప్రమాణాల్ని ప్రజల స్థితిగతుల్ని పెంపొందించాలి. తగిన వైద్య సదుపాయాలు కల్పించాలి.

**హోమియో మందులు:** ఆరంమెట్ : కీళ్ల వాపు ఒక దాని తర్వాత ఒక కీలుకి కన్పించి రూమాటిక్ హార్ట్ డిసీజ్ వస్తుంది. చెమటలు, ఆయాసం, కాళ్ళు ముఖం వాపు జీవితంపై విరక్తి, డిప్రెషన్ బాధలుంటాయి.

**బ్రయోనియా:** కీళ్లు వాచి ఎర్రగా ఉండి కదిలినా బాధగా ఉండి కీళ్ళల్లోని సైనోవియల్ పొర దెబ్బతిని ఆర్థ్రయిటిస్



75% మందిలో వస్తుంది. నాలుక పొడారి ఉంటుంది.

**స్పైజీలియా :** చల్లదనం, తేమ వాతావరణం పడక పోవడం వల్ల గుండె దడ, గుండె లోపలి కవాటాలు, కండరాలు దెబ్బ తీనడం వల్ల వచ్చే ఛాతీ నొప్పి, గుండె పోటుకిది మంచి మందు.

**ఎకోనైట్: ...** ప్రారంభదశల్లో ఉన్నట్టుండి తీవ్ర జ్వరం ఆందోళన అస్థిమితంతో వచ్చినపుడు వాడదగ్గ మందు. ఓర్చుకోలేని కీళ్ళల్లో పోట్లు, నొప్పులతో తిమ్మిర్లు, చర్మం పొడారి, బుగ్గలు ఎర్రబారి ఉంటాయి. గుండె దెబ్బతిన్న వారిలో రాత్రిళ్ళు ఛాతీలో బరువు వంటి లక్షణాలుంటాయి.

ఇవేగాక వ్యాధి లక్షణాల్ని బట్టి బెల్లడోనా, రూస్టాక్స్, పల్సటిల్లా, లేకసిస్, కాలీబైక్, ఆర్స్ ఆల్బ్ మందుల్ని వైద్య పర్యవేక్షణలో సకాలంలో వాడాల్సి ఉంటుంది. □

# కళ్లు ఎర్రబడుతుంటే..

కళ్లు తగినంత కన్నీటిని ఉత్పత్తి చేయనప్పుడూ, లూబ్రికేషన్ అందనప్పుడూ డ్రై ఐ సింద్రోమ్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఒక్కోసారి కళ్లలో మంట, దురద, ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం జరుగుతుంది. వీటి నుంచిఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలను పాటిస్తే సరి.

**శుభ్రం చేయడం..** కాటన్ వస్త్రాన్ని గోరువెచ్చని నీళ్లలో ముంచి నీటిని పిండాలి. కళ్లపై ఐదు నిమిషాలు ఉంచి, వృత్తాకారంలో కనురెప్పలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కంటిలో ఉండే దుమ్మూధూళీ బయటకు వచ్చేస్తాయి. ఇలా రోజులో కనీసం మూడు సార్లు చేయాలి.

**కొబ్బరినూనె..** కళ్ల తేమను కోల్పోకుండా ఇది కాపాడుతుంది. అంతేకాదు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పొడిబారడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కొబ్బరి నూనెలోఁ దూదిని ముంచి మూసి ఉననన కనురెప్పలపై 15 నిమిషాలు ఉంచాలి. ఇలా ఉపశమనపం కలిగేంత వరకూ రోజులో ఎన్నిసార్లైనా చేయవచ్చు.

**కలబంద గుజ్జు :** ఇందులో ఉండే ఆల్కలీన్ గుణాలు కళ్లను తేమపూరితం చేస్తాయి. దీనిలోని మాయిశ్చరైజింగ్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎరుపు తద్వారా వచ్చే వాపును తగ్గిస్తాయి. ఇందుకుగానూ కలబంద గుజ్జు తీసుకుని కంటి చుట్టూ సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటిలో శుభ్రం చేస్తే సరి. రోజుకి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.



**రోజ్‌వాటర్ :** ఒత్తిడి వల్ల అలసిపోయిన కంటికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. విటమిన్-ఎ లోపం వల్ల కళ్లు పొడిబారుతుంటాయి. రోజ్‌వాటర్‌లో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. గులాబీ నీళ్లలో దూది ఉండల్ని నాననివ్వాలి. వాటిని కళ్లపై పదినిమిషాలు ఉంచాలి. తరవాత చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. రోజులో కనీసం మూడు సార్లు చేస్తే సమస్య తగ్గుతుంది.

**పోషకాహారం :** పైవాటితోపాటు కంటి ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని రకాల ఆహారపదార్థాలను తీసుకుంటే మంచిది. చేపలు, అవిసెలు, వాల్‌నట్స్‌తోపాటు ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలుండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటిలో తేమ పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. □

# ఆదర్శ మార్గాలు

కాలాన్ని దైవంగా భావిస్తూ సాగడానికి, కుటుంబ వ్యవస్థ సవ్యంగా నడపటానికి రామాయణ, భారత, భాగవతాది ఇతిహాస పురాణాల్లో ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. రాముడు సోదరులతో సఖ్యంగా ఉన్న తీరు, తమ్ములు అన్నను గౌరవించిన తీరు. ఇవన్నీ ప్రతి తరంలోనూ పెద్దలు ముందు తాము తెలుసుకుని, అనుసరించి చిన్నలకు చెబుతుండాలి. యాగరక్షణకు శ్రీరాముణ్ణి మాత్రమే పంపమని విశ్వామిత్రుడు దశరథుణ్ణి కోరితే.. లక్ష్మణుడు స్వచ్ఛందంగా అన్న సేవకోసం అడవులకు బయల్దేరాడు. కైకేయి ఆదేశం మేరకు శ్రీరాముడు అరణ్యాలకు వెళ్తుంటే.. సొంత సుఖాలను వదులుకొని లక్ష్మణుడు పద్నాలుగేళ్లు అన్నను వెన్నంటే ఉన్నాడు. మహా భారతంలో యక్ష ప్రశ్నల సందర్భం కూడా సోదర బంధాన్ని ప్రతిబింబిస్తుంది. యక్షమాయ వల్ల భీమార్జున నకుల సహదేవులు మరణించినప్పుడు ధర్మరాజు యక్షప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాడు. దానికి మెచ్చిన యక్షుడు మరణించిన వారిలో ఒక్కరిని మాత్రమే బతికిస్తానన్నాడు. ధర్మరాజు నకులుణ్ణి కోరుకున్నాడు. అంతులేని బలపరాక్రమవంతులైన భీమార్జునులను కాదని,నకులుణ్ణే ఎందుకు కోరావని-యక్షుడు అడిగాడు. కుంతికి జన్మించిన వారిలో తాను బతికే ఉన్నానని, సవతి తల్లి మాద్రి కొడుకుని కూడా బతికించడం తన బాధ్యత కనుక అలా కోరానన్నాడు ధర్మరాజు. ఆయన మాటల్లో ధర్మం కుటుంబానికి ఇచ్చిన ప్రాధాన్యత, సోదరబంధ సౌందర్యం కనిపించడంతో.. యక్షుడు సంతోషించాడు, అందరినీ బతికించాడు. ఇవి కొన్ని ఉదాహరణలే ఇలా కుటుంబసభ్యులందరూ ఒకరి కష్టంలో ఒకరు పాలు పంచుకోవటం, సుఖసంతోషాల్లో కలిసి ఆనందించటం అనే తత్త్వం ప్రపంచవ్యాప్తంగా పెరగాలి. కాలం విలువను తెలుసుకుని జీవితాన్ని సార్థకం చేసుకోవాలననదే ఆధ్యాత్మిక వేత్తల లక్ష్యం. ఈ లక్ష్య సాధనలోనే అనంతమైన ఆనందం,విశ్వశాంతి ఇమిడి ఉన్నాయి. □

ఆధ్యాత్మికం

# తోటకూర గారెలు



**కావల్సినవి :...** లేత స్వీట్ కార్న్ గింజలు, లేత తోటకూ ఆకులు-రెండున్నర కప్పుల చొప్పున (శుభ్రం చేసి పెట్టుకోవాలి) అల్లం-కొద్దిగా, వెల్లుల్లి రెమ్మలు-7, ఉప్పు-తగినంత, జీలకర్ర- ఒక టీ స్పూన్, సోంపు - అర టీస్పన్ , ఉల్లిపాయ ముక్కలు - అరకప్పు (చిన్నగా కత్తిరించుకోవాలి), బియ్యప్పిండి-పావు కప్పు, పచ్చిమిర్చి-4 (చిన్నగా తరగాలి), నూనె-సరిపడా.

**తయారీ విధానమిలా :** ముందుగా మిక్సీలో స్వీట్ కార్న్, వెల్లుల్లి రెమ్మలు, అల్లం, తోటకూర ఆకులు ఒక బౌల్లోకి తీసుకుని.. జీలకర్ర, సోంపు, బియ్యంప్పిండి, ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర ఇచ ముక్కలు, ఉప్పు వేసుకుని బాగా కలుపుకోవాలి. మిశ్రమం మరీ జారుగా ఆరితే బియ్యప్పిండి పెంచుకోవచ్చు. వీటిని చిన్న చిన్న వడల్లా చేసుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. □

# నాలుగోటెస్టులో చెలరేగిన జోరూట్!



## 302/7 స్కోరువద్ద ముగిసిన తొలిరోజు మ్యాచ్

**రాంచి:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నాలుగో టెస్టు శుక్రవారం ఆసక్తికరంగా ప్రారంభం అయింది. మ్యాచ్‌లో నిర్వహించిన టాస్ గెలిచి ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్‌చేసింది. తొలిసెషన్‌లోనే ఐదు వికెట్లు తీసిన భారత్‌ప్రత్యర్థి జట్టును ఒత్తిడికి గురిచేసింది. కానీ సీనియర్ బ్యాటర్ జోరూట్ పట్టుదలతో బ్యాటింగ్‌చేయడంతో ఆజట్టు రికవరీ అయింది. రూట్‌సెంచరీతో రాణించగా బెన్ ఫోక్స్, ఒలీ రాబిన్సనన్‌లు ఆతడికి తోడ్పడ్డారు. దీనితో ఇంగ్లండ్ తొలిరోజు ఆటముగిసే సమయానికి 302/7తో నిలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్‌కు దిగింది. అయితే డెబ్యూ ప్లేయర్ ఆకాశ్‌దీప్ ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. తన ఫస్ట్ స్పెల్‌లోనే మూడు వికెట్లు తీసిన బౌలర్ ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టాడు. తర్వాత స్పిన్నర్లు కూడా ఇతడికి తోడు కావడంతో తొలి సెషన్‌లోనే ఇంగ్లండ్ ఐదు వికెట్లు నష్టపోయింది. దీనితో చివరకు 112/5తో నిలిచింది. భారత బౌలర్ల జోరుచూస్తుంటే ఇంగ్లండ్ రెండోసెషన్ లోనే ఆలౌట్ అవుతుందా అనిపించింది. అయితే ఈసిరీస్‌లో చెప్పుకోదగిన ప్రదర్శనచేయని ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్ పట్టుదలతో బ్యాటింగ్‌చేసాడు. ఇన్నిరోజులు బజ్‌బాల్ స్టైల్‌లో ఆడేందుకు ప్రయత్నించి ఔట్‌అయిన ఈ బ్యాటర్ ఈసారి మాత్రం తనస్టైల్‌లో బ్యాటింగ్‌చేసాడు. అసలైన టెస్టు బ్యాటింగ్‌చేసాడు. ఈ క్రమంలో వికెట్‌కీపర్ బెన్‌ఫోక్స్ 47తో కలిసి 113 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. ఇద్దరూ రాణించడంతో ఇంగ్లండ్ ఇక రెండోసెషన్‌లో మరో వికెట్ నష్టపోలేదు. మూడోసెషన్ ప్రారంభంలో బెన్‌ఫోక్స్, ఆతర్వాత టామ్ హార్లీ 13పరుగులకే ఔట్ అయినా జోరూట్ మాత్రం నిలిచాడు. పేసర్ ఒలిరాబిన్సనన్ 31తో కలిసి అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 57 పరుగులుజోడించాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో 31వ సెంచరీని పూర్తిచేసుకున్నాడు.జోరూట్. దీనితో జట్టుస్కోరునుసైతం 300 దాటించాడు. ఫలితంగా తొలిరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ 302/7తో నిలిచింది. ప్రస్తుతం జోరూట్ 222 బంతుల్లో 106 పరుగులుచేస్తే ఒలిరాబిన్సన్ 60 బంతుల్లో 31 పరుగులతో క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్‌దీప్ మూడు, మహ్మద్‌సిరాజ్ రెండు,రవీంద్రజడేజా, అశ్విన్‌లు చెరొక వికెట్‌తీసారు.



## అట్టహాసంగా మహిళా ప్రీమియర్ లీగ్‌ప్రారంభం

**బెంగళూరు:** మహిళా ప్రీమియర్‌లీగ్‌లో తొలిమ్యాచ్ ఘనంగాప్రారంభం అయింది. అన్ని జట్ల మహిళా క్రికెటర్లతో బాలివుడ్ స్టార్లు స్టెప్పులువేసి ఉర్రూతలూగించారు.మొత్తం ఐదు ఫ్రాంచైజీలు ఈప్రీమియర్‌కప్‌కోసం పోటీపడుతున్నాయి. షారూక్‌ఖాన్, షాహిద్‌కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా, కార్తిక్ ఆర్యన్, టైగర్‌ష్రాప్ తమ ప్రదర్శనలతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్నారు. ఆర్సీబీ కెప్టెన్ స్మృతిమంధాన, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ డ్యాన్స్‌లు వేసారు. షారూక్‌ఖాన్‌తో కలిసి కెప్టెన్లు అందరూ కూడా ఫోటోలుకు ఫోజులిచ్చారు. తొలిమ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌తో రన్నరప్ ఢిల్లీకేపిటల్స్ తలపడుతున్నాయి. టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హర్మన్ ప్రీత్ బౌలింగ్ ఎంచుకుంది. గత ఏడాది తరహాలోనే ఐదు ఫ్రాంచైజీలున్నాయి. ముంబయి, ఢిల్లీతో పాటు ఆర్సీబీ, గుజరాత్ జెయింట్స్, యూపి వారియర్స్ ఈసీజన్‌కు వచ్చాయి. ముంబయిలోని డీవైపాటిల్, బ్రబౌర్న్ మైదానాల్లో తొలిసీజన్ జరిగితే ఈసారి బెంగళూరు చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ మైదానంలో మ్యాచ్‌లు జరుగుతాయి. బెంగళూరులో మొదట 11 మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా 11 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 17న ఫైనల్‌తో ఈసీజన్‌ముగుస్తుంది. తొలిమ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ మహిళలు రరెండు వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. మ్యాచ్‌లో బౌలింగ్‌తో ఢిల్లీకేపిటల్స్‌ను ఇరుకునపెట్టాలనిచూస్తున్నా ఢిల్లీజట్టు లాఘవంగా బ్యాటింగ్‌చేసింది.

## సిసిఎల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

### మార్చి 1నుంచి 3 వరకు ఉప్పల్‌లో మ్యాచ్‌లు

### హాజరుకానున్న బాలీవుడ్,టాలీవుడ్,కోలీవుడ్ తారలు

### హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** సెలబ్రిటీ క్రికెట్‌లీగ్ (సిసిఎల్)కు అతిథ్యమిచ్చేందుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం ముస్తాబు అవుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్ రావు వెల్లడించారు. ఈలీగ్ తొలిఅంచే మ్యాచ్‌లు షార్జాలో జరుగుతుండగా, వచ్చేనెల 1వ తేదీ నుంచి 3వతేదీవరకు జరగనున్న రెండో అంచె పోటీలు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్నట్లుచెప్పారు. ఈలీగ్‌లలో ఆడేందుకు బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తో పాటు దేశంలోని పలువురు సినీ ప్రముఖులు తారలు హైదరాబాద్‌కు విచ్చేయనున్నారని చెప్పారు.

**10వేలమంది కాలేజీ విద్యార్థులకు ఫ్రీ ..**

ఈమ్యాచ్‌లను హైదరాబాద్, తెలంగాణ కాలేజీ విద్యార్థులకు ఉచితంగా చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్మోహన్‌రావు తెలిపారు. దీంతో రోజుకు పదివేలమంది కాలేజీ (ఇంటర్మీడియట్, డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్, మెడికల్)విద్యార్థులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతిస్తామని చెప్పారు. ఆసక్తిగల కళాశాలల ప్రిన్సిపల్స్ ఈనెల 27లోపు హెచ్‌సిఎ ఈమెయిల్‌కు తమ విద్యాసంస్థల నుంచి ఎంత మంది వస్తున్నారో విద్యార్థుల పేర్లతో సహా పంపించాలన్నారు. స్క్రూట్నీ అనంతరం తమ సిబ్బంది వారికి ప్రత్యుత్తరం ఇస్తారని తెలిపారు. మ్యాచ్‌లకు వచ్చే విద్యార్థులు ఐడీకార్డులతో రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌లో ఆరు మ్యాచ్‌లు ..**

హైదరాబాద్‌లో మొత్తం ఆరుమ్యాచ్‌లు జరగనున్నాయని జగన్‌మోహన్‌రావు చెప్పారు. ఇందులో హీరో అక్కినేని అఖిల్ కెప్టెన్సీలోని టాలీవుడ్ టీమ్ తెలుగు వారియర్స్ కూడా ఆడుతుందన్నారు. రోజుకు రెండుమ్యాచ్‌ల చొప్పున మూడ్రోజులు ఆరుమ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముంబై హీరోస్, కేరళ స్ట్రయికర్స్, భోజ్‌పురి దబాంగ్స్, బెంగాల్ టైగర్స్, చెన్నై రైనోస్, కర్ణాటక బుల్డోజర్స్, పంజాబ్ ధీషేర్ జట్లు తలపడనున్నాయని తెలిపారు.



## సెంట్రల్ కాంట్రాక్టునుంచి ఇద్దరు స్టార్లకు ఉద్వాసన

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టుకుప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లు దేశవాళీ టోర్నీలపై ఆసక్తి చూపించకపోవడం ఇటీవల తీవ్రచర్చకు దారి తీసింది. యువ ఆటగాళ్లు ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్ ఎలాంటి సహేతుకమైన కారణల్లేకుండానే రంజీలు ఆడకపోవడాన్ని బిసిసిఐ తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే వారిపైచర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిసెంట్రల్ కాంట్రాక్టుల జాబితానుంచి ఇద్దరినీ తొలగించనున్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్టర్లు 2023-24 సీజన్‌కుగాను సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్ల ఫైనల్ లిస్ట్ సిద్ధంచేసింది. త్వరలోనే బిసిసిఐ ప్రకటన జారీచేస్తుంది. ఈ జాబితాలో ఇషాన్, శ్రేయస్‌లను తొలగించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ హెచ్చరికలను పట్టించుకోకుండా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండటం వల్లే వారిపై ఈచర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నాయి.

2022-23 సీజన్‌లో ఇద్దరికీ బిసిసిఐ కాంట్రాక్టులిచ్చింది. సీకేటగిరీలో ఇషాన్ ఏడాదికి కోటి, బికేటగిరీలో శ్రేయస్ మూడు కోట్లు అందుకన్నాడు. మానసిక అలసటతో ఉన్నానని టీమిండియాకు ఇషాన్ దూరం అయ్యాడు. రంజీలకు ఆడాలని బోర్డుచెప్పినా పట్టించుకోలేదు. అయ్యర్‌కూడా ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ సందర్భంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఫిట్‌నెస్ సాధించాలని బిసిసిఐ స్పష్టంచేసినా పట్టించుకోలేదని అందుకే తొలగించ నున్నట్లు తెలుస్తోంది.

## అంచనాలు దాటేసిన ఆకాశ్‌దీప్



**రాంచి:** ఇంగ్లండ్ వర్సెస్ భారత్‌మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో డెబ్యూకాప్ అందుకున్న బెంగాల్ పేసర్ ఆకాశ్‌దీప్ అంచనాలు దాటేసాడు. ఇంగ్లండ్ టాపార్డర్‌ను కకావికలంచేసి తన అరంగేట్రాన్ని ఘనంగా చాటుకున్నాడు. బుల్లెట్ లాంటి బంతులతో తొలిమూడు వికెట్లు తీసి ఔరా అనిపించాడు. బుమ్రా స్థానాన్ని భర్తీచేస్తూ సెలక్టర్ల నమ్మకం నిలబెట్టాడు. రాంచీలో ఆతడి స్పెల్‌చూసినవాళ్లు పేసర్ దొరికాడని ఆకాశ్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు.

ఆకాశ్‌దీప్ సొంతూరు బీహార్‌లోని ససారాం. తండ్రి రాంజీసింగ్ ఓ స్కూలుటీచర్ ఆయన కొడుకును చదువుపై దృష్టిపెట్టాలని పదేపదే చెప్పేవాడు. కానీ ఆకాశ్‌కు క్రికెటర్‌కావాలని కలగా ఉండేంది. 2007లో టి20 ప్రపంచకప్‌ను టీవీలోచూసాక మరీ పెరిగింది. దుర్గాపూర్‌లోని తన అంకుల్ వద్దకువెళ్లి అకాడమీలో బ్యాటర్‌గాచేరాడు. కోచ్‌లుబౌలర్‌గా రాణిస్తావనడంతో బౌలింగ్‌మీద ఫోకస్ పెంచాడు. పక్షవాతంతో తండ్రి మరణించిన కొన్నిరోజులకే ఆకాశ్‌సోదరుడు కూడా చని పోయాడు. ఈరెండు విషాదాలతో ఆకాశ్ సొంతూరుకు వెళ్లిపోయాడు. తర్వాత మూడేళ్ల తర్వాత అంకుల్‌చొరవతో బెంగాల్ యునైటెడ్ క్లబ్‌లోచేరాడు. అప్పటినుంచి నిలకడగా రాణించిన ఆకాశ్ 2019లో రంజీ జట్టుకు ఎంపికయ్యాడు. రంజీల్లో అద్భుతప్రదర్శనచేసిన ఆకాశ్‌దీప్‌ను 2021 ఐపిఎల్ వేలంలో ఆర్సీబీ కొనుగోలుచేసింది. ఆ తర్వాత 2022లో ఆసియా క్రీడల జట్టుకు కూడా ఎంపికయ్యాడు.

# ఆ వ్యాపారం నుంచి పేటిఎం ఔట్..

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశీయ పేమెంట్స్ ఫిన్ టెక్ స్టార్టప్ కంపెనీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వ్యాపారం ఆర్‌బిఐ కఠిన ఆంక్షల కారణంగా కకావికలం అయింది. దీంతో కంపెనీ వ్యాపారం ఊహించిన దానికంటే ఎక్కువగానే ప్రభావితం అవుతోంది. సంక్షోభంలో చిక్కుకున్న పేటిఎం పేమెంట్స్ బ్యాంకు తాజాగా ఫాస్టాగ్ వ్యాపారం నుంచి వైదొలగిన విషయం విదితమే. ఇది పరోక్షంగా ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు వంటి ఇతర పోటీదారులకు భారీగా కస్టమర్లను అందిస్తోంది. ఎయిర్‌టెల్ రానున్న 4 నెలల కాలంలో కొత్తగా 10 లక్షల మంది వినియోగదారులకు పొందనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15, 2024 నాటికి దాదాపు 1.5 మిలియన్ల యాక్టివ్ ఫాస్టాగ్ కస్టమర్ బేస్ కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పేటిఎం పేమెంట్స్ బ్యాంకు మొత్తంగా 8 మిలియన్ ఫాస్టాగ్‌లను జారీ చేసినట్లు వెల్లడైంది. ఇదిఅత్యధిక సంఖ్య. ఫిబ్రవరి 16న భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి ఇటీవల ఆదేశానుసారం పేటిఎం ఫాస్టాగ్ కస్టమర్‌లు తమ ప్రస్తుత బ్యాలెన్స్‌లను ఉపయోగించడానికి అనుమతించబడ్డారు. అయితే వారు కొత్తగా బ్యాలెన్స్ యాడ్ చేయకుండా నిరోధించబడిన విషయం విదితమే. ఉన్న బ్యాలెన్స్ వినియోగించుకునేందుకు ఎలాంటి డెడ్‌లైన్ తేదీని పెట్టలేదు. ఈ క్రమంలోనే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్‌లను జారీచేయడానికి అధికారం ఉన్న బ్యాంకులు జాబితా నుంచి పిపిబిఎల్‌ని తొలగించింది. ఫాస్టాగ్ సేవల కోసం ఎన్‌హెచ్‌ఎఐ జాబితా చేసిన బ్యాంకుల్లో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, బంధన్ బ్యాంకు, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సిటీయూనియన్ బ్యాంకు, కాస్మోస్ బ్యాంకు సహా మరిన్ని ఉన్నాయి. అయితే పేటిఎంపేమెంట్స్ బ్యాంకు సంక్షోభం తమకు భారీ స్థాయిలో కొత్త వినియోగదారులను అందిస్తుందని ఒక ప్రైవేట్ బ్యాంకు అధికారి వెల్లడించారు. ఫాస్టాగ్ ద్వారా వాహనం టోల్ గేటు వద్ద కదులుతుండగానే చెల్లింపులు చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఇందుకోసం ఒక ఆర్‌ఎఫ్ఐడి చిప్ వాహన విండ్‌స్క్రీన్‌పై అతికించబడి ఉంటుంది. ఫాస్టాగ్‌కి లింక్ చేయబడిన ఖాతా నుంచి నేరుగా టోల్ చెల్లింపులు జరిపేందుకు ఇది దోహదపడుతుంది.



## జియో ఫైనాన్షియల్ షేరు ర్యాలీ!

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశీయ డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ గ్రూప్ మార్కెట్ కేపిటలైజేషన్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ షేర్ ధర 35శాతం పెరిగింది. ఫలితంగా ఆ సంస్థ మార్కెట్ కేపిటలైజేషన్ తొలిసారి రూ.2 లక్షల కోట్లను అధిగమించింది. ఫిబ్రవరి 23 శుక్రవారం పేరెంట్ కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా రికార్డుస్థాయికి చేరింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు 8శాతం పెరిగి ఒక్కో షేర్ ధర రికార్డుస్థాయిలో రూ.326కి చేరుకుంది. ఈ స్టాక్ వరుసగా ఐదవ సెషన్‌లో 17 శాతం వృద్ధిని నమోదు చేయడంతో సంస్థ విలువపరంగా రూ.2.08 లక్షల కోట్లు దాటేందుకు దోహదపడింది. ఆర్‌ఐఎల్ ఇంట్రాడేలో రికార్డుస్థాయిలో రూ.2,989కి చేరింది. బిఎస్ఇలో ఈ షేరు క్రితం ముగింపుతో పోలిస్తే 0.5శాతం పెరిగి రూ.2,978 వద్ద ట్రేడవుతోంది. జియో ఫైనాన్షియల్ సెక్యూర్డ్ లోన్లు అందించేందుకు దృష్టిసారిస్తోంది. ఆర్థిక విభాగంలో ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఇది రెండు ఒత్త ఉత్పత్తులను ప్రారంభించడం ద్వారా దాని సురక్షిత రుణ వ్యాపారాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. దాని అనుబంధ సంస్థ జియో ఇన్ఫర్మేషన్ అగ్రిగేటర్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా ఎయిర్ ఫైబర్, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌ల వంటి పరికరాల కోసం ఆపరేటింగ్, ఫైనాన్సింగ్ లీజులను అందించడం, చైన్ ఫైనాన్సింగ్, సరఫరాదారుల వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చేలా వ్యూహాత్మకంగా వడివడిగా అడుగులు వేస్తోంది. కాగా జనవరిలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంస్థలుసంయుక్తంగా భారత్‌లో మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించేందుకు సెక్యూరిటీస్ అండ్‌ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకు పత్రాలను దాఖలు చేశాయి. ప్రస్తుతం 39కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో రూ.2 లక్షల కోట్ల మార్కెట్ విలువ కంటే ఎక్కువ ట్రేడింగ్ చేస్తున్నాయి.రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.20.05 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అగ్రస్థానంలో ఉండగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.14.78 లక్షల కోట్లు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకురూ.10.78 లక్షల కోట్లతో రెండో స్థానంలో ఉన్నాయి.



## స్విగ్గీతో ఐఆర్‌సిటిసి జత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ సిగ్గీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఐఆర్‌సిటిసి ఇ-క్యాటరింగ్ పోర్టల్ ద్వారా ముందస్తుగా భోజనాలు ఆర్డర్ చేసిన వారికి సరైన సమయానికి డెలివరీ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సదుపాయాన్ని ముందుగా నాలుగు రైల్వే స్టేషన్లలో ప్రారంభించనున్నారు. ఈ జాబితాలో భువనేశ్వర్, విజయవాడ, బెంగళూరు, విశాఖపట్నం రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఈ డీల్ గురించిన వివరాలను ఐఆర్‌సిటిసి స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ సదుపాయం ఎంపిక చేసిన నాలుగు స్టేషన్లలో అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఇంతకుముందు రైల్వే ప్రయాణికులు ముందుగా ఆర్డర్ చేసిన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్ జోమాటోతో ఐఆర్‌సిటిసి ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే రైల్వో ప్రయాణిస్తూను వాట్సాప్ ద్వారా నచ్చిన ఆహారపదార్థాలను ఆర్డర్ చేసుకునే సదుపాయాన్ని కూడా ఐఆర్‌సిటిసి తీసుకొచ్చింది.





# వాణిజ్యం

## బంగారం, వెండి ధరలు ఇలా..

**ముంబై, ఫిబ్రవరి 23:** తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల బంగారంపై రూ.10 తగ్గింది. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి ఒక్కో సారి ధరలు తగ్గితే, మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా బంగారం, వెండి స్వల్పంగా తగ్గాయి. దీంతో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ఢిల్లీలో రూ.57,640గా ఉండగా, 24 క్యారెట్లు రూ.62,870గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720, చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.57,990, 24 క్యారెట్ల ధర రూ.63,220, బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720, కేరళలో 22 క్యారెట్ల ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720గా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. అదేవిధంగా ఢిల్లీలో వెండి కిలో రూ.74,900గా ఉండగా, ముంబైలో రూ.74,900,



చెన్నైలో రూ.76,400, బెంగళూరులో రూ.72,300, కోల్‌కతాలో 74,900రూపాయలుగా ఉంది. హైదరాబాద్‌లో వెండి కిలో ధర 76,400 రూపాయలుగా, విజయవాడలో 76,400 రూపాయలుగా, విశాఖపట్నంలో కిలో వెండి ధర 76,400 రూపాయలుగా ఉంది.

## స్పైస్‌జెట్‌కు రూ.316 కోట్ల సమీకరణ సక్సెస్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** దేశీయ విమానయాన సంస్థ స్పైస్ జెట్ నిధుల సమీకరణలో భాగంగా రూ.316 కోట్లను పొందినట్లు కంపెనీ పేర్కొంది. దీంతో ప్రిఫరెన్షియల్ షేర్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.1,060 కోట్ల నిధులను సమీకరించినట్లు స్పైస్‌జెట్ ఒక ప్రకటనలో తెలిపింది. విమానయాన సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ మాట్లాడుతూ, ఈ నిధుల సమీకరణ స్పైస్‌జెట్ వృద్ధి అవకాశాలపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ధాటిస్తుంది. భవిష్యత్ ప్రణాళికల కోసం ఈ నిధులు ఉపయోగపడతాయని అన్నారు. నిధుల కొరత కారణంగా గత రెండు త్రైమాసికాలుగా స్పైస్‌జెట్



గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. అనేక విమానాలను పక్కన పెట్టడంతో పాటు, లీజుకు తీసుకున్న విమానాలను తిరిగి అద్దెదారులకు ఇచ్చింది. జనవరిలో కంపెనీ ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన సెక్యూరిటీల కేటాయింపు ద్వారా మొదటి విడతగా రూ.744 కోట్లను పొందింది. డిసెంబర్ 12న సెక్యూరిటీల జారీ ద్వారా రూ.2,250 కోట్ల తాజా మూలధనాన్ని సమీకరించనున్నట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది. అందులో భాగంగా ఇప్పుడు రూ.316 కోట్లు సమీకరించడంతో మొత్తం నిధుల సమీకరణ రూ.1,060 కోట్లకు చేరుకుంది. నివేదిక ప్రకారం ఫిబ్రవరి 21 నాటికి స్పైస్‌జెట్ దాని 65 విమానాల్లో 35 విమానాలు ప్రస్తుతం సేవలు అందిస్తు న్నాయి. మిగిలిన వాటిని పక్కనపెట్టారు.

## పేటిఎంకు గూగుల్ ఝలక్!

**ముంబై, ఫిబ్రవరి 23:** ప్రముఖ ఫిన్ టెక్ దిగ్గజం పేటిఎంకు గూగుల్ భారీ షాకిచ్చింది. త్వరలో భారత్‌లో మిలియన్ల మంది చిరు వ్యాపారులు ఆడియో అలర్ట్‌లతో క్యూఆర్ కోడ్ సాయంతో లావాదేవీలు జరిపేందుకు గాను స్పీకర్ సౌండ్ పాడ్స్‌ను విడుదల చేస్తున్నట్లు గూగుల్ ప్రకటించింది. దేశంలో పేటిఎం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటోంది. దీన్ని క్యాష్ చేసుకునేందుకు ఇతర ఫిన్‌టెక్ కంపెనీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే పేటిఎం యూజర్లు ఇతర యుపిఐ పేమెంట్స్, చిరు వ్యాపారులు సౌండ్‌బాక్స్‌లను వినియోగిస్తున్నారు. గూగుల్ గత యేడాది తన సౌండ్‌బాక్స్‌లను పరిమిత యూజర్లకు అందించింది. బాక్స్ పనితీరు ఎలా ఉంది? లావాదేవీలు ఎలా జరుగుతున్నాయి? అనే అంశాలపై వ్యాపారుల నుంచి అభిప్రాయాల్ని సేకరించింది. గూగుల్ విడుదల చేసిన సౌండ్ బాక్స్ విషయంలో సానుకూల స్పందన వచ్చింది. దీంతో దేశ వ్యాప్తంగా ఈ సౌండ్ బాక్స్‌లను వినియోగింలోకి తెస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఇంగ్లీష్‌తో పాటు హిందీ, కన్నడ, తమిళం, బెంగాలీ, మరాఠీ, గుజరాతీతో సహా ఆరు భారతీయ భాషలలో ఆడియో అలెర్ట్‌లను అందించే గూగుల్ సౌండ్ పాడ్స్ కోసం వ్యాపారులు గూగుల్ ప్లే యాప్ ద్వారా సబ్ స్క్రిప్షన్ తీసుకోవాలి. ఈ సబ్‌స్క్రిప్షన్ రోజువారి లేదంటే, యేడాది ప్లాన్ అనంతరం ఈ ఆడియో డివైజ్ పొందవచ్చు.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.